

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

2-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 31 పేజీలు: 10+4 వెల: 6.50



యుపిలో మరో ప్రశ్నపత్రం లీక్‌పై ప్రియాంక ఫైర్ 5లో

బంగ్లాలో ఘోర అగ్ని ప్రమాదం: 44మంది సజీవదహనం


# టెక్సాస్ కార్చిచ్చుకు 10లక్షల ఎకరాలు భస్మం!

**న్యూయార్క్, మార్చి 1:** అమెరికాలోని టెక్సాస్ పాన్‌హ్యాండిల్ వద్ద కార్చిచ్చులు అత్యంత తీవ్ర రూపం దాల్చాయి. వీటిల్లో అతి పెద్దదైన ది స్మోక్ హౌస్ క్రీక్ కారణంగా ఇప్పటి వరకు దాదాపు 10 లక్షల ఎకరాల్లో ఉన్న చెట్లు, పొలాలు, గృహాలు అగ్నికి ఆహుతయ్యాయి. వీటి తీవ్రతను నమోదు చేయడం మొదలుపెట్టిన 1980నుంచి ఆ రాష్ట్ర చరిత్రలో ఇదే అతిపెద్ద కార్చిచ్చు. శుక్రవారం కూడా పొడి వాతావరణం కొనసాగుతుండడంతో ఇది ఆగే పరిస్థితి లేదు. ఈ అగ్ని కీలలు ఉపగ్రహ చిత్రాల్లో స్పష్టంగా కనిపించడం విశేషం. గురువారం సాయంత్రం నాటికి పొరుగు రాష్ట్రమైన ఒక్లహామాలో కూడా మరో 31,500ఎకరాలను ఇది కాల్చేసింది. అక్కడ కూడా అత్యవసర పరిస్థితి విధించారు. టెక్సాస్ చుట్టుపక్కల వ్యాపించిన మొత్తం కార్చిచ్చులు కలిపి 2వేల చదరపు కిలోమీటర్ల మేర భస్మం చేశాయి. అమెరికాలోని డెలావేర్ రాష్ట్రం విస్తీర్ణానికి ఇది సమానం. ఇప్పటి వరకు స్మోక్ హౌస్ క్రీక్ కార్చిచ్చుకు ఇద్దరు వ్యక్తులు చనిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. మంటలు వ్యాపించిన ప్రాంతంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయినట్లు నార్త్ పవర్ ఎలక్ట్రిక్ కో-ఆపరేటివ్ సంస్థ ప్రకటించింది. దాదాపు 115 మైళ్లలో ఉన్న విద్యుత్తు తీగలను పునరుద్ధరించాలని తెలిపింది. హెంప్‌హిల్ ప్రాంతంలో భారీగా గృహాలు దహనమయ్యాయి. దాదాపు 4,00,000 ఎకరాల్లో మంటలు వ్యాపించాయి. వేలసంఖ్యలో పశువులు చనిపోయాయి. టెక్సాస్ రాష్ట్రంలో 85శాతం పశు సంపద పాన్‌హ్యాండిల్ ప్రాంతంలోనే ఉంది. మరోవైపు విండీడ్యూసీ ఫైర్, గ్రేప్‌వైన్ ఫైర్, మెజెంటా ఫైర్ వంటివి భారీ స్థాయిలోనే నష్టం చేకూర్చాయి. టర్కీట్రాక్ రెంచ్ ప్రదేశంలోని చారిత్రక



ప్రదేశాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి.

## అందరికి ఆరోగ్యమే
# ప్రభుత్వ లక్ష్యం



నిరంతర ప్రక్రియగా ఆరోగ్య సర్వే

డెంగ్యూ, మలేరియా నిరోధానికి చర్యలు

దోమల నివారణకు 10,628 థర్మల్ ఫాగింగ్ మిషన్లు: సిఎం జగన్

**విజయవాడ,మార్చి1 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయి నుంచి ప్రత్యేకంగా ఇంటింటి ఆరోగ్యసర్వేను నిరంతర ప్రక్రియగా నిర్వహిస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేసారు. విలేజీ హెల్త్ క్లినిక్‌ల నుంచి ప్రాథమిక,సామాజిక, ప్రాంతీయ వైద్యకేంద్రాలు,జీజీహెచ్‌ల్లో అన్ని మందులు అందుబాటులో ఉంచామన్నారు. ఆయా వ్యాధులను గుర్తించే పరీక్షల కిట్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజలకు వైద్యఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచుతామన్నారు.జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం మంచి ఫలితాలు సాధించిన నేపథ్యంలో మరిన్ని ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఆరోగ్యాంశాలపై సీఎం జగన్ ప్రత్యేకంగా ప్రజలకు నేరుగా సందేశాలు లేఖారూపంగా పంపిస్తున్నారు.ఈ క్రమంలో ఆయా ఆరోగ్య కార్యక్రమాలపై క్షేత్రస్థాయి నుంచి ఉన్నత వైద్యా ఆరోగ్య అధికారులకు మార్గదర్శకాలు జారీచేస్తున్నారు. రాష్ట్రంలోని 65నాన్ అమృత్‌సిటీల్లో సెప్టిక్ టాంక్‌ల నుండి సేకరించిన వ్యర్థాలనుశుద్ధి చేసేందుకు ఫీకల్ స్లడ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు(ఎస్‌టీటీపీ) ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. క్లిన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రంలో భాగంగా గ్రామాలు, నగరాలను పరిశుభ్రంగా మార్చడం ద్వారా బిన్‌ఫ్రీ.లిటర్‌ఫ్రీ,గార్బేజ్ ఫ్రీగా అభివృద్ధి పర్చాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.పబ్లిక్ టాయిలెట్స్‌ను నిర్మించడం ఎంత ముఖ్యమో, వాటిని పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. విలేజీ క్లినిక్‌ల ద్వారా నీరు,గాలిలో కాలుష్యంపై పరీక్షలు చేయించాలన్నారు.గ్రామంలో పారిశుద్ధ్యంపైనా నివేదికలు తెప్పించుకుని ఎప్పటికప్పుడు చర్యలను తీసుకోవాలని తెలిపారు.మంచినీటి ట్యాంక్‌లనుపరిశుభ్రం చేయించాల న్నారు.తరుణ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చర్యలపై నిరంతరం దృష్టిపెట్టాలన్నారు.ఎక్కడా కుడా మురుగునీరు నిల్వ లేకుండా తగి చర్యలు తీసుకోవాలన్నారు.నివాస ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలనా న్నరు.మురుగునీటి శుద్ధి ప్లాంట్లలో అత్యాధునిక విధానాలను పాటించాలన్నారు. క్లాప్ కార్యక్రమాల అమలును పర్యవేక్షి >>2

## అక్రమ కేసులతో
# అధికార పార్టీ కుట్ర



టిడిపి నేతలు, కార్యకర్తల అణచివేతే లక్ష్యంగా కేసులు

పత్తిపాటి కుమారుని అరెస్టులో ఎపిఎస్‌డిఆర్‌ఐ దుర్వినియోగం

గవర్నర్ నజీర్‌కు టిడిపి అధినేత చంద్రబాబు లేఖ

**అమరావతి, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలను అణచివేతే లక్ష్యంగా అధికార పార్టీ అక్రమకేసులు పెడుతోందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు శుక్రవారం సాయంత్రం లేఖరాశారు. రాజకీయ కక్షలకోసం ప్రభుత్వం వ్యవస్థలను వాడుకుంటూ టిడిపినేతలను వేధిస్తోందని బాబు పేర్కొన్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు అరెస్టును ప్రస్తావిస్తూ ఎపిఎస్ డిఆర్‌ఐ దుర్వినియోగం జరిగిందని లేఖలో పేర్కొన్నారు.

**లేఖలో చంద్రబాబు పేర్కొన్న అంశాలిలా ఉన్నాయి.** ప్రభుత్వ విభాగాల ద్వారా టిడిపి నేతలు, కార్యకర్తలపై జగన్ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. ఎపిఎస్‌డిఆర్‌ఐ ద్వారా టిడిపి నేతలను బెదిరించి ఆర్థికంగా, రాజకీయంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఎపిఎస్ డిఆర్‌ఐను ప్రతిపక్షాలను వేధించేందుకు ఆయుధంగా ప్రభుత్వం వాడుకుంటోందని తెలిపారు.. అధికార పార్టీకి విధేయుడైన చిలకల రాజేశ్వర్‌రెడ్డిని ఆ సంస్థకు ప్రత్యేక కమిషనర్‌గా నియమించుకుని, టిడిపి నేతలను టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కూడా ఈ విభాగం ద్వారా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారని తెలిపారు. మళ్లీ ఇపుడు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను కేసులో ఇరికించి అరెస్టు చేశారన్నారని లేఖలో తెలిపారు. శరత్ పనిచేసిన సంస్థలో కేవలం 68 రోజులు మాత్రమే అడిషనల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారని తెలిపారు. అయినా ఎపిఎస్‌డిఆర్‌ఐ డిప్యూటీ డైరెక్టర్ సీతారామ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో జరిమానా విధించి విచారణ జరుపుతోందని తెలిపారు. కేంద్ర సంస్థ అయిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్టీ ఇంటలిజెన్స్ విచారణ చేస్తుండగానే, మళ్లీ అదే అంశాన్ని ఎపిఎస్‌డిఆర్‌ఐ విచారణకు స్వీకరించటం ఆశ్చర్యంగా ఉందని పేర్కొన్నారు.టిడిపి నేతలు, కుటుంబసభ్యులే లక్ష్యంగా తప్పుడు కేసులును ప్రభుత్వం బనాయిస్తోందని తెలిపారు. అసలు రాష్ట్రంలో ఎపిఎస్‌డిఆర్‌ఐ ఎందుకు స్థాపించబడింది? దాని లక్ష్యాలు ఏంటి?అని పేర్కొంటూ, కేవలం టిడిపి నేతలను వేధించటమే ఎపి ఎస్‌డిఆర్‌ఐ పనా? ఎపిఎస్‌డిఆర్‌ఐ ఏర్పడ్డాక ఎన్నికేసులు నమోదు చేసింది? అని తెలిపారు. ప్రభుత్వం సిఐడిని జేబు సంస్థగా మార్చుకుని, ఇప్పటికే ప్రత్యర్థి పార్టీ నేతలను కేసులుపెట్టి వేధిస్తోందని తెలిపారు.ఇపుడు మళ్లీ కొత్తగా ఎపిఎస్‌డిఆర్‌ఐ ద్వారా ప్రత్యర్థులను ఆర్థికంగా,రాజకీయంగా బలహీనపరిచే కుట్ర జరుగుతోందని చంద్రబాబు గవర్నర్‌కు రాసిన లేఖలోపేర్కొన్నారు. ఇప్పటికే >>2



## ఇంటర్ పరీక్షలు
# ఆరంభం

26 జిల్లాల్లో 1559 కేంద్రాలు ఏర్పాటు

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇంటర్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 26 జిల్లాల్లో 1559 కేంద్రాల్లో వీటిని నిర్వహిస్తున్నారు.ఈ రోజు నుంచి మార్చి 20వ తేది వరకు ఇంటర్ పరీక్షలు కొనసాగుతాయి.రోజు ఉదయం 9గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయి.ఈ ఏడాది 10లక్షలమందికి పైగావిద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.వీరిలో 5,29,457 >>2

## సీనియర్ ఐఎఎస్‌లకు అదనపు బాధ్యతలు

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కొందరు సీనియర్ ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్‌గా కె.కన్నబాబు నియమించారు.ఇప్పటి వరకు ఈ పోస్టులో ఉన్న బుడిత రాజశేఖర్‌ను జీఏడీ(సాధారణ పరిపాలన శాఖ)లో రిపోర్టుచేయాలని ఆదేశించారు. కన్నబాబుకు టూరిజం కార్పొరేషన్ ఎండీ టూరిజం సీఈవోగా అదనపు బాధ్యతలు కేటాయించారు. జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్‌కు పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. మత్స్య శాఖ కమిషనర్‌గా ఏ.సూర్యకుమారిని నియమించారు.కె,హర్షవర్ధన్‌కు అదనంగా మైనార్టీ సంక్షేమశాఖ బాధ్యులు కేటా యించారు. మురళీధర్‌రెడ్డికి సెర్ప్ సీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. వెంకటరమణారెడ్డికి సీసీఎల్‌ఏ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.


సునీత ముసుగు తొలగింది: సజ్జల 2లో


## చేగొండి సూర్యప్రకాష్
# వైఎస్సార్సీలోకి జంప్

జనసేనకు షాక్ ఇచ్చిన హరిరామజోగయ్య తనయుడు



సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన చేగొండి సూర్యప్రకాశ్

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనకు అనుహ్యంగా ఆ పార్టీ కీలక నేత చేగొండి సూర్యప్రకాశ్ షాకిచ్చారు,శుక్రవారం సీఎం జగన్ సమక్షంలో సూర్యప్రకాశ్ వైకాంగ్రెస్ పార్టీలో చేరారు.కండువా కప్పి తమ పార్టీలోకి జగన్ ఆయనను స్వయంగా ఆహ్వానించారు. అనంతరం సూర్యప్రకాశ్ మీడియాతో మాట్లాడుతూ మనస్సు చంపుకోలేకనే తాను జనసేన పార్టీనుంచి బయటకు వచ్చానన్నారు. తాడేపల్లిగూడెం సభలో సలహాలు ఇచ్చేవారిని వైకాంగ్రెస్ >>2

# ఆకాశమే హద్దుగా 'చదువు'



జగనన్న 'విద్యాదీవెన కింద

రూ.708.68కోట్లు జమ చేసిన సిఎం

9.44లక్షల మంది విద్యార్థులకు లబ్ధి!

పామర్రు బహిరంగ సభలో సిఎం జగన్

**గుడివాడ, మార్చి 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 9.44 లక్షల మంది విద్యార్థులకు అక్టోబర్-డిసెంబర్ 2023 త్రైమాసికానికి సంబంధించిన జగనన్న విద్యా దీవెన కింద రూ.708.68కోట్ల నిధులను విద్యార్థులకు జమ చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వెల్లడించారు. శుక్రవారం కృష్ణాజిల్లా పామర్రులోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ చదువు అనే సంపదతో ఆకాశమే హద్దుగా పేదింటి పిల్లలు ఎదగాలని, ఇందు కోసమే జగన్నాథ రథం కదులుతోందని ముఖ్యమంత్రి జగన్మో >>2

## రాహుల్ తొలిసంతకం
# ప్రత్యేక హోదాపైనే..



శుక్రవారం తిరుపతిలో జరిగిన కాంగ్రెస్ న్యాయసాధన సభలో పాల్గొన్న షర్మిల, సచిన్‌పైలెట్ తదితరులు

హోదాపై రాజకీయం చేసి గద్దెనెక్కిన బాబు, జగన్,

తిరుపతి 'న్యాయసాధన' సభలో వైఎస్ షర్మిల

**తిరుపతిరూరల్, మార్చి 1ప్రభాతవార్త:** దేశంలో,రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై రాహుల్‌గాంధీ తొలిసంతకం చేస్తారని రాష్ట్రకాంగ్రెస్‌పార్టీ చీఫ్ వైఎస్ షర్మిలహామీ భరోసానిచ్చారు. పదేళ్ళు ప్రత్యేక హోదా అమలుచేస్తా మని, అందుకు తగ్గట్టు రాష్ట్రానికి సమకూర్చాల్సిన సదుపాయాలు అన్నీ ఇస్తామన్నారు. గత పదేళ్ళుగా రాష్ట్రంలో పాలన సాగించిన చంద్రబాబు,వైఎస్ జగన్ ఇద్దరూకూడా హోదాపైరాజకీయం చేసి గద్దెనెక్కారని ఘాటుగా విమర్శించారు. ఇంతకాలం అధికారం అనుభవిస్తూ హోదాను మరిచారన్నారు. ప్రత్యేక హోదా వస్తేఎంతోఅభివృద్ధిజరిగేదని షర్మిల భరోసానిచ్చారు. ఇదే ప్రాంగణంలో..వేదికపై 2014లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇస్తామని, రాష్ట్ర అభివృద్ధి తానే చూసు కుంటానని హామీఇచ్చిన ప్రధాని మోదీ వెంకన్నపాదాల చెంత అబద్ధం చెప్పి తెలుగువారిని మోసం చేశారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజలు కూడా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించిమద్దతుతెలపాలని ఆమెవిజ్ఞప్తి చేశారు. తిరుపతి ఎస్వీయూ మైదానంలో శుక్రవారం రాత్రి "న్యాయసాధన సభ"ప్రత్యేక హోదా కోసం నినాదంతో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభకు చిత్తూరు,తిరుపతి,నెల్లూరు జిల్లాలనుండి భారీగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన హక్కులు, నిధులుతీసుకురావడంలో చంద్రబాబు, జగన్‌విఫల మయ్యారని షర్మిల విరుచుకుపడ్డారు. ప్రత్యేక హోదాకోసం పోరాడే పార్టీ కావాలా? తాకట్టుపెట్టే వాళ్ళుకావాలా?అంటూ జనం నుండి సమాదానం రాబట్టారు. రాష్ట్రప్రజలు తేల్చుకోవాల్సిన సమయం ఇది అని, ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ పార్టీ ఒక్కటే చిత్తశుద్ధితో ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కోమాలో ఉన్నా ప్రత్యేక హోదా కోసం చేరానని,అది రాష్ట్రప్రజల హక్కుఅని అన్నారు. తిరుపతిలో ఇదే మైదానంలోమోదీ అనేక హామీ లిచ్చారని, అద్భుతమైన రాజధాని కడతానని, రాష్ట్రాన్ని హార్డ్‌వేర్ హబ్‌గా తీర్చిదిద్దు >>2

## సిఎం కార్యాలయం
# ముట్టడి యత్నం

వివిఎల్, చలసానిని అరెస్టు చేసిన పోలీసులు

**విజయవాడ,మార్చి1, ప్రభాతవార్తప్రతినిధి:** సీబీఐ మాజీ జెడి,బిఎన్‌పి నాయకుడు వివి లక్ష్మీనారాయణ, ప్రత్యేకహోదా సాధన ఉద్యమనాయకుడు చలసాని శ్రీనివాస్‌లను సీఎం జగన్ కార్యాలయాన్ని ముట్టడి చేసేందుకు వెళ్తుండగా పోలీసులు అరెస్ట్ చేసారు. ప్రత్యేకహోదా, విభజన హామీలు అమలు డిమాండ్ చేస్తూ శుక్రవారం విద్యార్థి,యువజన సంఘాలు పిలుపును ఇచ్చాయి.ఈ ఆందోళనకు మద్దతుగా బిఎన్‌పి నాయకుడు వివి లక్ష్మీనారాయణ, ప్రత్యేకహోదా సాధన ఉద్యమనాయకుడు చలసాని శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.వారు విద్యార్థులతో కలిసి ముందుకు దూసుకుని పోతుండగా పోలీసులు అడ్డుకున్నారు.తీవ్ర ప్రతిఘటన నడుమ వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రత్యేకహోదా సాధననేత చలసాని శ్రీనివాస్, వివి >>2



బీఎన్‌పీ నాయకుడు లక్ష్మీనారాయణ,చలసానిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

# 6న మంత్రి మండలి భేటీ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలి ఈ నెల 6వ తేదిన బేటీ కానుంది. సాధారణ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉండడంతో ఇది మంత్రి మండలి చివరి సమావేశంగా భావిస్తున్నారు. ప్రధానంగా మార్చి నెలలో వివిధ పథకాలకు సంబంధించిన నిధుల విడుదలకు ఆమోదం తెలిపేందుకు ఈ బేటీని ఏర్పాటు చేసారు.ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోగా పథకాలకు మంత్రి మండలి ఆమోదం లభిస్తే వాటిని కొనసాగించేందుకు వీలు ఉంటుందనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని సమాచారం. ఏ కారణం చేతనైనా >>2



శుక్రవారం ఒడిశాలోని బరంపురం వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# ఆకాశమే హద్దుగా 'చదువు'

>>హనరెడ్డి అన్నారు. కృష్ణాజిల్లా పామర్రులో రూ.708.68కోట్ల జగనన్న విద్యా దీవెన నిధులను బటన్ నొక్కి పిల్లలు, తల్లుల జాయింట్ ఖాతాల్లోకి ముఖ్యమంత్రి జగన్ విడుదల చేశారు. రాష్ట్రంలో పెద్ద చదువులు చదువుతున్న 93శాతం మంది పిల్లలు జగనన్న ప్రభుత్వమే ఫీజులు కడుతోందని చెప్పారు. ఏ పేదవాడు చదువు కోసం అప్పులపాలు కాకూడదని మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీలతో పాటు మిగిలిన కులాల వారికి స్కీమ్‌కు అర్హులుగా చేసేందుకు ఆదాయ పరిమితిని 2లక్షల వరకు పెంచామని జగన్ చెప్పారు. దీంతో లబ్ధిదారుల సంఖ్య 93శాతంకు చేరిందని వెల్లడించారు. ప్రతి త్రైమాసికం అయిపోయిన వెంటనే మూడు నెలలకు సంబంధించి ఫీజులు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కేవలం ఫీజులే కాకుండా వసతి దీవెన కార్యక్రమాన్ని తీసుకువచ్చి పిల్లలకు బోర్డింగ్ ఖర్చులు అందిస్తున్నామన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 57 నెలలుగా విద్యాదీవెన, వసతి దీవెన అందిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ క్వార్టర్‌కు సంబంధించి రూ.708కోట్ల రూపాయలను తల్లుల ఖాతాల్లోకి నేరుగా పంపిస్తున్నామని జగన్ చెప్పారు. గత 57 నెలలలో 29లక్షల 60వేల మందికి రూ.12,609కోట్ల రూపాయలను విద్యా దీవెన కింద జమ చేయడం జరిగిందని జగన్ వివరించారు. జగనన్న వసతి దీవెన ద్వారా రూ.4275కోట్లు వెచ్చించామని జగన్ చెప్పారు. ఈ ఏప్రిల్‌లో విడుదల చేయనున్న నిధులతో కలిపి రెండు పథకాల మీద సుమారు రూ.18వేల కోట్లను ఖర్చు పెట్టామని జగన్ ముఖ్యమంత్రి చెప్పారు. విద్యార్థుల రేపు భవిష్యత్తులో పోటీ ప్రపంచంలో నిలబడి గెలవాలికే చదువులు పిల్లలకు అవసరమని ముఖ్యమంత్రి అన్నారు. విద్యార్థుల అవసరాలను తెలుసుకున్నాను కాబట్టే విద్యార్థుల భవిష్యత్తుల్లో ప్రపంచంలోని పెద్దపెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు స పాదించుకునేలా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రాథమిక విద్యలో ప్రతి దశలోను మార్పులు తీసుకువచ్చాము. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియంతో పాటు సిబిఎస్‌ఈ నుంచి ఐబీ దాకా మార్పులు తీసుకువచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. సంస్కరణలు ఎడ్యుకేషన్ లేకపోతే ఈ విప్లవాత్మకమైన ప్రపంచంలో మీ పిల్లలు అడుగులు ముందుకు వడకపోతే సామాజిక వర్గాల పిల్లలు అలానే పేదరికంలో మిగిలిపోయే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. నేను చెబుతున్న ప్రతి విషయాన్ని తల్లిదండ్రులు ఆలోచన చేయాలన్నారు. గతంలో లక్ష రూపాయలకు పరిమితమైన ఇన్‌కమ్ లిమిట్‌ను ఎస్సీలకు 2లక్షల దాకా పరిమితమై ఉండేవన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, వాసిరెడ్డి పద్మ తదితరులు పాల్గొనా న్నరు.

## 6న మంత్రి మండలి భేటీ


>>7న సమావేశం నిర్వహించవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి,ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ లోపలే రెండు కీలక పథకాలు అమలు చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.వీటికి మంత్రి వర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉందంటున్నారు.

# అందరికి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

>> స్తున్న కమాండ్ కంట్రోల్ రూపంలో సమర్థవైన అధికారులను పెట్టాలన్నారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) జగనన్నస్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామాలు,నగరాలు పరిశుభ్రంగా మార్చడం ద్వారా బిన్‌ఫ్రీ,లిటర్‌ఫ్రీ,గార్బేజ్ ఫ్రీగా అభివృద్ధి పర్చాలన్నారు.గ్రామల్లో డస్ట్‌బిన్ లేని వాళ్లకు డస్ట్‌బిన్స్ ఇవ్వాలన్నారు.ప్రతి ఇంటికి నీలం,ఆకుపచ్చ, ఎరుపురంగు చెత్త బుట్టలను పంపిణీ చేసి చెత్తను సేకరిస్తారు.దీనితో పాటుగా ఇంటి వద్దనే కంపోస్టు చేసుకునే విధంగా ప్రభుత్వ ప్రజలను ప్రోత్సహిస్తోందన్నారు.ప్రతి ఇంటి నుండి సేకరించిన తడి చెత్త,పొడి చెత్త,ప్రమాదకర వ్యర్థాలను గార్బేజ్ టిప్పర్ల ద్వారా గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ సెంటర్లు తరలిస్తారు. తిరిగి అక్కడ నుంచి తడి,పొడి చెత్తలను వేర్వేరు వాహనాలలో ట్రీట్‌మెంట్ ప్రాజెక్టుల వద్దకు చేర్చుతారు.అనంతర చర్యల్లో భాగంగా తడి చెత్తనుంచి కంపోస్టు ఎరువు,బయోగ్యాస్‌లను తయారు చేస్తారు.పొడి చెత్తలో ఉన్న హానికర వ్యర్థాలను నిర్మూలించడంతో పాటుగా,వాటిలో ఉపయోగించిన వస్తువులను వినియోగంలోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తారు.తద్వారా రాష్ట్రంలోని గ్రామాలు,నగరాలు నుంచి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సంపూర్ణంగా శుద్ధి చేయాలనే సంకల్పంతోనే క్లాప్ పనిచేస్తుందని వివరించారు.గుంటూరులో వ్యర్థాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే కర్మాగారం సిద్ధమైన నేపథ్యంలో ఇతర ప్రతిపాదిత నగరాల్లోనూ ఈ ప్లాంట్లు ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. కొత్తగా వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను అందు బాటులోకి తీసుకుని రావాలన్నారు ప్రజలందరు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పరిశుభ్రమైన వాతావరణం అవసరమన్నారు.పారిశుధ్య పరిస్థితులు మెరుగ్గా ఉండాలన్నారు.వాతావరణానికి, ప్రజలకు హానికరమైనవ్యర్థాల తొలగింపులో అత్యుత్తమ విధానాలు పాటించాలన్నారు.ఈ విషయంలో అధికారులు ఎప్పటికప్పుడు అత్యంత శ్రద్ధతో చేయాలన్నారు.పల్లెలు,పట్టణాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ఆధునిక టెక్నాలజీని వినియోగించాలన్నారు. గ్రేడ్-2,,గ్రేడ్-3 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు క్లాప్ కింద నిర్దేశించినవాహనాలన్ని పూర్తి స్థాయిలో పనిచేయాలన్నారు.ఆ వాహనాలన్నింటిని ఆయా నగరాలకు,పట్టణాలకు,నగర పంచాయితీలకు, పంచాయితీలకు చేరవేయాలన్నారు.ఎలక్ట్రిక్ వెహికల్స్‌ను వీలైనంత త్వరగా తెప్పించుకోవాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత కంపెనీలతో మాట్లాడుకుని ఆయా వాహనాలను సత్వరమే తెప్పించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పట్టణాలు,నగరాల్లో గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లను వీ సమీప ఇళ్లకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు గార్బేజ్‌ను తొలగించడమే కాకుండా దుర్వాసన ఆ ప్రాంతంలో రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్త రవాణా కోసం రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు 14వేల త్రిచక్ర వాహనాలు పనితీరు సరిగ్గా ఉండాలన్నారు.చెత్త సేకరణను మరింత వేగవంతంగా చేసేందుకు 10వేలకుపైగా ఉన్న గ్రామాలు,పట్టణాలకు సమీపంలో ఉన్న గ్రామాలకు 1000 ఆటోలు పంపిణీ చేసినట్లు వివరించారు. మాస్కులు,శానిటరీ ప్యాడ్‌లు వంటి వ్యర్థాల ద్వారా వ్యాధులు వ్యాపించకుండా,వాటిని అధిక ఉష్ణోగ్రతల వద్ద కాల్చి భస్మం చేసే పర్యావరణ హితంగా మార్చేందుకు 6,417 ఇన్‌సినరేటర్ పరికరాలను కూడా ప్రభుత్వం చేయనున్నదన్నారు. కమ్యూనిటీ టాయిలెట్ల పరిశుభ్రత కోసం 10,731 హై ప్రెజర్ టాయిలెట్ క్లీనర్లు కేటాయించామన్నారు,గ్రామీణ,పట్టణ,నగర ప్రాంతాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది.ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో పారిశుధ్య మెరుగుదల కార్యక్రమాల అమలు,సేకరించిన వ్యర్థాల తొలగింపు సంబంధించి సాంకేతిక విధానాల అమలుపై దృష్టిపెట్టింది.వ్యర్థాల,నుంచి విద్యుత్తుతో పాటు,ఇతర ఉత్పత్తులను సాధించే దిశలో చర్యలుండాలన్నారు.అందరికి ఆరోగ్యం ఉండా లనే కీలక లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందన్నారు.వర్షాకాలంలో సాధారణంగా డెంగ్యూ,మలేరియా వంటి తరుణ వ్యాధులు ప్రబలే అవకాశముందన్నారు, అందువలనదోమల నివారణకు 10,628 థర్మల్ ఫాగింగ్ మిషన్లు పంపిణీ చేస్తామన్నారు,135 మేజర్ పంచాయతీల్లో సమగ్ర ద్రవ వ్యర్థాల నిర్వహణ చేపట్టనున్నారన్నారు.,మరో 10,645 గ్రామ పంచాయతీల్లో వర్మి కంపోస్టు నిర్వహణ, రీసైక్లింగ్ కాని వ్యర్థాలను దగ్గరలో వున్న సిమెంట్ ఫ్యాక్టరీలకు,వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలింపు కార్యక్రమం కూడా తమ ప్రభుత్వం చేపడుతుందన్నారు.

# అక్రమ కేసులతో అధికార పార్టీ కుట్ర

>> రాష్ట్రంలో ఎపిఎస్‌డిఆర్ఐ వేధింపులు భరించలేక పలువురు వ్యాపారవేత్తలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ఓడి పోతుందనే భయంతో టిడిపి నేతలను టార్గెట్ చేసి వేధిస్తోందని తెలిపారు. ఇలాంటి చట్టవ్యతిరేక పనులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, ఎపిఎస్ డిఆర్ఐని దుర్వినియోగం చేసే ప్రభుత్వ చర్యలను నిలువరించాలని కోరుతున్నానని చంద్రబాబు తన లేఖలో ప్రస్తావించారు.



సీఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరుతున్న సతీష్‌రెడ్డి

# వైఎస్సార్సీలో చేరిన సతీష్ రెడ్డి

విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి: పులివెందుల నియోజకవర్గంలో గత ఎన్నికల్లో సీఎం జగన్ చేతిలో పరాజితుడైన ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి,తన చిరకాల ప్రత్యర్థి సీఎం జగన్ సమక్షంలోనే ఆయన వైకాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో సతీష్‌కుమార్‌కి వైఎస్సాఆర్‌పీ కండువా కప్పి,ఎంతో ఆప్యాయంగా పార్టీలోకి ఆహ్వానించారు జగన్. పార్టీ కోసం ఆయన సహకారం అందించాలని, పార్టీకి అన్ని విధాలుగా అండగా ఉండాలని సతీష్ కుమార్‌ను జగన్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.2014,2019 ఎన్నికల్లో సతీష్‌కుమార్‌రెడ్డి పులివెందులలో టీడీపీ అభ్యర్థిగా సీఎం జగన్‌పై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అంతకు ముందు 2004,2009 సతీష్‌కుమార్‌రెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చేతి లో ఓడిపోయారు. 2011లో టీడీపీ తరఫున కడప స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గాను వ్యవహరించారు.ఆయన 2020లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసారు. వైకాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత సతీష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తాను 27ఏళ్లగా తాను టీడీపీ కోసం పనిచేసానన్నారు. తాను వైఎస్ ఫ్యామిలీని ఇబ్బంది పెట్టినా నన్ను సీఎం జగన్ ఆప్యాయంగా పార్టీలోకి ఆహ్వానించారన్నారు.

# సిఎంకార్యాలయం ముట్టడి యత్నం

>> లక్ష్మీనారాయణ ఆరోపించారు. ప్రజాస్వామిక హక్కులను కాలరా యడం సరికాదన్నారు.తాము తమ ప్రజల కోసం,యువతరం కోసం ఆందోళన చేస్తున్నా మన్నారు.ఈ అంశంపై సీఎం జగన్ అఖిల పక్ష సమావేశం నిర్వహించాలన్నారు.అరెస్ట్ సమయంలో వివి లక్ష్మీనారాయణ పోలీసులతో వాగ్వా దానికి దిగారు.ఎట్టకేలకు ఆయన పోలీసులు అరెస్ట్ చేసి తీసుకుని వెళ్లారు.

# సునీత ముసుగు తొలగింది

## తండ్రిని చంపిన వారితో కలిసి జగన్‌పై తప్పుడు ఆరోపణలు: సజ్జల

విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి: వైఎస్ వివేకానందరెడ్డి హత్య చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు జరిగితే ఆయనను సునీతారెడ్డి ఎందుకు ప్రస్తావించలేకపోయారని వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.వివేకా కుమార్తె సునీ తారెడ్డి తన తండ్రి హత్య కేసులో సీఎం జగన్ పాత్రపై విచారించాలని వ్యాఖ్యలపై శుక్ర వారం మీడియా ఎదుట తీవ్రస్థాయిలో స్పందించారు. వైఎస్సార్సీకి మంచి జనస్పందన ఉన్న రోజుల్లో కాంగ్రెస్ వివేకానందరెడ్డిని దగ్గరకు తీసుకున్నారన్నారు.అసలు వివేకా ఎమ్మెల్సీగా ఓడిపోవడానికి కారణం ఎవరు?, చంద్రబాబు,బీటెక్ రవి కాదా? అలాంటి వ్యక్తులతో సునీత ఇప్పుడు ఎలా జట్టు కట్టారు? సునీత ఈ రోజు ముసుగు తీసేసింది.ఆమె ఎవరి ప్రతినిధో ఇవాళ తెలిసిపోయిందన్నారు.ఆమె ఎవరికి కృతజ్ఞతలు తెలిపారో చూస్తే విషయం అందరికి అర్థమవుతుందన్నారు.సునీత వ్యాఖ్యల్లో వాస్తవం లేదన్నారు. చంద్రబాబు చేతిలో సునీత ఓ పావు మాదిరిగా మారారన్నారు.వివేకా హత్య జరిగింద న్నారు. చంద్రబాబు హయంలోనే నాలుగైదు రోజుల్లో తెలిపోవాల్సిన కేసు అని సునీతే అంటున్నారు.మరి అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబును సునీత అడగాలి కదా ?,. తండ్రిని నరికిన వాడిని సునీత అక్కున చేర్చుకోలేదా ? అన్నారు.ఇదంతా రాజకీయ కుట్రలో భాగమేనన్నారు.వివేకా హత్య కేసులో సునీత కుటుంబ సభ్యులపై కుడా అనుమానాలు న్నాయి. విచారణ అన్నింటిపైనా జరుగుతుంది. వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు, గుండాలు,స్మగర్లు అయితే,ఇక్కడ నుంచి వెళ్లిన వాళ్ళని చంద్ర బాబు తన పార్టీలోకి ఎందు తీసుకుంటు న్నారు? 24 సీట్లును పవన్ 240 సీట్లు అను కుంటున్నట్లున్నాడన్నారు. తాడే పల్లిగూడెం సభ అట్టర్ ప్లాప్ అయిందన్నారు. తొలిసమావేశంతోనే టీడీపీ,జనసేన పొత్తు ఫెయిల్ అని తెలిపోయిం దన్నారు.కాపు నాయ కులకే అర్థమై పోయిందన్నారు.పవన్ అందరిని మోసం చేసాడన్నారు. పోటీకి అభ్యర్థులు లేని పవన్ కల్యాణ్ ఎవరిని అదఃపాతాళానికి తొక్కుతాడు? పదేళ్ళ కిందట పార్టీ పెట్టిన పవన్ అసలేం సాధించారని సజ్జల ప్రశ్నించారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:01/03/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 547336
2nd Prize Rs.7000/- 34193
3rd Prize Rs.3500/-
03616 12166 12881 57378 59236
66473 74166 75953 81250 99532
4th Prize Rs.200/-
0950 2230 2547 3294 5592 6217 6856
6888 7913 8402
5th Prize Rs.100/-
0954 3010 4170 4751 5872 6769 7160
7675 8574 8939
6th Prize Rs.50/-
0025 1413 3041 4318 6054 7311 9155
0186 1427 3130 4481 6162 7349 9172
0294 1494 3149 4570 6165 7546 9205
0531 1508 3309 4706 6247 7564 9280
0610 1516 3581 4780 6253 7575 9553
0628 1738 3782 4820 6258 7924 9584
0741 1798 3827 4966 6320 7976 9704
0860 1942 4007 5231 6385 8238 9708
0949 1998 4064 5704 6390 8347 9894
1036 2082 4070 5718 6583 8504 9962
1056 2158 4073 5791 6640 8622
1260 2203 4142 5894 6986 8778
1285 2264 4178 5935 7093 8834
1353 2720 4225 5948 7219 8847
1360 2928 4290 6027 7250 8951

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 954262
2nd Prize Rs.7000/- 16838
3rd Prize Rs.3500/-
23322 44972 58555 62424 73378
77007 79092 83671 84796 92544
4th Prize Rs.200/-
1233 1954 2457 4337 4370 4720 5243
5778 8127 9778
5th Prize Rs.100/-
0258 0676 1022 1477 2553 3425 3810
6026 9225 9726
6th Prize Rs.50/-
0003 1377 3060 4342 5840 7839 8927
0026 1446 3140 4418 5947 8010 8962
0079 1471 3208 4618 6046 8016 9134
0178 1545 3217 4918 6278 8062 9177
0237 1784 3221 5167 6333 8076 9205
0289 2082 3254 5211 6503 8106 9450
0306 2287 3434 5240 6783 8287 9477
0316 2435 3449 5307 6855 8309 9610
0323 2471 3650 5330 6872 8468 9641
0658 2519 3790 5339 6902 8546 9997
0745 2587 3963 5387 7080 8716
0755 2713 3982 5416 7429 8793
0912 2898 4096 5563 7556 8822
1042 2958 4221 5595 7644 8851
1189 2964 4334 5635 7697 8897

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:01/03/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 782973
2nd Prize Rs.7000/- 29249
3rd Prize Rs.3500/-
08147 46026 49767 69222 69802
74714 75916 80376 82400 87387
4th Prize Rs.200/-
0522 1694 1757 2795 4096 4220 4944
6327 6635 8862
5th Prize Rs.100/-
1116 1403 1982 2632 3040 3952 6510
8562 8990 9918
6th Prize Rs.50/-
0042 2222 3622 4523 5851 7342 9465
0590 2233 3786 4697 5948 7475 9513
0626 2271 3857 4752 5959 7499 9567
0764 2314 4020 4796 5973 7639 9629
0864 2374 4026 4817 5987 7695 9662
0919 2441 4038 4910 6013 7735 9687
1087 2444 4067 5078 6106 7780 9700
1115 2727 4107 5105 6108 7847 9847
1205 2928 4109 5269 6378 7893 9892
1522 2994 4291 5289 6705 8337 9910
1840 3430 4344 5381 6913 8494
1866 3447 4356 5453 6930 8539
2009 3470 4359 5567 7038 8589
2097 3502 4391 5571 7103 9042
2157 3558 4428 5830 7117 9424

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 123700
2nd Prize Rs.7000/- 99590
3rd Prize Rs.3500/-
06517 12267 28120 32077 68238
71392 72854 80603 81715 92865
4th Prize Rs.200/-
0853 1358 4020 4787 5334 5826 6294
7247 9411 9810
5th Prize Rs.100/-
0107 0643 0733 3563 3608 6809 8126
8434 8811 9127
6th Prize Rs.50/-
0010 1272 2704 4501 5970 7416 8750
0048 1324 2729 4536 6053 7450 8936
0094 1384 2798 4719 6095 7471 8946
0239 1427 2943 4757 6179 7575 9094
0317 1542 3216 4810 6252 7650 9124
0512 1904 3314 4840 6262 8077 9137
0686 1972 3489 5229 6345 8100 9234
0797 2000 3611 5253 6418 8191 9305
0820 2214 3656 5343 6442 8253 9393
0834 2263 3734 5485 6447 8260 9450
0994 2390 3843 5509 6795 8468
1000 2392 4099 5532 7271 8485
1058 2509 4218 5573 7386 8498
1102 2576 4380 5620 7398 8587
1124 2613 4418 5927 7399 8708

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:01/03/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 237301
2nd Prize Rs.7000/- 28617
3rd Prize Rs.3500/-
01770 15337 18243 25392 37193
43828 78851 81028 93502 97666
4th Prize Rs.200/-
1287 1620 1687 3083 3646 4658 4683
5374 8505 9750
5th Prize Rs.100/-
0077 0083 0365 0605 2821 4435 4566
7658 8360 9597
6th Prize Rs.50/-
0106 1233 3556 4811 6938 8025 9115
0163 1340 3686 5058 6980 8046 9418
0306 1644 3698 5061 7200 8070 9421
0469 1661 4054 5144 7252 8135 9484
0510 1851 4060 5310 7262 8212 9614
0623 2064 4255 5689 7446 8357 9693
0656 2180 4308 5755 7531 8424 9773
0699 2202 4380 5764 7535 8441 9789
0808 2445 4393 5850 7558 8462 9886
0872 2662 4407 6196 7609 8463 9909
0874 2822 4444 6249 7621 8738
1020 2861 4460 6378 7634 8797
1054 2930 4549 6495 7692 8907
1088 3102 4697 6501 7742 8984
1136 3418 4753 6790 7839 9054

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 357357
2nd Prize Rs.7000/- 56020
3rd Prize Rs.3500/-
14522 17419 18045 19075 44635
73746 74224 86061 90503 97514
4th Prize Rs.200/-
0174 1088 1639 2440 2844 2891 4809
5183 7191 7316
5th Prize Rs.100/-
0186 1393 1502 1810 2412 4359 5065
6201 9697 9825
6th Prize Rs.50/-
0006 1222 2388 4239 6168 7576 9333
0025 1512 2509 4262 6258 7654 9385
0083 1546 2954 4647 6298 7739 9669
0140 1582 3111 4746 6358 7743 9710
0448 1633 3135 4832 6582 7784 9886
0540 1665 3234 4929 6636 7822 9897
0585 1762 3393 4977 6718 7877 9928
0730 1902 3469 5033 6849 8053 9961
0811 1971 3591 5158 6879 8286 9978
0835 2079 3600 5161 6908 8352 9995
0913 2113 3748 5207 7105 8483
0972 2144 3766 5320 7110 8651
1046 2178 3837 5658 7134 8660
1176 2225 3961 5711 7362 8841
1177 2230 4236 5789 7445 9142

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:01/03/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 412165
2nd Prize Rs.7000/- 81520
3rd Prize Rs.3500/-
21229 36546 37368 42310 44015
61297 82772 88508 93099 95997
4th Prize Rs.200/-
0828 2472 2793 3609 4428 4803 6641
6833 7326 8373
5th Prize Rs.100/-
0875 1739 1787 2327 2619 6698 6971
7262 7652 9383
6th Prize Rs.50/-
0074 2066 3151 4586 6213 7113 8791
0575 2160 3229 4650 6228 7152 8896
0588 2175 3235 4797 6249 7193 9023
0949 2186 3253 5135 6320 7696 9167
1020 2302 3555 5230 6333 7742 9463
1126 2326 3850 5259 6527 7922 9552
1175 2342 3884 5368 6541 7924 9565
1266 2456 4080 5418 6606 7951 9763
1381 2464 4100 5424 6626 8064 9822
1439 2466 4106 5457 6650 8407 9869
1493 2671 4187 5500 6829 8436
1909 2796 4286 5518 6830 8439
1919 2901 4333 5561 6873 8535
2007 3094 4335 5739 7005 8652
2041 3146 4553 6150 7103 8745

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 843824
2nd Prize Rs.7000/- 23341
3rd Prize Rs.3500/-
03274 31404 34773 36168 37705
47848 53299 86885 92102 93812
4th Prize Rs.200/-
0189 0498 1468 1909 2840 3521 3961
4160 7456 9442
5th Prize Rs.100/-
0553 1415 3335 4459 4662 5592 5724
8287 9461 9960
6th Prize Rs.50/-
0271 1329 2462 4104 6307 7477 8994
0352 1380 2477 4182 6312 7488 9080
0646 1482 2546 4277 6388 7547 9242
0649 1644 2557 4349 6393 7561 9532
0666 1704 2808 4646 6493 7568 9569
0816 1735 2831 4847 6570 7695 9593
0822 1814 2832 4850 6594 7742 9620
0854 1933 2838 4977 6686 7832 9681
1064 2075 2944 4985 6689 8103 9688
1124 2077 3256 5049 6740 8711 9987
1130 2158 3632 5129 6808 8736
1168 2197 3646 5176 6895 8799
1262 2239 3802 5536 7024 8865
1287 2268 3979 5910 7079 8875
1308 2365 4074 5997 7105 8926

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:01/03/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 678619
2nd Prize Rs.7000/- 62929
3rd Prize Rs.3500/-
04832 07919 39916 43883 54412
54546 62430 83531 84464 97143
4th Prize Rs.200/-
0188 0284 2949 3149 3849 4664 4928
5876 8825 9798
5th Prize Rs.100/-
1337 1389 3746 3900 5634 8167 8325
8600 8844 8845
6th Prize Rs.50/-
0079 1559 3130 5543 6566 7921 9076
0091 1800 3227 5548 6604 7931 9100
0098 2075 3236 5587 6689 8189 9257
0596 2125 3277 5720 6766 8202 9313
0677 2185 3347 5723 6771 8209 9490
0709 2370 3582 5739 6783 8221 9681
0889 2494 3732 5749 6810 8372 9683
1004 2607 3737 5900 6846 8439 9751
1047 2641 3819 5966 6872 8537 9755
1119 2645 3921 5981 6978 8546 9877
1239 2657 3936 5984 7216 8590
1243 2699 4174 6198 7291 8773
1262 2753 4265 6223 7512 8786
1340 3023 5103 6317 7514 8925
1429 3061 5329 6400 7618 8951

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 737117
2nd Prize Rs.7000/- 82203
3rd Prize Rs.3500/-
00448 14477 23285 34084 39123
39415 52968 57680 66287 72005
4th Prize Rs.200/-
1372 1963 3893 5285 6648 6854 7650
9756 9795 9932
5th Prize Rs.100/-
0323 1087 3464 3818 4579 5137 6631
7068 7701 9024
6th Prize Rs.50/-
0095 1541 3776 4927 6009 7500 9178
0351 1602 3834 5004 6017 7530 9192
0467 2002 3997 5006 6045 7828 9224
0547 2231 4076 5097 6065 7921 9248
0563 2275 4126 5104 6221 7922 9471
0648 2309 4149 5129 6309 8044 9682
0922 2325 4390 5195 6343 8086 9707
0933 2649 4506 5274 6480 8381 9719
1000 2887 4571 5298 6628 8513 9849
1170 2934 4666 5384 6655 8530 9910
1262 3074 4684 5460 6713 8606
1328 3179 4708 5661 6752 8636
1383 3428 4740 5680 6891 8692
1409 3659 4861 5746 7227 8928
1426 3667 4872 5906 7416 8932

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:01/03/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 258855
2nd Prize Rs.7000/- 82260
3rd Prize Rs.3500/-
14856 25735 36180 36835 47944
58146 69818 71257 82778 93246
4th Prize Rs.200/-
1359 1621 1801 2562 3478 3815 4793
5681 6138 9333
5th Prize Rs.100/-
1174 3031 4133 4695 7386 8174 8535
9285 9315 9834
6th Prize Rs.50/-
0129 1067 2740 4303 5772 6965 8677
0179 1410 2879 4306 5856 6970 8683
0259 1418 3047 4402 5860 7017 8843
0304 1754 3085 4580 5964 7192 8896
0309 1869 3275 4742 5966 7198 9178
0423 1871 3419 4773 5989 7303 9188
0461 1915 3625 4786 6076 7343 9272
0473 1939 3794 4814 6204 7644 9349
0587 2080 3801 5054 6278 7747 9463
0676 2106 3845 5075 6350 7762 9702
0758 2165 3953 5272 6580 7829
0801 2199 4065 5520 6656 8128
0901 2293 4102 5540 6841 8274
0916 2420 4186 5601 6852 8402
0971 2674 4263 5755 6949 8662

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 135932
2nd Prize Rs.7000/- 46222
3rd Prize Rs.3500/-
13509 24989 35250 46586 57437
68334 79284 79994 81397 92523
4th Prize Rs.200/-
1578 2643 2817 2997 3141 4628 5084
6346 8895 9725
5th Prize Rs.100/-
1671 2870 3373 4037 4848 6200 6680
6854 6961 7777
6th Prize Rs.50/-
0100 1319 2950 4346 5666 7244 9374
0240 1512 3052 4475 5802 7471 9394
0315 1538 3061 4497 5851 7607 9478
0422 1573 3120 4553 5993 8068 9540
0569 1663 3149 4576 6032 8246 9558
0745 1697 3427 4733 6171 8262 9711
0779 1811 3478 4799 6189 8735 9853
0784 1812 3492 4882 6391 8736 9886
0801 1851 3505 4890 6539 8744 9981
0805 2046 3711 4964 6565 8873 9999
0835 2213 4028 5087 6757 8990
0883 2605 4071 5280 6929 9057
1059 2619 4211 5407 6983 9185
1164 2807 4224 5523 7172 9244
1167 2862 4297 5560 7217 9320

# రాహుల్ తొలిసంతకం ప్రత్యేక హోదాపైనే..

>> తామని చెప్పిన మోసపు మాటలు ఏమాయ్యయని ఆమె ప్రశ్నించారు. ప్రత్యేక హోదా, పోలవరం,మెట్రోరైలు ఇవన్నీ ఏమయ్యాయని నిలదీశారు. రాష్ట్ర ప్రజల తరపున గట్టిగా పోరాటం చేయడంలో బాబు, జగన్ విఫలమాయ్యరని విమర్శించారు. 15ఏళ్ళు హోదా కావాలని చంద్రబాబు గట్టిగా నిలదీస్తే ఆ తరువాత ఆయనను జైల్లో పెట్టారన్నారు. గత ఎన్నికల్లో జగన్ 25మంది ఎంపిలు ఇస్తే హోదా తీసుకువస్తానని మాట ఇచ్చారని, ఎంపిలు రాజీనామా చేసి,హోదా కోసం దీక్షలు చేస్తే ఎందుకు ఇవ్వరనేది నిలదీద్దామని నమ్మించి, మోదీ పాదాలక్రింద తాకట్టుపెట్టారని అన్నారు. ఒక ముఖ్యమంత్రి మూడు రాజధానులన్నారని, ఉన్న రాజధానిని నాశనం చేశారని దుయ్యబట్టారు. పదేళ్ళలో ప్రత్యేక హోదా ఊసే లేకుండా చేశారని ఆమె విమర్శించారు.రాష్ట్రంలో సంపూర్ణమద్యనిషేధం అని చెప్పినఓ నాయకుడు సర్కార్ మద్యం అమ్ముతు న్నాడని, అంతా కల్తీ మద్యం అన్నారు.కల్తీ మద్యంతో 25శాతం మరణాలు పెరిగాయని, ఆంధ్రరాష్ట్ర ప్రజలను జగన్ నిండాముంచేశారని షర్మిల దుయ్య బట్టారు. ఉద్యోగాల పేరుచెప్పి నిరుద్యోగులను మోసం చేసిన పాపం జగన్‌దేన న్నారు. పరిశ్ర మలు రాలేదని, ఉన్నవాటిపై అప్పులు తెచ్చి 25ఏళ్ళు అభివృద్ధిలో వెనక్కుతీసుకెళ్ళిన పాపంజగన్‌దేనని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా సభకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలను ,బస్సులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుని జనం రాకుండా నియంత్రించారని షర్మిల మండిపడ్డారు. పోలీసుల తీరుచూస్తుంటేకాంగ్రెస్‌పార్టీసభవిజయవంతంఏమేరకుఅయిందో తెలుస్తుంద న్నారు. ఈ సభలో ఏఐసిసి సీనియర్‌నేత సచిన్‌పైలెట్, డాక్టర్ కెవిపి రామ చంద్రరావు, రఘువీరారెడ్డి, కొప్పులరాజు, మునియప్పన్, సాకే శైలజానాథ్, తులసీరెడ్డి ,కాంగ్రెస్‌పార్టీ నాయకులు జంగా గౌతమ్, గిడుగురుద్రరాజు, తులసీరెడ్డి, డాక్టర్ చింతామోహన్, గౌడపేరచిట్టిబాబు, యార్లపల్లి గోపీ.చిత్తూరు శంకర్, దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపన్నుల కోసమే మోడీ ప్రభుత్వం

## కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే...ఆంధ్రకు ప్రత్యేక హోదా గ్యారెంటీ

## సిడబ్లుసి వర్కింగ్ ప్రెసిడెంట్ సచిన్ పైలెట్

దేశంలో మోదీ సర్కార్ సంపన్నుల కోసమే పని చేస్తుందని సిడబ్లుసి వర్కింగ్ ప్రెసిడెంట్ సచిన్ పైలెట్ అన్నారు. శుక్రవారం తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన 'న్యాయ సాధన సభ'లో ఆయన ప్రసంగించారు. గత 10 సంవత్సరాల ముందు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వటానికి కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసిన విషయాన్ని తెలిపారు. ఇక్కడే జరిగిన సభలో ఏడుకొండల స్వామి సాక్షిగా ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన మోదీ, ఆంధ్రకు అన్యాయం చేసారన్నారు. దేశంలో మోదీ సర్కార్ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను విస్మరించి, కేవలం సంపన్నుల కోసమే పని చేస్తుందని ఏద్దేవ చేసారు. బిజెపి ఎన్నికల మేనిపెస్టోలో పొందుపరిచిన ప్రత్యేక హోదాను ఎందుకు ఇవ్వలేదనిప్రశ్నించారు.ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీ నూతన నాయకత్వంలో ఉత్తేజంగా ఉందని, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావటానికి నాయకులు, ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఆంధ్రుల హక్కు ప్రత్యేక హోదా అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదా ఇవ్వడానికి రాహుల్ గాంధి సిద్దంగా ఉన్నారని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను పార్టీని గెలిపించాలని సచిన్ పైలెట్ కోరారు.

# ఇంటర్ పరీక్షలు ఆరంభం

>> మంది ప్రథమ ఇంటర్, 4,76,198 మంది ద్వితీయ సంవత్సరం ఎగ్జామ్స్‌కి హాజరు కాను న్నాయి. రాష్ట్రంలో 57 సమస్యాత్మకంగా పరీక్షా కేంద్రాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పరీక్షల పర్యవేక్షణకు 147 ఫ్లయింగ్ స్క్వాడ్స్,60 సిట్టింగ్ స్క్వాడ్స్‌ను బోర్డు నియమించింది.వీరితో పాటు బోర్డు నుంచి జిల్లాకు ఇద్దరు అధికారులను పంపించారు.పరీక్షలు జరిగే ప్రతిగదిలోనూ సీసీ టీవీ కెమారాలను కుడా ఏర్పాటు చేసారు.పరీక్షలు సరళిని పర్యవేక్షించేందుక ఏపీలోని ప్రతి జిల్లాలోను ఓ కంట్రోల్ రూమ్‌న ఏర్పాటు చేసారు. పరీక్షలలపై ఇంటర్ బోర్డు "డిజిటల్ నిఘా"న ఏర్పాటు చేసింది. పరీక్ష పేపర్లుకు మూడు స్థాయిల్లో"క్యూఆర్' కోడ్‌ను ఉంచారు.పేపర్ ఎక్కడ ఫోటో తీసినా,స్కాన్ చేసినా, వెంటనే తెలిసిపోయేలా చర్యలు తీసుకున్నారు. దివ్యాంగ విద్యార్థులకు గ్రౌండ్ ఫ్లోర్‌లోనే సెంటర్లను కేటాయించారు. వీరికి మరో గంట అదనపు సమయం, పరీక్ష రాసేందుకు సహాయకులను అందుబాటులో ఉంచారు.

# చేగొండి సూర్యప్రకాష్ వైఎస్సార్సీలోకి జంప్

>> పార్టీ కోవర్దులంటూ పవన్ బహిరంగంగా అన్నారన్నారు.ఇష్టం లేకపోతే పొమ్మన్నట్లు వ్యాఖ్యానించారన్నారు.పార్టీ కోసం కార్యకర్తల కోసం,జనం కోసం కాకుండా చంద్రబాబుకు ప్రయోజనం కలిగించేందుకు పవన్ తాపత్రాయపడుతున్నారన్నారు.అందుకే మాట్లాడే స్వేచ్ఛ ఉండదనే విసయం అర్థమైందన్నారు. ఆరేళ్ళలో అరగంట మాత్రమే తనతో పవన్ మాట్లాడాడన్నారు. పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం ఏమాత్రం చేయకపోగా, చంద్రబాబును సీఎంను చేయాలనే ఆరాటపడ్డారని అన్నారు. సామాజికన్యాయం గురించి పవన్‌కు ఏమాత్రం తెలియదన్నారు.స్వేచ్ఛలేనిచోట ఉండలేక పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,పదవికి రాజీనామా ఈ ఉదయమే పంపించామన్నారు.ఇక నుంచి తన ప్రయాణం వైఎస్ జగన్మోహనరెడ్డి వెంటే అన్నారు.సూర్యప్రకాశ్ మాజీఎంపీ,కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు హరిరామ జోగయ్య కుమారుడు. జనసేనలో గత కొన్నేళ్ళుగా సూర్యప్రకాశ్ కీలకనేతగా ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 02-03-2024, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
షష్టి ఉ 7. 55, విశాఖ మ 2:41
వ:సా 6:54-8:34, దు:ఉ 06:34 - 08:09,
శుభసమయం ఉ.7:45-8:00,
రాహుకాలం - ఉ . 09:00-10:30 వరకు

## వార్తాఫలం

మేషం:కోర్టు తీరుపులు అనుకూలం. కొత్త అవకాశాలు లబిస్తాయి.

వృషభ:పారిశ్రామిక రాజకీయ అనుకూలం కొత్త వాహనం లాభం.

మిథునం: ఓర్పు సహనం నశిస్తాయి. ఖర్చులు పెరుగుతాయి. శుభవార్త వింటారు.

కర్కాటకం : వీసా పాసుపోర్టు అనుకూలం ప్రమోషన్ లభిస్తుంది

సింహం: రాజకీయలు అనుకూలం పదవి ప్రప్తి. ఆరోగ్యం జాగ్రత్త.

కన్య: విందు వినోదాలు శుభకార్యాలలో పాల్గొంటారు. ఖర్చులు అధికం

తుల :కల రంగంలోని వారికి కొత్త అవకాశాలు. కాంట్రాక్టు లభిస్తాయి

వృశ్చికం: మంచి సంబంధం కుదురుతుంది. కొత్త పరిచయాలు లాభం.

ధనుస్సు: మీ ప్రణాళికలో మార్పులు. ఆదాయం, వ్యయాలు సమానం.

మకరం : దీర్ఘకాలిక సమస్యలు కొలిక్కి వస్తాయి. సొంత ఇల్లు కొనుగోలు.

కుంభం:కొత్త కారిక్రమాలు ప్రారంభిస్తారు. ఆదాయం, వ్యయాలు సమానం.

మీనం :కొత్త సరుకు ఆమూడు పోతుంది. కారిక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్

# శ్రీగిరిలో వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



ప్రారంభ పూజలో పాల్గొన్న ఈఓ,చైర్మన్

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి01,ప్రభాతవార్త** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి.ఆలయ ప్రాంగణములోని ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమశాస్త్రానుసారం జరిపించబడ్డాయి.ఈప్రారంభ పూజలో ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి దంపతులు,శ్రీశైలం దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు దంపతులు,ధర్మకర్తల మండలి సభ్యులు విజయలక్ష్మి, సూరిశెట్టి మాదవీలత, వీరూపాక్షయ్యస్వామి,ప్రత్యేక ఆహ్వానితులు రామమొహన్‌నాయుడు తదితరలు పాల్గోన్నారు.ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాదికారి, స్థానాచార్యులు, అర్చకస్వాములు, వేదపండింతులు, అదికారులు సంప్రదాయబద్ధంగా ఆలయప్రాంగణములోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేసారు.ఆలయ ప్రవేశం చేసిన వెంటనే వేదపండింతులు చతుర్వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు.వేదపఠనం అయిన వెంటనే స్థానాచార్యులు (ఆధ్యాపకులు)వారు లోకక్షేమాన్నికాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు.దినికే శివసంకల్పం అనిపేరు.ఈ సంకల్పంలో దేశం శాంతి సౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని,జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని దేశ ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండింతులు సంకల్పం చేసారు. సంకల్పపఠనం తరువాత చండీశ్వరపూజ జరిపించబడింది. ఈ బ్రహ్మోత్సవాలు సృష్టికర్త అయిన బ్రహ్మదేవుని ఆధ్వర్యంలో క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో, శివపరివార దేవతలతో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించబడుతాయని చెప్పబడుతోంది. చండీశ్వరపూజ తరువాత కంకణాలకు (రక్షబంధనాలకు)శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత ధర్మకర్తల మండలి ఆద్యక్షులు, కార్య నిర్వహణాదికారి వారు కంకణాన్ని ధరించారు. తరువాత ఋత్విగ్వరణం నిర్వహించ బడింది.బ్రహ్మోత్సవాలలో ఆయా వైదిక కార్యక్రమాలు నిర్వహించమని ఋత్వికులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు.

# రాష్ట్రానికి కేంద్రపన్నుల వాటా కింద రూ.5,751కోట్లు

**విజయవాడ.మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రూ.5,751కోట్లు నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్రాలకు పన్నుల వాటా కింద ఒకే సారి రెండు వాయిదాల మొత్తాన్న ప్రభుత్వం ఒకే సారి చెల్లించింది.ఇందులో ఒకటి ఫిబ్రవరి నెలకు సంబంధించింది.ఇంకోటి రాబోయే వాయిదాకు సంబంధించింది.దీని కింద 28 రాష్ట్రాలకు కలిపి రూ.1,42,122 కోట్లు నిధులు విడుదల చేసింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు రూ.5,751 కోట్లు,తెలంగాణాకు రూ.2,997 కోట్లు దక్కాయి, ఉత్తర ప్రదేశ్‌కు అత్యధికంగా రూ.25,495 కోట్లు, బీహర్‌కు 14,294 కోట్లు,మధ్యప్రదేశ్‌కు రూ.11,156 కోట్లు వెళ్ళాయి.మొత్తం ఈ మూడు రాష్ట్రాలకే 35.84శాతం వాటా దక్కింది. ఏపీకి ఆర్థిక అవసరతల రీత్యాల ఎన్నికలకు ముందు రూ.5,751 కోట్లును కేంద్రం కేటాయించింది.

# తిరుమల సమాచారం

## నేడు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల,మార్చి 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అను భవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు నేటి ఉదయం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శనివారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.



## కపిలేశ్వరుని ధ్వజస్తంభానికి విశేష అభిషేకం



**తిరుమల,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వరస్వామికి వార్షిక బ్రహ్మోత్సవాలు జరిపించేందుకు శుక్రవారం ఉదయం వేదోక్తంగా ధ్వజారోహణం చేపట్టారు. ఆలయంలో అర్చకుల వేదమంత్రోచ్చరణ, శంఖనాదాలు, శివనామస్మరణల మధ్య నందిచిత్రంతో కూడిన వస్త్రాన్ని ధ్వజపటానికి చుట్టి ధ్వజస్తంభంపైకి మీనలగ్నంలో అధిరోహింపజేశారు. కంకణభట్టర్ మణివాసన్ గురుకుల్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఈ ఘట్టం జరిపించారు. పంచమూర్తులైన సోమస్కందమూర్తి, కామాక్షిఅమ్మ, వినాయకస్వామి, చండికేశ్వరస్వామి, వల్లీదేవసేనసమేత సుబ్రమణ్యస్వామి ఉత్సవమూర్తుల సమక్షంలో ఈ ధ్వజారోహణం నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగానే తొలిరోజు మాత్రమే ఆలయంలోని ధ్వజస్తంభానికి అభిషేకం, బలి, నివేదన, దీపారాధన, ఉపచారాలు నిర్వహించారు. దీపారాధనలో భాగంగా రథహారతి, నక్షత్రహారతి, సద్యజాతాది దీపారాధన, కుంభహారతి నిర్వహించారు. ఆ తరువాత ఛత్రం, చామరాలు,అద్దం, సూర్యచంద్రులు,విసనకర్ర, ధ్వజంతో ఉప చారాలు చేశారు. అనతంరం సోమస్కందమూర్తి,కామాక్షి అమ్మవారికి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. పల్లకీపై స్వామిఅమ్మవార్లు భక్తుల నుండి కర్పూర హారతులందుకున్నారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరస్వామి ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఏఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, అర్చకులు స్వామినాధగురుకుల్, ఉదయ్‌గురుకుల్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు శుభాలుకలగాలి : ఎమ్మెల్సీ రవీందర్‌రావు

**తిరుమల,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో సంతోషంగా ఉందని, స్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు తెలిపారు. స్వామివారి దయతో అంతామంచిజరుగుతుందని ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



## టిటిడి ఇండోర్‌స్టేడియంకు రూ.10కోట్లు

### -క్రీడలతో ఉద్యోగులకు శారీరక దారుఢ్యం

-ఉద్యోగుల వార్షిక క్రీడల ప్రారంభంలో టిటిడి చైర్మన్ భూమన





**తిరుమల,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు శారీరక దారుఢ్యంతో పునరుత్తేజం కలిగించుకునేందుకు క్రీడలు దోహదపడుతాయని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. ఉద్యోగులు క్రీడాస్ఫూర్తితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. భగవంతుని సేవలో ఉద్యోగులు క్రీడాస్ఫూర్తితో పనిచేసి భక్తులకు మెరుగైన సేవలందించాలని ఆయన కోరారు. శుక్రవారం ఉదయం టిటిడి పరిపాలన భవనం ఫరేడ్‌మైదానంలో టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలను టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ,టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, సంక్షేమ విభాగం డిప్యూటీ ఇఒ స్నేహలతతో కలసి పావురాలను ఎగురవేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ టిటిడి ఉద్యోగులకు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు,క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు ప్రతి ఏటా క్రీడాపోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోబాటు పునరుత్తేజం కలుగుతుందన్నారు. ఉద్యోగులకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గమనించి ఇండోర్‌స్టేడియం నిర్మాణానికి తమ పాలకమండలి 10కోట్ల రూపాయలు కేటాయించినట్లు భూమన తెలిపారు. ఈ క్రీడాపోటీల్లో ఉద్యోగులు మంచి ప్రతిభను కనబరచి ,క్రీడల్లో పాల్గోని బహుమతులు గెలుచుకోవాలని ఆయన కోరారు. ఉద్యోగుల సంక్షేమం,వారి మానసిక వికాసం కోసం 1977వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో మొదటి స్థానం గెలుచుకున్నవారికి 2వేలు రూపాయలు నగదు, రెండోస్థానంలో నిలిచినవారికి 1,800రూపాయలు, మూడోస్థానంలో నిలిచిన వారికి 1,600 రూపాయలు విలువైన గిఫ్ట్‌కార్డులు అందజేస్తామన్నారు. అంతకుముందు క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. తొలుత చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి వాలీబాల్ ఆడి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎఫ్ఎసిఎఒ బాలాజీ ,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,ఉద్యోగులు పాల్గోన్నారు.

# వివేకా హత్య కేసులో జగన్ పాత్రపై విచారణ జరపాలి

## - వివేకానందరెడ్డి కుమార్తె సునీత



### ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేయవద్దని ప్రజల మధ్యకు వెళ్లి చెబుతా

**విజయ వాడ, మార్చి1, ప్రభాత వార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు ముందుకు సాగడం లేదని,ఆయన కుమార్తె నర్రెడ్డి సునీతారెడ్డి అన్నారు. అయిదేళ్ళగా న్యాయం కోసం పోరాడుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.తనకు ప్రజా కోర్టులో తీర్పు కావాలని కోరారు.తన అన్న పార్టీ వైకాంగ్రెస్‌కు ఓటు వేయవద్దు ,అదే ప్రభుత్వం అధికారంలోకి వస్తే మళ్ళీ కష్టాలేనన్నారు.ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన తండ్రిది ముమ్మటికి అయినవాళ్ళు చేసిన హత్య అన్నారు.ఈ విషయంలో నిందితులను రక్షించే దిశలో తన అన్న సీఎం జగన్ వ్యవహరించాడన్నారు.షర్మిల మాత్రం తన నాన్న హత్యకు సంబంధించి తాను చేస్తున్న పోరాటానికి మొదటి నుంచి అండగా నిలిచారన్నారు. వివేకానందరెడ్డి కేసులో ఐదేళ్ళ యినా ఎందుకు నిందితులను నిర్ధారించడం లేదన్నారు.2017 ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన పోటీ చేసారు.సొంత వాళ్ళే మోసం చేయడంతో వివేకా ఓడిపోయారు.అయినప్పటికి వెనుకంజ వేయకుండా మరింత క్రియాశీలకమయ్యారన్నారు.ఎంత ప్రయత్నించినా ఆయన్ను అణగదొక్కలేకపోతున్నామనే భయం ప్రత్యర్థుల్లో ఎక్కువైం దన్నారు. అప్పట్లో మాకు ఇదంతా అర్థం కాలేదన్నారు. తన తండ్రి హత్య తరువాత మార్చి 15,2019 మార్చురీ బయట అవినాష్ తన వద్దకు వచ్చారన్నారు.రాత్రి 11.30 గంటల వరకు పెదనాన్న తన కోసం ఎన్నికల ప్రచారం చేసారని చెప్పారు.సినిమాల్లో చూపించే విధంగా హంతకులు మన మధ్యే ఉంటారు.మనం మాత్రం నిజం తెలుసుకోలేమన్నారు.వివేకాను చంపిన వారిని వదిలిపెడితే ఎం సందేశం వెళ్తుందన్నారు.సీబిఐ దర్యాప్తు ఎందుకు త్వరగా పూర్తి కావట్లేదు?. నాన్నను గొడ్డలితో చంపారనే విషయం జగనన్నకు ఎలా తెలుసు?.అది బయటకు రావాలన్నారు.మా నాన్న హత్య కేసులో భాస్కరరెడ్డి,అవినాష్‌రెడ్డి ప్రమేయం ఉందన్నారు. వాళ్ళిద్దరిని జగన్ రక్షిస్తున్నారు.అవినాష్‌రెడ్డికి శిక్ష పడాలన్నారు.పడుతుంది కుడా అన్నారు.వంచన , మోసానికి అతను పాల్పడ్డారన్నారు. మా అన్న పార్టీ వైకాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దని షర్మిలతో కలసి ప్రజల్లోకి వెళ్తానన్నారు.ఇచ్చిన మాట మీద నిలబడతా. విశ్వసనీయత అంటూ జగన్ పదే,పదే చెప్తున్నారు.ఈ చెల్లికిచ్చిన మాటను ఎందుకు విస్మరించారో సమాధానం చెప్పాలన్నారు.సొంత వాళ్ళను అంత సులువుగా అనుమానించలేమన్నారు.

అందుకే జగన్ కలిసినప్పుడు నాకు ఆయనపై అనుమానం రాలేదన్నారు.ఒక్కో వాస్తవం బయటకు వస్తుంటే నమ్మాల్సి వస్తోందన్నారు.ఈ కేసులో జగన్ పాత్రపై విచారణ జరగాలన్నారు.వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానా ? లేదా అనే విషయాన్ని ఇప్పుడే చెప్పలేనన్నారు.

# రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోంది: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పోలీసు రాజ్యం నడుపుతూ ప్రతిపక్షపార్టీలపై అక్రమ కేసులు బనాయిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ,మాజీ ఎంఎల్‌ఏ కె,రామకృష్ణ ఆరోపించారు.ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం కాదని, మోసం చేసిన అధ్యాయమన్నారు.విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా,విభజన హమీల అంశాలపై విద్యార్థి,యువజన సంఘాలు చేపట్టిన సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడిని పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తానని ప్రతిపక్షనేతగా ఉన్న జగన్ తెలిపారు.అధికారంలోకి వచ్చాక ప్రధాని నరేంద్రమోడీ దగ్గర కనీస ప్రస్తావన కుడా రాలేదని విమర్శించారు.ఇప్పటికైనా దీనిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని రామకృష్ణ డిమాండ్ చేసారు.రాష్ట్రంలో ప్రధాని మోడీకి దాసోమన్న రీతిలో అధికార పార్టీ,టీడీపీ.జనసేన పార్టీ ప్రవర్తిస్తున్నాయన్నారు.వచ్చే ఎన్నికలో వామపక్షాలు రాష్ట్రంలో కాంగ్రెస్‌తో కలిసి ముందుకు అడుగులు వేస్తాయన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఉద్యోగులు,ఉపాధ్యాయులు,యువజన,విద్యార్థి సంఘాల ఉద్యమాలను అణచివేసే దిశలో వ్యవహరిస్తుందన్నారు.వచ్చే ఎన్నికల్లో కేంద్రం నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వామపక్షాలు ఇండియా కూటమితో కలిసి ప్రయత్నిస్తున్నాయన్నారు.

# వైఎస్సార్సీకి ఆఖరి రోజుల్లోనూ అధికారమదం తగ్గడం లేదు

### తాగటానికి నీళ్లడిగితే ప్రాణాలు తీశారంటే.. జగన్‌పాలన రాతియుగం పాలనగానే అన్పిస్తోంది

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం

**అమరావతి, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆఖరి రోజుల్లోనూ వైకాపా కార్యకర్తల అధికార మదం తగ్గటం లేదని, పల్నాడు జల్లా రెంటచింతల మండలం మల్లవరంలో బాణావత్ సామిని అనే గిరిజన మహిళను ట్రాక్టర్‌తో గుద్దిచంపటం దుర్మార్గం అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చె న్నాయుడు పేర్కొన్నారు. టిడిపి వాళ్లకు నీళ్లెందుకివ్వరు? అని ప్రశ్నిస్తే చంపే స్తారా? అని అన్నారు.. తాగటానికి గుక్కెడు నీళ్ల దగ్గర కూడ పార్టీ పేరుతో పక్షపాతం చూపించటం దౌర్భాగ్యం అని పేర్కొన్నారు.. పార్టీలు చూడం కులం చూడం అంటూ డబ్బాలు కొట్టిన జగన్‌రెడ్డి దనికి ఏంసమాధానం చెబుతారు? అంటూ నిలదీశారు.. నా ఎస్సీ, నా ఎస్టీలు అంటున్న జగన్‌రెడ్డికి వారిపై జరుగుతున్న మారణకాండ కన్పించటం లేదా? అని ప్రశ్నించారు.. జగన్ సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలోఎస్సీ,ఎస్టీ, బిసీలపై అరాచకాలు పెరిగిపోయానని, స్థానిక మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్భలంతోనే పల్నాడులో వైకాపా కార్యకర్తలు కిరాతంగా ప్రవర్తిస్తున్నారని అన్నార.




సామిని బాయిని చంపిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరో 50 రోజుల్లో టిడిపి-జనసేన ప్రభుత్వం వస్తుందని, ఇపుడు అధికారమదంతో అరాచకం చేస్తున్న వారందరికీ బడితె పూజ ఖాయం అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

# ప్రతిపక్షనేతల్ని తొక్కేయాలన్న ప్రభుత్వం దుర్గార్మపు ఆలోచనలు

### - నా కుమారుడు శరత్ చేసిన తప్పేంటో సిఎం సమాధానం చెప్పాలి: 'ప్రత్తిపాటి' ధ్వజం

**అమరావతి, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తప్పుడు కేసులతో ప్రతిపక్ష నేతల్ని తొక్కేయాలన్న దుర్మార్గపు ఆలోచనల్లో భాగంగానే తన కుమారుడు శరత్‌ను అర్ధరాత్రి అదుపులోకి తీసు కున్నారని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. విధ్వంసం, విద్వేషాల కలయికగా మారిన వైకాపా పాలనలో అక్రమ కేసులతో గిట్టనివారిపై కక్షసాధింపులకు పాల్పడుతున్న జగన్‌రెడ్డి,,, ముందు శరత్ చేసిన తప్పేమిటో చెప్పాలని ప్రశ్నించారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. చిలకలూరిపేట నియోజక వర్గంలో 5 సార్లు పోటీచేస్తే, 3 సార్లు మంచి మెజార్టీతో గెలిచానని, చంద్ర బాబు అండతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని అనాననరు. ప్రజల్లో ఉండే నన్ను.. రాజకీయంగా ఎదుర్కొనలేకనే జగన్‌రెడ్డి ఇలాంటి నీతిమాలిన చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.



**జగన్‌రెడ్డి ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదానికి డిఆర్ఐ వ్యవహరిస్తున్న తీరే నిదర్శనం:** చంద్రబాబు తనకు టిక్కెట్ ప్రకటించిన 24 గంటల్లోనే నా కుమారుడు సహా కుటుంబసభ్యులప తప్పుడు కేసులు పెట్టారన్నారు.. ఎపిస్టేట్ డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ విభాగం (డిఆర్ఐ) ఎవరి అధీనంలో పనిచేస్తుందో సిఎం చెప్పాలన్నారు.. జగన్‌రెడ్డి ప్రభుత్వం ప్రేరేపిత ఉగ్రవాదానికి డిఆర్ఐ వ్యవ హరిస్తున్న తీరే అందుకు నిదర్శనమని అన్నారు.. చిలకలూరిపేటలో విజయం ఒకవైపు ఉండటాన్ని గమనించే డిఆర్ఐ వ్యవస్థ ద్వారా నా కుమారుడు, మా కుటుంబంపై తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు. ప్రతిపక్ష సభ్యులపై తప్పుడు కేసులు పెట్టించి, వారిని లొంగదీసు కోవాలన్న జగన్‌రెడ్డి ఆలోచనలకు అను గుణంగా డిఆర్ఐ పనిచేస్తోందని దుయ్య బట్టారు.. తనకు సీటు ప్రకటించిన 24 గంటల్లో కేసు పెట్టటం, నోటీసులు ఇవ్వకుండా అరెస్టుచేయటం చేశార న్నారు.. అర్ధరాత్రి ఎక్కడెక్కడోతిప్పి, ఎపుడో న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారన్నారు. తాడేపల్లిగూడెం సభ విజయవంతం కావటంతో దానిపై ప్రజలు చర్చించుకోకూడదని నా కుమారుడిని అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. శనివారం గురజాల నియోజక వర్గంలో 'రా కదలిరా' సభకానుండటంతో మరోనాయకుడిని టార్గెట్ చేస్తారన్నారు.. ఇలాంటి పనులు జగన్‌రెడ్డికి బాగా అలవాటే అని, గురజాలలో 'రా కదలిరా' సభ జరగనుందని, అదికూడ విజయవంతం అవ్వటం ఖాయమని అన్నారు.

# ప్రజల్లో ఎదురుగాలి వీస్తోందనే జగన్‌రెడ్డి కుట్ర రాజకీయాలు

### శరత్‌కు న్యాయస్థానాల్లో తప్పక న్యాయం జరుగుతుంది

### టిడిపి సీనియర్ నేత కొల్లు రవీంద్ర



**అమరావతి, మార్చి1, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల్లో తనకు, తన పార్టీకి ఎదురు గాలి వీస్తూందనే,,, జగన్‌రెడ్డి కుట్రరాజకీయాలకు పాల్పడుతున్నారని టిడిపి సీనియర్‌నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.. మాజీ మంత్రి ప్రత్తిపాటి కుమారుడు శరత్, ఆయన కుటుంబ సభ్యులపై డిఆర్ఐ విభాగంతో అక్రమ కేసులు పెట్టించి, రాత్రి ఎప్పటికో మాచవరం పోలీసుస్టేషన్‌లో కేసులు నమోదు చేయించి, న్యాయమూర్తితో శరత్‌కు రిమాండ్ వేయించారని, ఇది చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కారా ్యలయంలో కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు.. తెలుగువారంతా ఈప్రభుత్వం తీరును , సిఎం కక్షసాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నారని తెలిపారు..తాడేపల్లిగూడెం సభ విజయవంతంపై రాష్ట్ర మంతా చర్చ జరుగుతున్న తరుణంలో జగన్‌రెడ్డి ఇలాంటి కుట్రరాజకీయాలకు తెరతీశారన్నారు. జగన్‌రెడ్డి తప్పుడు కేసులతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనకడుగు వేయమని అన్నారు.
మొన్నటి దాకా సిఐడి ఇపుడు డిఆర్ఐ: తండ్రిఅధికారం అడ్డుపెట్టుకుని సూట్‌కేసు కంపెనీలు పెట్టి, లక్షల కోట్లు దోచేసిన జగన్‌రెడ్డి ..తనలాగే యువపారిశ్రామికవేత్తలు కూడ తప్పుడు మార్గంలో సంపాదిస్తారని జగన్ అనకుంటున్నారని అన్నారు.. మొన్నటి వరకు సిఐడిని జేబుసంస్థగా మార్చిన జగన్‌రెడ్డి ఇపుడు డిఆర్ఐతో తన కుట్రలు అమలు చేస్తున్నారని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. శరత్‌కు న్యాయస్థానాల్లో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. జగన్‌రెడ్డికి బుద్ధి వచ్చేలా ప్రజల్ని చైతన్యం చేసి, టిడిపి-జనసేన కూటమి విజయకేతనం ఎగురవేయటం ఖాయమని అన్నారు. చిలకలూరిపేటలో పుల్లారావు గెలుపును ఆపటం ముఖ్యమంత్రి తరం కాదని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు.

# ప్రజాసామ్యంపై నమ్మకం లేనే ప్రతిపక్షాలపై జగన్ తప్పుడు కేసులు

### - మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు ధ్వజం

**అమరావతి, మార్చి1, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలపై, ప్రజాస్వామ్యంపై నమ్మకం లేకే జగన్‌రెడ్డి తప్పుడు కేసులతో ప్రతిపక్షాల్ని లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని టిడిపి మాజీ ఎమ్మెల్సీ అంగర రామోహ్మహనరావు పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. జగన్‌రెడ్డి ప్రతిపక్షాలను దెబ్బతీయటానికి తన మాట వినే సంస్థల్ని వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు.. టిడిపి-జనసేన పొత్తుని ప్రజలు ఆమోదించారని అన్నారు.

తాడేపల్లిగూడెం సభ విజయవంతం కావటంతో జగన్ సహా వైకాపా నేతలకు ప్యాంట్లు తడుస్తున్నాయని అనాననరు.. చెల్లి కొడుకు, సొంత మేనల్లుడినే దీవించలేని జగన్, విద్యార్థులకు మేనమామ అవుతాడా? అని ప్రశ్నించారు.

# రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన పనులు

### - రైల్వే నిర్వహణకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, మార్చి 1 ప్రభాతవార్త** ఉమ్మడి అనంతపురం జిల్లాలో మక్కాజిల్లా రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న స్టేషన్ అభివృద్ధి పనుల క ఆరణంగా, గుంతకల్లు-హిందూపురం-గుంతకల్లు మధ్య తిరిగే నెంబం "07693/94 డెమో ప్రత్యేక రైలు సర్వీసులను మూడు మాసాల పాటు మక్కాజిపల్లి రైల్వే స్టేషన్‌లో హాల్టింగ "(స్టాండింగ్) ఎత్తి వేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ స్టేషన్, యార్డులో చేపట్టిన పనులు పూర్తి కానందున గుంతకల్లు-హిందూపురం-గుంతకల్లు డెమో ప్రత్యేక రైలు సర్వీసులను మే 31 వరకు మూడు నెలలపాటు మక్కాజిపల్లి రైల్వే స్టేషన్‌లో స్టాపింగ్ ఎత్తి వేశామన్నారు. అలాగే దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధజలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టనున్నందున ఈ మార్గంలో తిరిగే పలు రైలు సర్వీసులను ఈ నెలాఖరు వరకు పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నాందేడ్ నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 17664 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 03 నుంచి 31 వరకు, రాయచూరు నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 17663 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 04 ను ంచి ఏప్రిల్ 01 వరకు తాండూరు-రాయచూరు-తాండూరుల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

కాచిగూడ- రాయచూరు-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07477/78 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 04 నుంచి 31 రకు కృష్ణ- రాయ చూరు-కృష్ణల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# రేపు 25 కేంద్రాల్లో పల్స్‌పోలియో చుక్కలు



**తిరుమల,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్త పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ఆదివారం 3వతేదీ(రేపు) నిర్వహిస్తున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై భక్తులు,యాత్రికుల 0-5ఏళ్ళలోపు చిన్నారుల కోసం 25కేంద్రాలలో ఈ పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు టిటిడి ఏర్పాట్లు చేసింది. ప్రతి పోలియోచుక్కల కార్యక్రమంలో 3వేలమంది వరకు చిన్నారులకు ఈ పోలియో చుక్కలు వేసేలా టిటిడి ఆరోగ్యవిభాగం కృషి చేస్తోంది. పర్యటనలో ఉన్న ఐదేళ్ళలోపు చిన్నారులకు ఈ పోలియో చుక్కలు వేసేలా వైద్యఆరోగ్యఅధికారులు అన్ని చర్యలు తీసుకుంటారు. ఆలయం ముందుభాగం, అశ్వనీ ఆస్పత్రి, రాంభగీచా బస్టాండు ప్రాంతం, మేదరమిట్ట,కల్యాణకట్ట, పాపవినాశనం, సుపథం,తిరుమల ఆలయంలోపల కూడా చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారు.

# చట్టాలను నిర్వీర్యం చేస్తున్న జగన్

### టిడిపి ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్‌సూర్య

**అమరావతి, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిఎస్‌డిఆర్ఐని అడ్డుపెట్టుకుని 12 శాఖల్లో 13 చట్టాలను జగన్ నిర్వీర్యం చేయటానికి సిద్ధమయ్యారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య అన్నారు.. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు భరత్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఆయనమీడియాతో మాట్లాడారు

VIJAYAWADA MUNICIPAL CORPORATION
"E" Procurement Notice

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in.

Sd/-
For COMMISSIONER

నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
NFL

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేకంగా NFL

NFL ... DAP, MOP, ... NFL ... NFL ... (www.nationalfertilizers.com) ... 31.03.2024 ... NFL ... NFL ...

# 25 రోజులలో 100 ప్రదర్శనలు నిర్వహించిన జబర్దస్త్ బృందానికి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు :
## -దేశంలో మొదటిసారి ఒక రాజకీయ పార్టీ తరపున సినీ కళాకారులు ప్రదర్శనలు గుర్తింపు



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లాలో బిజెపి నేత గారపాటి సీతారామాంజనేయ చౌదరి తరుపున కమల రథం పేరుతో జబర్దస్త్ కళాకారులు, సినీ గాయని, గాయకులతో కూడిన బృందం 25 రోజులలో వివిధ ప్రాంతాల్లో పర్యటించి 100కు పైగా ప్రదర్శనలు నిర్వహించి ప్రచారం చేయడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులు ఏలూరులోని సుంకరి వారి తోట లో జరిగిన 102వ ప్రదర్శనను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేసినట్లు సంస్థ ప్రతినిధి సుప్రీంకోర్టు న్యాయవాది వరప్రసాద్ అధికారికంగా ప్రకటించారు . ఈ సందర్భంగా కమల రథం ప్రచార బృందాన్ని ముందుండి నడిపించిన ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్, జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, ఇమ్మానియేల్, అప్పారావు, వినోద్, బాబి, సినీ గాయని, గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య బృందం సభ్యులకు అవార్డును, మెడల్స్ ను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి వరప్రసాద్ మాట్లాడుతూ ఒక రాజకీయ పార్టీ తరపున సినీ, టీవీ కళాకారులు 25 రోజుల్లో ప్రచార రథం ద్వారా 100 ప్రదర్శనలు నిర్వహించడం దేశంలో ఇదే తొలిసారి కావటంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం కల్పించమన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, బిజెపి నేత గారపాటి చౌదరి గత 16 సంవత్సరాల చేస్తున్న సేవ కార్యక్రమాలను బిజెపి గుర్తును ప్రజల్లోకి తీసుకెల్లి ఉదేశంతో కమల రథం పేరుతో తాము ఏలూరు జిల్లాలో నిర్వహించిన ప్రదర్శనలకు మంచి స్పందన లభించడంతో పాటు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం లభించడం చాలా ఆనందంగా ఉందని ప్రముఖ సినీ గేయ రచయిత శ్రీరామ్ అన్నారు. బిజెపి తరఫున 26 రోజులు పర్యటించి 104 ప్రదర్శనలు పూర్తి చేయటం జరిగింది అని జబర్దస్త్ కళాకారుడు అదిరే అభి అన్నారు. ఈ కార్యక్రమంలో దూకుడు సినిమా ఫేమ్ రమణ, రఘు, బిజెపి నాయకులు గాది రాంబాబు, నాగం శివ, వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# విద్యార్థుల ఉన్నత విద్యకై జగనన్న విద్యా దీవెన నిధులు విడుదల
## -32,452 మంది విద్యార్థులకు రూ.26.42 కోట్లు జమ :



ప్రభాతవార్త-ఏలూరు :ఏలూరు జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబరు-నవంబరు 2023 త్రైమాసికానికి సంబందించి 32,452 మంది విద్యార్థులకు సంబంధించి వారి తల్లులు, విద్యార్థుల జాయింట్ బ్యాంక్ ఖాతాలకు రూ.26.42 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో నిర్వహించిన జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా తల్లులు, విద్యార్థుల, జాయింట్ ఖాతాల్లో డబ్బులు జమచేయగా ఈ కార్యక్రమంలో ఏలూరు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ నుంచి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, జిల్లా బిసి సంక్షేమాధికారి ఆర్వి.నాగరాణి, మైనారిటి సంక్షేమాధికారి శ్రీనివాసరావు, పలువురు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నమూనా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన పథకం కింద అర్హులైన పేద విద్యార్థులు పెద్ద చదువులు చదవాలన్నా సమున్నత లక్ష్యంతో ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే విద్యార్థుల తల్లులు, విద్యార్థుల ఉమ్మడి ఖాతాల్లో నేరుగా జమ చేస్తోందన్నారు. ఏలూరు జిల్లాలో 8,052 ఎస్సీ విద్యార్థులకు గాను రూ.6.15 కోట్లు, ఎస్టి విద్యార్థులు 1,478 మందికి రూ.79 లక్షలు, బి.సి విద్యార్థులు 14,835 మందికి రూ.12.13 కోట్లు, ఇబిసి విద్యార్థులు 2,728 మందికి రూ.2.79 కోట్లు, ముస్లిం మైనారిటీ విద్యార్థులు 852 మందికి రూ.74 లక్షలు, కాపు విద్యార్థులు 4,137 మందికి రూ.3.35 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులు 370 మందికి రూ. 29 లక్షలు, వెరశి మొత్తం 32,452 మంది విద్యార్థులు, 29,281 మంది తల్లులకు చెందిన ఉమ్మడి బ్యాంకు ఖాతాల్లో సొమ్ము ప్రభుత్వం జమ చేసిందన్నారు.

# విష్ణు కాలేజీలో స్ట్రాగ్ రూమ్స్, కౌంటిగ్ కేంద్రాలు
## కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ



భీమవరం ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భీమవరం పట్టణంలోని విష్ణు కాలేజీలో స్ట్రాంగ్ రూమ్స్ & కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నేపథ్యంలో విష్ణు కాలేజీలో స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటు &కౌంటింగ్ కేంద్రాలు, పోలీస్ స్టేషన్ల పేర్లు మార్పు, ఫామ్- 6, 7, 8 క్లెయిమ్స్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం సార్వత్రిక ఎన్నికల కోసం భీమవరం పట్టణంలోని విష్ణు కాలేజీ నందు కౌంటింగ్ కేంద్రాలు & స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరుగుచున్నదన్నారు. విష్ణు కాలేజీలో మూడు వెన్యూలు ఏర్పాటు చేశామన్నారు. ఆచంట (56) అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి విష్ణు కాలేజీ సీత పాలిటెక్నిక్ కాలేజ్ బిల్డింగ్ లోని రెండవ అంతస్తులో స్ట్రాంగ్ రూమ్ & డ్రాయింగ్ హాల్ వన్ అండ్ టు నందు కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. పాలకొల్లు (57) అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి విష్ణు స్కూల్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్ లో స్ట్రాంగ్ రూమ్ %ుు% అన్నపూర్ణ క్యాంటీన్ డైనింగ్ హాల్ 1&2 నందు కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు. నరసాపురం (58) అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి విష్ణు స్కూల్ గ్రౌండ్ ఫ్లోర్ లో స్ట్రాంగ్ రూమ్ & సీత ఇండోర్ ఆడిటోరియం ఒకటి, రెండు విభాగాలలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు. భీమవరం (59) అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి విష్ణు కాలేజీ సీత పాలిటెక్నిక్ కాలేజ్ బిల్డింగ్ లోని మొదటి అంతస్తులో స్ట్రాంగ్ రూమ్ & ఆడిటోరియం మూడు, నాలుగు విభాగాల నందు కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఉండి (60) అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి విష్ణు కాలేజీ సీత పాలిటెక్నిక్ కాలేజ్ బిల్డింగ్ లోని రెండవ అంతస్తులో స్ట్రాంగ్ రూమ్ & ఉమెన్ ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు ఒకటి, రెండు పార్ట్స్ నందు కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. తణుకు (61) అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి విష్ణు కాలేజీ స్కూల్ బిల్డింగ్ లోని గ్రౌండ్ ఫ్లోర్ నందు స్ట్రాంగ్ రూమ్ & విష్ణు ఫుడ్ ప్లాజా డైనింగ్ హాల్ ఒకటి, రెండు నందు కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. తాడేపల్లిగూడెం (62) అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి విష్ణు స్కూల్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్ నందు స్ట్రాంగ్ రూమ్ %ు% సెమినార్ హాల్ నందు కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. నరసాపురం (09) పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు విష్ణు కాలేజీ ఫార్మసీ ఫస్ట్ ఫ్లోర్ క్లాస్ రూమ్ నందు స్ట్రాంగ్ రూమ్, ఫార్మసీ లైబ్రరీ హాల్ గ్రౌండ్ ఫ్లోర్ నందు కౌంటింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వీటిలో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక కౌంటింగ్ కేంద్రం, పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక కౌంటింగ్ కేంద్రం వేరువేరుగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

### క్లెయిమ్స్, డిస్పోజల్ ప్రక్రియ వేగవంతం చేశాం

ప్రత్యేక ఓటరు సవరణ జాబితా కార్యక్రమం- 2024 కింద చేపడుతున్న కంటిన్యూషన్ అప్డేషన్ లో భాగంగా ఫామ్- 6, 7, 8 క్లెయిమ్స్, డిస్పోజల్ ప్రక్రియ వేగవంతం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తుది ఓటర్ల జాబితా విడుదల అనంతరం కంటిన్యూషన్ అప్డేషన్ లో భాగంగా ఫామ్- 6, 7, 8 దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ చేపడుతున్నామన్నారు. ఫామ్- 6, 8కి సంబంధించి ఎలాంటి సమస్య లేదని, ఫామ్- 7కి సంబంధించి డెత్ కేసులు, డూప్లికేట్ కేసులను పరిశీలన చేసి పరిష్కరిస్తున్నామన్నారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం పత్రికల్లో అడ్వర్స్ న్యూస్ రావడం జరుగుతోందని, అవి నిజమా కాదా అనేది పరిశీలన చేసిన తర్వాత అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్స్ సూపరింటెంటు సి. హెచ్. దుర్గా ప్రసాదు, ఎలక్షన్స్ డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసిరావు, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు కామన నాగేశ్వర రావు వైఎస్ఆర్సిపి, మరపట్ల శ్యాంబాబు టిడిపి, కోమటి రవికుమార్ బిజెపి, తమలంపూడి వంశీ శ్రీనివాసరెడ్డి కాంగ్రెసు, కాటూరి కరుణాకర్ బీఎస్పీ, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ ఇన్చార్జులు ఎన్నికలకు సిద్ధంకండి
## తోట సీతారామలక్ష్మి.




భీమవరం మార్చి 1 ప్రభాతవార్త :భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ విస్తృతస్థాయి సమావేశం నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మీ అధ్యక్షతన భీమవరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఆదేశించిన అన్ని కార్యక్రమాలను తెదేపా జనసేన కరపత్రాలను ప్రచార సామాగ్రిని ఓటర్లు వద్దకు తీసుకువెల్లి సకాలంలో ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ టిడిపి జనసేన అధినేతలు చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రకటించిన ఉమ్మడి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలకు చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ప్రచార సామాగ్రిని అందజేశారు. ఈసమావేశంలో టిడిపి అంగన్వాడీ డ్వాక్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు కార్యదర్శి గూడూరి సుబ్బారావు వీరవాసరం భీమవరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ రేవు వెంకన్న వీరవల్లి శ్రీనివాస్ కౌరు పృధ్వీశంకర్ క్లస్టర్ ఇన్చార్జులు యరకరాజు గోపాలకృష్ణరాజు పాల శ్రీరామదాసు పామర్తి వెంకటరామయ్య బొడ్డు మోహన్ మెంటే గోపి ఎండి నౌషాద్ భూపతిరాజు బుజ్జిరాజు టిడిపి నాయకులు మాదాసు కనకదుర్గ ఎస్.డి నసీమబేగం ఎండి షబీనా గంధం రాధ బి.పద్మ యూనిట్ బూత్ ఇన్చార్జిలు ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి మౌలికసదుపాయాలు కల్పన







నరసాపురం ప్రభాతవార్త : అభివృద్ధితో పాటు మౌలిసదుపాయాలకు ప్రాధాన్యతనిస్తున్నా మని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు నరసాపురం పట్టణం పరిధిలో 27, వ వార్డు ధర్మపురి నగర్ వీవర్స్ కాలనీలో రూ:18.40, లక్షలు పురపాలక సంఘం సాధారణ నిధులతో నిర్మించిన సిమెంటు రహదారి మరియు డ్రైన్, శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ వార్డులో పర్యటించినప్పుడు ప్రజలు రహదారిని డ్రైను నిర్మించమని కోరడం జరిగిందని అన్నారు. వెను వెంటనే రూ:18.40 లక్షలు మున్సిపల్ సాధారణ నిధులను మంజూరు చేసి సిమెంటు రహదారి మరియు డ్రైన్ నిర్మించుకుని ఈరోజు ప్రారంభించు కోవటం సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. పట్టణం విస్తీరణ పెరగడం వలన ప్రజల అవసరాలకు తగినట్లుగా అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి పనులతో ముందుకు వెళుతున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వాల్లో ఇలాంటి అభివృద్ధి ఎన్నడూ జరగలేదని పేర్కొన్నారు. ఇంకా అవసరమైన చోట్ల రోడ్లు డ్రైనులు నిర్మించుకుని త్రాగునీటి సమస్య లేకుండా ప్రత్యేకమైన చర్యలను తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, గోరు రమాదేవి సత్తిబాబు, బర్రె జయరాజు,సిరా కాంతమ్మ ,జిల్లెల్ల దిలీప్ కేసరి గంగరాజు, కన్నా, సింగూరి పిచ్చయ్య ,కడలి యేసు, బొక్క సత్యనారాయణ,భూసారపు జయప్రకాష్, సోమరాజు భరత్, కావలి నాని, కామనబాల సత్యనారాయణ, బల్లా రమేష్, కవూరు రమేష్, పళ్ళ దుర్గారావు, శెట్టి శ్రీను, కట్టా శ్రీను, పాక సన్నీ, ఇంజేటి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ మెకానిక్ లకు మంత్రి కొట్టు అండ



తాడేపల్లిగూడెం, మార్చి01:ప్రభాతవార్త : మోటార్ సైకిల్ మెకానిక్ లకు మంత్రి కొట్టు సత్యనారాయణ ఎల్లవేళలా అండగా ఉంటారని ఆయన తనయుడు కొట్టు విశాల్ భరోసా ఇచ్చారు. స్థానిక గుణ్ణం ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన తాడేపల్లిగూడెం మోటార్ సైకిల్ మెకానిక్ ఓనర్స్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు మోటార్ సైకిల్ మెకానిక్ ల కుటుంబాలకు అందుతున్నాయన్నారు. మోటార్ సైకిల్ మెకానిక్ పని అంటే మేధాశక్తిని ఉపయోగించడంతో పాటు ఎంతో శారీరక శ్రమతో కూడుకున్నదని ఆయన పేర్కొన్నారు. మారుతున్న తరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మోటార్ సైకిళ్లు తయారవుతున్నాయని, మెకానిక్ లు కూడా దానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు తమ మెలకువలు మెరుగుపరుచుకుని రాణించవలసిన అవసరం ఉందన్నారు. మెకానికులకు ఎటువంటి అవసరం వచ్చినా డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిశెట్టి వెంకటరాజు మాట్లాడుతూ రోడ్డుపై పని చేసుకునే మోటార్ సైకిల్ మెకానికులు ప్రతినిత్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తమ సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపించిన మంత్రి కొట్టుకు ధన్యవాదాలు తెలియజేశారు. మోటార్ సైకిల్ మెకానిక్ లు అందరూ ఒకే మాట ఒకే బాటగా సంఘటిత శక్తిగా ఉన్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్నా జనార్దన్ రావు, బొద్దాని శ్రీనివాస్, పశ్చిమగోదావరి టు వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాయుడు వెంకటేశ్వరరావు, క్రమశిక్షణ సంఘం చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, తాడేపల్లిగూడెం టౌన్ ప్రెసిడెంట్ చిన్నం చిన వెంకటరెడ్డి, మాజీ ప్రెసిడెంట్ గుంజే ఏసు, పెనుబోయిన పాండు, పర్వతాల పాపారావు ఇంకా పలువురు మెకానిక్ లు పాల్గొన్నారు.


## సప్తగిరి గ్రామీణ బ్యాంకు
రమణక్కపేట శాఖ, ఫోన్ నెం.: 91213 86665

### బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా బ్రాంచి నందు బంగారు నగలు తాకట్టు పెట్టి అప్పుతీసుకున్న ఈ క్రింది ఋణగ్రహీత ది. 15-03-2024 మధ్యాహ్నం 2-00 గంటల లోపు అసలు + వడ్డీ మరియు బ్యాంకు ఖర్చుల నిమిత్తం మొత్తం చెల్లించి విడిపించుకొనవలెను. లేని యెడల అదేరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు బ్యాంకు ఆవరణలో సదరు నగలు బహిరంగ వేలము వేయబడును. ఈ క్రింది ఋణ గ్రహీతకు నోటీసులు పంపటం జరిగింది. ఏ కారణం చేతనైన నోటీసు అందని యెడల ఇదే ఆఖరి నోటీసుగా భావించి తమ నగలు విడిపించుకొనవలెను. వేలం వేయుటకు గానీ, రద్దు చేయుటకు గానీ ఈ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. ఈ వేలములో పాల్గొనదలచిన వారు రూ. 10 వేలు ధరావత్తు చెల్లించి మా బ్యాంకు వారి నియమనిబంధనలకు కట్టుబడి వేలంలో పాల్గొనవలెను.

| వ.నెం. | ఖాతాదారుని పేరు | చిరునామా | మొత్తం బరువు |
|---|---|---|---|
| 1. | బాలిన మహాలక్ష్మి W/o పెద్దయ్య | తూర్పు దిగవల్లి | 22.000 గ్రాములు |

రమణక్క పేట బ్రాంచి

తేది : 01-03-2024

సం/- బ్రాంచి మేనేజరు, రమణక్కపేట


# అందుబాటులో ఈ-క్రాప్ జాబిత

పోదూరు, మార్చి-01, ప్రభాతవార్త: ఈ నెల 5వ తేది వరకు ఈ-క్రాప్ జాబితను రైతు భరోసా కేంద్రాలలో సామజిక తనీఖీ నిమిత్తం రైతులకు అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి సత్యనారాయణ తెలిపారు. రైతులు తమ వివరములు సరిగా ఉన్నవా లేదా తనీఖీ చేసుకావాలని సూచించారు. రైతు పేరు, పంట మరియు రకం, విస్తరణ, సాగుపద్ధతి మొదలగు అంశాలను సరి చుసు కోవాలన్నారు. ఎమైన అభ్యంతరాలు ఉంటే రాత పూర్వకంగా రైతు భరోసా కేంద్రాల నందు దరఖస్తు చేసుకోవాలన్నారు.

# ఏలూరులో బిజెపి తరుపున జబర్దస్త్ కళాకారుల ప్రచారం : సినీ రచయిత అనంత శ్రీరామ్
## -గారపాటి చౌదరిని ఎంపీగా ఎన్నుకుంటే అవినీతి లేని అభివృద్ధి ఖాయం





ప్రభాతవార్త-ఏలూరు : జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం ఏలూరు పట్టణ పరిధిలోని పలు డివిజన్లలో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించారు. ఏలూరులోని బావిశెట్టివారిపేట, సుంకరవారి తోట, పొణంగి, శనివారపు పేటలో పర్యటించి మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, గారపాటి చౌదరి తపన ఫౌండేషన్ ద్వారా గత 16 ఏళ్లగా చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ లు కామెడీ షోతో అందర్నీ నవ్వించారు. సినీ గాయని గాయకులు వినూత్న, అరుణ్ కౌండిన్యలు సినీ పాటలు పడి స్థానిక ప్రజలను అలరించారు. గారపాటి చౌదరి నిస్వార్థంగా సొంత నిధులతో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, నీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత మంచినీటి ట్యాంకర్లు, మహిళలకు కుట్టు శిక్షణ శిబిరాలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అని అలాంటి గారపాటి చౌదరినీ వచ్చే ఎన్నికల్లో ఏలూరు పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటే అవినీతి లేకుండా అభివృద్ధి చేస్తారు అని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. బిజెపి పథకాలపై, గారపాటి చౌదరి సేవలపైన పలు ప్రశ్నలు అడిగి సమాధానం చెప్పిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగం శివ, గాది రాంబాబు, పల్లంట్ల జ్యోతి కుమార్, ముఖేష్, ప్రక్కీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ-క్రాప్ జాబితా రైతుల పరిశీలించుకోవాలి



పెనుమంట్ర, మార్చి-01, ప్రభాతవార్త : పెనుమంట్ర మండలం లోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ-క్రాప్ రబీ 2023- -24 సంబంధించి రైతుల జాబితాను సోషల్ ఆడిట్ నిమిత్తం ఆర్ బి కే లో అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి ఏ జోషిల శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు రైతు భరోసా కేంద్రాల దగ్గర ఉన్నటువంటి ఈ సోషల్ ఆడిట్ లిస్టును పరిశీలించుకుని వారి యొక్క వివరాలు సరి చూసుకోవాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే ఆర్బికేలో గ్రామ వ్యవసాయ సహాయకుల్ని సంప్రదించాలన్నారు. అయితే రైతులు ఎవరైనా ఈ-క్రాప్ అవ్వలేక పోయినా, అలాగే వైరైటీ తప్పుగా నమోదైన అవన్నీ పరిశీలించుకుని సరిచేసుకునేందుకు ఇదో అవకాశం అని తెలియజేశారు.

## జిల్లా పరిషత్ ఇంచార్జి మాజీ చైర్మన్ అందే మృతి



అత్తిలి – మార్చి 1( ప్రభాత వార్త ): అత్తిలి మండలం స్కిన్నెర పురం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఇంచార్జి మాజీ చైర్మన్ అందే సత్యనారాయణ ( 89 ) మృతిచెందారు. కొంత కాలంగా వయోభారంతో ఇంట్లోనే ఉంటున్నారు. కాంగ్రెస్ వాదిగా గుర్తింపు పొందిన అందే క్లాస్ 1 కాంట్రాక్టర్ గా పనిచేసారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా స్కిన్నెర పురం అభివృద్ధికి విశేష కృషి చేసారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా గ్రామాభివృద్ధికోసం పరితపించేవారు. తమ గ్రామం రైత్వారీ గ్రామం అని అభివృద్ధికి సహాయం చేయాలంటూ కోరేవారు. ప్రతీ సంవత్సరం గ్రామం లో గల విద్యార్థులను ప్రోత్సహించేందుకు నగదు పురస్కారాలు అందించే వారు. అందే అంటే పార్టీ రహితంగా నాయకులు అభిమానించేవారు. అత్తిలి ఉప ఎన్నిక జరిగిన సందర్భంలో అత్తిలి అసెంబ్లీ టికెట్ను ఆశించారు. ఒక దశలో పోటీకి ఉపక్రమించగా పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు విరమించుకున్నారు. అందే తన భార్య లక్ష్మమ్మ ను స్కిన్నెర పురం సర్పంచ్ గా చేసి ఎన్నో అభివృద్ధి పనులు చేసారు. అత్తిలి జిల్లా పరిషత్ సభ్యునిగా ఎన్నికై జిల్లా పరిషత్ ఉపాధ్యక్షునిగా పనిచేసారు. మేకా శేషుబాబు ఎమ్మెల్సీ గా ఎన్నిక కావటంతో ఇంచార్జి జిల్లా పరిషత్ చైర్మన్ గా వ్యవహరించారు. అందే కు 4 గురు కుమారులు ఉన్నారు.

## అత్తిలి మానవతా సంస్థకు అంబులెన్సు



అత్తిలి – మార్చి1:( ప్రభాత వార్త ):అత్తిలి – మానవత సంస్థకు మాజీ రాజ్యసభ సభ్యులు యార్లగడ్డ సుజనా చౌదరీ తన ఎంపీ ల్యాండ్స్ నిధులు 19 లక్షల ఖర్చుతో అత్తిలి మండల ప్రజలకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలను అందించు నిమిత్తం సమకూర్చిన అంబులెన్సు సదుపాయం ను పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్ ప్రారంభించారు. తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ సహకారంతో పార్లమెంట్ సభ్యులు సుజనా చౌదరి (రాజ్యసభ ) నిధులతో మంజూరైన అంబులెన్స్ ను అత్తిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారికి అందచేశారు. అత్తిలి మానవతా అధ్యక్షుడు బోడపాటి సూర్యచంద్రరావు , కే.వి . రామారావు , కే. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు .

## లక్ష్మీ నరసింహ స్వామి కి జన్మ నక్షత్ర అర్చనలు.



ఆత్తిలి– మార్చి1:( ప్రభత వార్త): అత్తిలి మండలం గుమ్మంపాడు గ్రామం లో గల సుబ్రహ్మణ్యేశ్వర గో మహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మి నరసింహ స్వామి వారికి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రధాన నిర్వాహకుడు పులవర్తి రవీంద్ర ఫణి గోపాల్, అర్చకుడు శ్రీ హరి గోపాల్, గిరిజ, పూర్ణిమ అద్వర్యంలొ నిర్వహించిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

## సీతారామస్వామి ఆలయానికి ధర్మకర్తల మండలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని శ్రీసీతారామస్వామి వారి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్గా పాములపర్తి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు శుక్రవారం నూతన ధర్మకర్తల మండలి సభ్యులు కొత్తూరి వెంకటేశ్వరరావు, పాములపర్తి శ్రీనివాసరావు, టెక్కం వరలక్ష్మి, దిగుమర్తి తాతారావు, పారేపల్లి మాధవి, బొజ్జా హేమ, అల్లిమిల్లి లలిత, ఎక్స్ అఫిషియో సభ్యునిగా మేదూరి వెంకట పార్థసారధిలను నియమించారు. ఏలూరు తనిఖీదారు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సభ్యులలో ఒకరైన పాములపర్తి శ్రీనివసరావును చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆలయ ఈవో ఆకుల కొండలరావు తెలిపారు.

### రబీ ఈ క్రాఫ్ అభ్యంతరాలపై గ్రామసభలు



లింగపాలెం ప్రభాతవార్త మార్చ్ 1: 2023 24 సంబంధించి రబీ ఈ క్రాఫ్ లిస్టులను రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగిందని ఈనెల 1వ తేదీ నుండి 3వ తేదీ తారీక వరకు అభ్యంతరాలు ఏమైనా ఉంటే ఆయా గ్రామాల్లో ఆరోగ్య భరోసా కేంద్రాల్లో గ్రామసభలు నిర్వహించి పరిష్కరించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు

### ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : గత నెల 19వ తేదిన కౌన్సిలింగ్ ద్వారా ప్రమోర్షున్ పొందిన ఉపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్ ఉత్తర్వులివ్వాలని యుటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎంవి. శ్యామ్‌బాబు కోరారు. యుటీఎఫ్, ఐటీడీఏ విభాగం సమావేశం శుక్రవారం సాయంత్రం స్థానిక యుటీఎఫ్ భవనంలో ఐటీడీఏ విభాగం కన్వీనర్ అల్లాడి రాజు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గౌరవాధ్యక్షుడు శ్యామ్‌బాబు మాట్లాడుతూ ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు ఉ త్తర్వులు రావడం ఆలస్యమైతే ఆర్థికంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏజెన్సీలోని యుటీఎఫ్ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు బల్లిపాడు ప్రదర్శన ఎంపిక



అత్తిలి – మార్చి 1( ప్రభాత వార్త ): అత్తిలి మండలం బల్లిపాడు ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంటర్ ప్రెన్యూరియాల్ మైండ్ సెట్ డెవలప్మెంట్ ప్రదర్శనలో రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికయినట్లు ప్రధానోపాధ్యాయుడు వై. దత్తు తెలిపారు . జిల్లా నుండి ఎంపికయినా 2 ప్రదర్శనలలో తమ పాఠశాల ప్రదర్శన ఎంపికకావటం పట్ల హర్షం వ్యక్తం చేసారు. 9 వ తరగతి విద్యార్థులు కె . రాము , వి . సాయి బాలాజీ పి మహేష్ , కె . చరణ్ లు ఉపాధ్యాయులు ఎస్కె మల్లేశ్వరరావు , డిఎంజి ప్రసాద్ సహకారంతో సోలార్ పీనల్ క్లీనర్ నమూనాను ప్రదర్శించినట్లు తెలిపారు . జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ . వెంకటరమణ విద్యార్థులకు జ్ఞాపికను , అభినందన పత్రం ఆందుచేశారని తెలిపారు . విద్యార్థులను , ఉపాధ్యాయులను హెచ్ ఎం . దత్తు అభినందించారు .

### అగ్నిబాధితునికి తపనా ఫౌండేషన్ వంట సామాగ్రి అందజేత



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలం మంచులవారిగూడెంలో అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన గిరిజన దంపతులు కేరం వెంకటేశ్వరరావు – బుజ్జమ్మ దంపతులకు శుక్రవారం తక్షణ సహాయంగా గారపాటి సీతారామాంజనేయ చౌదరి, తపనా ఫౌండేషన్ ద్వారా అవసరమైన వంట సామాగ్రిని ఫౌండేషన్ ప్రతినిధులు, బీజేపీ కార్యకర్తల ద్వారా అందించారు. గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొడియం శ్రీనివాసరావు, గిరాజన మోర్చా జిల్లా అధ్యక్షుడు వంకా కాంచన మాల, బుట్టాయగూడెం మండల అధ్యక్షుడు దొమ్మేటి లక్ష్మీ జనార్ధన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డి.సీతారామాంజనేయులు, సోము హరినారాయణ, పోలవరం నియోజకవర్గం కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ అభిమాని వెంకయ్య కుటుంబానికి చెక్కు అందజేత



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని పేరంపేటలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన వీరాభిమాని భీమడోలు వెంకయ్య మృతి చెందారు. పేరంపేటలో శుక్రవారం పర్యటించిన చింతలపూడి టీడీపీ అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ మృతుని కుటుంబానికి నారా భువనేశ్వరి అండగా ఉంటామని భరోసానిస్తూ నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా ఇచ్చిన రూ.3లక్షలు చెక్కును రోషన్‌కుమార్ అందజేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, చెరుకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ , జనసేన ఐక్యతతో ముందుకు వెళ్తున్నాం : ఆరిమిల్లి

అత్తిలి – మార్చి 1( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన శ్రేణులు ఐకమత్యంతో ముందుకు సాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడించారు. ఈ ఐక్య సంఘటనతో నియోజకవర్గంలో గెలుపు ఖాయం అయిందని వివరించారు. సకల జనుల చైతన్యం కోసం నిర్వహిస్తున్న రేపటి కోసం పాదయాత్ర ఇరగవరం మండలంలో ఎనిమిదో రోజు కాకిలేరు నుంచి ప్రారంభించారు. తిమ్మాయి కుంట నుంచి మాదిగపేట చివరి దాకా సీసీ రోడ్ ను వేయించాలని స్థానికులు కోరారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మాత్రమే రోడ్ల నిర్మాణం జరిగిందని, తర్వాత ఎక్కడా రోడ్ల గురించి పట్టించుకోలేదని ఆరిమిల్లి రాధాకృష్ణ కు తెలియచేశారు. అప్పట్లో శ్మశానం కోసం అనుమతులు మంజూరు చేయించినప్పటికీ, వైసీపీ పాలనలో దాని గురించి ఏమాత్రం పట్టించుకోలేదని వివరించారు. సుబ్బనాయుడి పేట లో పాఠశాల భవనం కట్టించాలని స్థానికులు ఆరిమిల్లి ని కోరారు. కంతేరు లో ఎస్సీ కాలనీలో ఇళ్ల స్థలాలు అందరికీ అందటం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర గుంతలు పూడ్చాలని కోరారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. పాత మాలపల్లి అంబేద్కర్ విగ్రహం దగ్గర శ్లాబ్ నిర్మాణం, ఫ్లోరింగ్ చేయించాలని కోరుకొన్నారు.మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ దళితులకు టీడీపీ జనసేన బాసటగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు. అందుచేతనే పాదయాత్ర లో స్థానిక నాయకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దళిత యువకులు వచ్చి సంఘీభావం తెలియచేశారని చెప్పారు. పాదయాత్ర లో భాగంగా యువత గురించి ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రత్యేకంగా మాట్లాడారు. అప్పట్లో తణుకు మహిళా కళాశాలలో పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించి వందల మందికి ఉద్యోగాలు కల్పించామని ఆరిమిల్లి తెలిపారు. త్వరలోనే తెలుగుదేశం,జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావటం తథ్యం అని ఆరిమిల్లి రాధాకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. పొదలాడ , కత్తవపాడు గ్రామాల్లో ఆరిమిల్లి సమస్యల్ని అడిగి తెలుసుకొంటూ ఆరిమిల్లి రాధాకృష్ణ ముందుకు సాగారు. పల్లె నిద్రలో భాగంగా కత్తవపాడు గ్రామంలోనే ఆయన బస చేశారు. ఈ



కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, పశ్చిమగోదావరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చుక్క సాయి బాబా , పంపన నరసింహమూర్తి , హనుమంతు బొబ్బిలి గిరి, బుడితి దుర్గారావు , జనసేన నాయకుడు కనకరాజు, బండారు సతీష్ కుమార్, కంతేరు సత్తి సోమశేఖర్ రెడ్డి , నరసింహం మూర్తి, చిన్న వెంకటరెడ్డి, పిచ్చెట్టి దుర్గాప్రసాద్, ధన సంపత్ రావు , దొంగ లక్ష్మణరావు పిచ్చెట్టు శ్రీను, గంటా శ్రీనివాసరావు , ఆదినారాయణ పాల్గొన్నారు.

## 20వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం పరిధిలోని ఏడవ సచివాలయం పరిధి 20వ వార్డులో అశ్వారావుపేట రోడ్డు పప్పుల మిల్లు వీధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి ఆదేశాల మేరకు శుక్రవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. సుమారు 145 మీటర్ల రోడ్డును రూ. 13లక్షలతో నిర్మించనున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు మాట్లాడుతూ గత 20 ఏళ్ళ నుంచి ఈ రోడ్డు అభివృద్ధికి నోచుకోకుండా ఉందని, పట్టణంలో ఇలాంటి ఎన్నో రోడ్ల చైర్‌పర్సన్ నాగలక్ష్మి, వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యుల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన రహదారులు అభివృద్ధి జరుగుతున్నాయన్నారు. రోడ్ల నిర్మాణానికి అవసరమైతే జనరల్ ఫండ్ కూడా మంజూరు చేస్తున్నారన్నారు. అనంతరం వైస్‌చైర్మన్ వీరాంజనేయులు, కౌన్సిలర్ కఠారి వాసు, వైసీపీ నాయకులు బత్తిన చిన్నాలను నేరెళ్ళ సుబ్రహ్మణ్యం, వేమూరి శ్రీనివాస్‌లు సన్మానించారు. కౌన్సిలర్లు కఠారి వాసు, దొంతు మాధవ్, వైసీపీ సీనియర్ నాయకులు గూడపాటి రాధాకృష్ణ, చిప్పాడ వెంకన్న, బత్తిన చిన్న, ఏఈ సంధ్య, బీజేపీ నాయకులు వేమూరి శ్రీనివాస్, దేవి మల్లిఖార్జునరావు, మిల్లు యజమాని నేరెళ్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



### గ్రామలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. చింతలపూడి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త కంభం విజయ రాజు.

చింతలపూడి ప్రభాతవార్త మార్చ్ 1:చింతలపూడి మండలం గాంధీనగర్ లో స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామ పర్యటన చేసి ప్రజల సమస్యల్ని తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తాం అని హామీ ఇచ్చిన చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం.విజయరాజు అదేవిధంగా సమ్మెట వారి గూడెం మారుతీ నగర్ బోయగూడెం ఆకస్మిక పర్యటన చేశారు ఈ కార్యక్రమంలో రాజేష్ నాయుడు గంధం చంటి పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



### వేల్పూరులో జగనన్న సురక్ష శిబిరం.



అత్తిలి – మార్చి 1( ప్రభాత వార్త ):తణుకు మండలం వేల్పూర్-2 గ్రామ సచివాలయం లో జగనన్న ఆరోగ్య సురక్ష 2.ఓ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న కుటుంబాలు వారికి ఆరోగ్య పరమైన వివిధ రకాల పరీక్షలు, చికిత్సలు చేశారు.దీర్ఘ కాలిక వ్యాధులకు మెరుగైన చికిత్స కొరకు ఆరోగ్య శ్రీ హాస్పటల్ లకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ విశ్వనాధం కృష్ణవేణి , గ్రామ పార్టీ అధ్యక్షులు నున్న దుర్గ ప్రసాద్ , గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు రెడ్డి సత్యనారాయణ ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు. ఇంచార్జ్ ఎంపిడిఓ పి.అలివేలు, డా.కె కీర్తి , డా. డి. రమేష్ గారు (కంటి వైద్య నిపుణులు), డా. యెన్నిగల సైహిత, డా కె.సాయి భవాని , పంచాయతీ కార్యదర్శులు .పి శ్రీనివాస్ మెడికల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారధులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. క్యాంపు 330 మంది రొగులు హాజరయ్యారు. గర్భిణి స్త్రీలు, బాలింతలు 6 గురి కి,కంటి పరీక్షలు 28 మందికి పలువురికి వివిధ పరీక్షలు చేశారు.

## తూర్పు తాళ్లలో అగ్ని ప్రమాదం
### బాధితులను ఆదుకుంటాం.. ముదునూరి





నర్సాపురం రూరల్. ప్రభాతవార్త :బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం ఆ ధైర్య పడవద్దు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు నరసాపురం మండలం తూర్పు తాళ్ల గ్రామం సైపు వారి మెరక లో శుక్రవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు తాటి యాకుల ఇల్లు పూర్తిగా దగ్ధమై నది ఒకే ఇంటిలో ఉంటున్న రెండు కుటుంబాలు వారు ఆకుల సత్యనారాయణ, కొండేటి లక్ష్మి, ఇంటిలోని సామగ్రి అంతా కాలిపోయి నిరాశలయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటాం అధైర్య పడవద్దు అని బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా పక్కా గృహంలో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు ప్రభుత్వం తరఫున ఇవ్వవలసినవి వెంటనే అందేలా చూడాలని రెవిన్యూ శాఖ అధికారులును ఆయన ఆదేశించారు. తక్షణ సాయం కింద ఒక్కో కుటుంబానికి 25, కేజీల బియ్యం నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ,వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, మండల వై యస్సా అర్ సి పి అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, మైలా బత్తుల శ్రీను, చామకూరి నాగేశ్వరరావు, అడ్డాల నరసింహారావు, పులపర్తి సూర్యనారాయణ, తంగేళ్ళ వెంకట్రావు, బండారు ఇస్సాకు, సైపు అబ్బులు, ఆర్ ఐ కడలి యశోద, విఆర్ఓ లక్కు స్వామి తదితరులు ఉన్నారు.

### పదో తరగతి పరీక్షల పరిశీలించిన ఎంఈఓ



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం పెదనిండ్రకొలను జవహర్లాల్ నెహ్రూ హై స్కూల్నందు పిర్ర ప బ్లిక్ పరీక్షలను పరిశీలించిన లించిన నిడమర్రు ఎంఈఓ. కె. రాంబాబు ఆయన మాట్లాడుతూ ఇండ్ల పబ్లిక్ పరీక్షలు కు చూసి రాతలు స్లిప్పులు లాంటివి జాగ్రత్తగా పరీక్షలు రాయాలని హై స్కూలుకు పేరు తేవాలని 100% మార్కులు తెచ్చుకొని గ్రామానికి హై స్కూల్ కి మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గౌరవ నిలపాలనిఎం. ఇ. ఓ అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం. జాకబ్ రాజ్ గోపాలకృష్ణ. జి సతీష్ ఉన్నారు

## ఆలయాలతో ఆధ్యాత్మిక శోభ
### - సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కర్





తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 29: ప్రభాతవార్త : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఆలయాల పునర్నిర్మాణం, నూతన ఆలయాల నిర్మాణానికి విరివిగా నిధులు ఇవ్వడంతో నియోజకవర్గం అంతా ఆలయాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుందని దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని ఉమ్మడి శ్రేయో నిధి (సిజిఎఫ్) కమిటీ మెంబర్ కర్రి భాస్కర్ రావు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం మాధవరం గ్రామంలో 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న శ్రీ కంచి కామాక్షి అమ్మ వారి నూతన ఆలయం నిర్మాణానికి గురువారం శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మంత్రి కొట్టు హయాంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆలయాల పునర్నిర్మాణం, కొత్త ఆలయాలు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. సిజి ఎఫ్ నిధులు, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో కొన్ని వందల కోట్ల రూపాయలు వెచ్చించి వేల సంఖ్యలో ఆలయాలు నిర్మాణం చేపట్టిన ఘనత వైకాపా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హిందూ ధర్మ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ద్వారా కొన్ని వేల ఆలయాల నిర్మాణానికి వందల కోట్ల రూపాయలు వెచ్చించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రధాన ఆలయాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్మ ప్రచార కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇందులో భాగంగానే తాడేపల్లిగూడెంలో సుమారు రెండు నెలలపాటు జరిగేలా ధర్మ ప్రచార మహోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టు విశాల్, నవాబుపాలెం సొసైటీ చైర్మన్ జడ్డు హరిబాబు, తాడేపల్లిగూడెం మండలం వైస్ ఎంపీపీ సూర్పని రామకృష్ణ, ఇంకా మాధవరం గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా భూమి పూజ నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఇదిలా ఉండగా తాడేపల్లిగూడెం పట్టణంలోని 32వ వార్డు కడకట్లలో జరుగుతున్న శ్రీ కోదండరామచంద్రస్వామి వారి దేవస్థానం ఆలయ శిఖర పునః ప్రతిష్టాపన ఉత్సవ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవంలో సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, కొట్టు విశాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఆలయంలో గురువారం పూర్ణాహుతి హోమం, సహస్ర కలశాభిషేకం, అన్న సమారాధన, శాంతి కళ్యాణం కార్యక్రమాలు నిర్వహించారు.

### ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణి



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండ కేంద్రంలో ఎంపీడీవో. జి శివరామకృష్ణయ్య ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శి టి నరసింహస్వామి. ఈ ఓ ఆర్ డి చంద్రశేఖర్ అధ్యక్షతన గ్రామములో ఇంటింటికి ఆరోగ్య శ్రీ కార్డులనుఇంటింటికి వీ. కే. వై సి ఇంటింటికి తిరిగి అందజేశారు కార్యదర్శి మాట్లాడుతూ మనిషికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని కుటుంబంలో ఎంత మంది ఉన్నా ఐదు లక్షల చొప్పున ఆరోగ్య శ్రీ వైద్యం చేయించుకోవచ్చు అని అన్నారు వాలంటరీలు సచివాలయం సిబ్బంది ఇంటింటికి ఆరోగ్యశ్రీ కార్డులను వీకేవైసీ చేయించారు కార్డులను అందజేశారు

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును రద్దు చేస్తూ తీసుకువచ్చిన 1214 మెమోను వెంటనే రద్దు చేయాలి

నిడదవోలు మార్చి 1 (ప్రభాతవార్త): అనేక సంవత్సరాలు భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న."భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును రద్దు చేస్తూ వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 1214మెమోను వెంటనే రద్దు చేయాలని. భవన నిర్మాణ కార్మికుల పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు జువ్వల రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . నిడదవోలు నియోజక వర్గం స్థాయిలో భవన నిర్మాణ కార్మికులు నిడదవోలు మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు నిమ్మన శ్రీనివాస రావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పెద్దలు రాష్ట్రంలో నవరత్న పథకాలు అమలవుతున్నాయి భవన నిర్మాణ కార్మికుల కు ప్రత్యేకంగా పథకాలు అవసరం లేదని మాట్లాడడం అవివేకమని అన్నారు. నిడదవోలు తాపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కారింకి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్బారావు వివిధ సంఘాల నాయకులు పెండెం చినబాబు ప్రసాద్ గెడ్డం కుమార్ నానీ. నరసింహా రావు దానమాల రాజు నాగేశ్వర రావు తది తరులు పాల్గొన్నారు.



**ఐఎఫ్టియు ఆధ్వర్యంలో**

నిడదవోలులోభవన నిర్మాణ కార్మికులకు చెల్లించాల్సిన ఆర్థిక పరిహారాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలోని అభ్యుదయ పెయింటర్స్ అండ్ ఆర్టిస్టు యూనియన్ కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఏమని గ్రీష్మ కుమార్ సురేష్ కుమార్ అధ్యక్షులు నూతంగి రమేష్ ఎల్లమిల్లి ప్రసన్న గుంటు సూరిబాబు వేదాల ప్రసన్న వై ప్రసన్న రాజు నాగేంద్ర జగదీష్ వెలగాడ రాజ్ పాల్ బీజా అన్నవరం రాము తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో పవర్ ఫుల్ గా ఎదగాలి! ట్రాఫిక్ పోలీస్ ఎస్ఐ నాగలక్ష్మి!

కాళ్ళ మార్చి 1 ప్రభాతవార్త : ప్రతి విద్యార్థిని పవర్ ఫుల్ మహిళగా తయారు కావాలని అప్పుడే తమను తాము రక్షించుకొని సమాజానికి ఒక ఆదర్శ మహిళగా ఎదగగలరని భీమవరం ట్రాఫిక్ పోలీస్ ఎస్ఐ వై నాగలక్ష్మి విద్యార్థినులను కోరారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కాళ్ల మండలం కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ అనే అంశంపై మూడు రోజులు పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి భువనేశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశలో తల్లితండ్రులు, గురువు, దైవం క్రమశిక్షణ ఉన్నత ఆశయాలతో ఉన్నత స్థానానికి అధిరోహించాలని కోరారు. మంచి ఆలోచనలతో విద్య అందుకోవాలని ఆమె సూచించారు. చెడు గురించి వినటం, చెడు అలవాట్లు వంటి వాటికి దూరంగా ఉండాలని ఆమె విద్యార్థులను కోరారు.. సమాజంలో మోసపు మాటలతో విద్యార్థులను ఏ విధంగా దుర్మార్గులు మోసం చేస్తున్నారో ఆమె విద్యార్థులకు ఉదాహరణలతో వివరించి అటువంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ నేడు ప్రపంచంలో అన్ని రంగాల్లో మహిళలు విజయాలు సాధిస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులను కూడా ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి భువనేశ్వరి విద్యార్థుల నిర్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు గత మూడు రోజులుగా విద్యార్థులకు కరాటే, సెల్ఫ్ డిఫెన్స్ వంటి అంశాలపై శిక్షణ అందించటం వల్ల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని పలు అధ్యాపకులు పేర్కొన్నారు.

## మార్చి 10న గుంటూరులో జరిగే సావిత్రిబాయి పూలే వర్ధంతి సభను జయప్రదం చేయండి.

నిడదవోలు మార్చి 1 (ప్రభాతవార్త) : గుంటూరులో మార్చి 10వ తేదీన కొరటాల సత్యనారాయణ భవనంలో జరిగే సావిత్రిబాయి పూలే 127 వర్ధంతి సభను జయప్రదం చేయాలని కుల నిర్మూలన పోరాట సమితి ఉమ్మడి జిల్లాల కార్యదర్శి గడ్డం రవీంద్రబాబు కోరారు నిడదవోలు మండలం సమిస్యల గూడెంలో ఈరోజు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దిద్దే ఏసు భూ కృష్ణంరాజు సతీష్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే టిడిపి జనసేన కలయిక : టిడిపి నేత బడేటి ప్రచారం

ప్రభాతవార్త–ఏలూరు : వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే టిడిపి–జనసేన పార్టీలు చేతులు కలిసాయన్న వాస్తవాన్ని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారని, రానున్న ఎన్నికల్లో సీఎం జగన్, వైసిపిని తరిమికొట్టేందుకు అన్నివర్గాలు సమాయత్తం అవుతున్నాయని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి – జనసేన ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు 21వ డివిజన్ శాంతి నగర్ 2వ రోడ్డులో శుక్రవారం ప్రజా సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇల్లు, అపార్ట్మెంట్కు వెళ్ళిన బడేటి చంటి గడిచిన ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వం చేసిన అరాచకాలు, ప్రజలను మోసగించిన విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల భవిష్యత్తు కోసం టిడిపి – జనసేన చేయి కలపడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పొత్తుతో సీఎం జగన్కు కంటిమీద కునుకు



కరువైందని, అందుకే ఏం చేయాలో తెలియని ఉన్మాదస్థితిలో ఆయన వ్యాఖ్యాలున్నాయని పేర్కొన్నారు. చివరకు దేశం కోసం పోరాడే క్రీడాకారులను కూడా వదలడం లేదని, వారిని కూడా రాష్ట్రం నుంచి తరిమేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. వైసిపి అరాచకాలు తారాస్థాయికి చేరుకోవడంతో ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, ఆ పార్టీకి ఇంటికి పంపుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి – జనసేన కూటమికి అద్భుత విజయాన్ని చేకూర్చిపెట్టి చరిత్రను తిరగరాసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రస్తుత పరిస్థితిని చూస్తే వైసిపికి డిపాజిట్లు కూడా దక్కని పరిస్థితి ఉ ందని బడేటి చంటి వ్యాఖ్యానించారు. మరోవైపు ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అప్పుడే ప్రజాస్వామ్యాన్ని కాపాడగలుగుతామని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ అర్ఎన్ఆర్ నాగేశ్వరావు, డివిజన్ ఇంచార్జ్ అట్లూరి రామక్రిష్ణ, కేటినేడి భాస్కరావు, కరల కిషోర్, వై హెచ్ ఎస్.శ్రీనివాస్, వంకినేని బాబురావు, చిట్టూరి శ్రీనివాస్, ఆలూరి రమేష్, మలినేని బెనర్జీ, విరమాచినేని పూర్ణచంద్ర, గారిమెల్లా సాంబశివరావు మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాల పోస్టర్ను ఆవిష్కరించిన చింతలపూడి నియోజకవర్గ టిడిపి పార్టీ అభ్యర్థి సొంగా రోషన్ కుమార్

చింతలపూడి మార్చి 1 (ప్రభాతవార్త) : టీడిపి కార్యాలయంలో సూపర్ 6పథకాల పోస్టర్ ను టీడిపి జనాసేన పార్టీ ల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ అవిష్కరించారు.అనంతరం లిసొంగా రోషన్ మీడియాతో మాట్లాడుతూలి చంద్రబాబు గారు, పవన్ కళ్యాణ్ గారు ప్రవేశపెట్టిన నిరుద్యోగులకు 3000 భృతి, స్కూల్ కి వెళ్లే ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది విద్యార్థులకు ఏడాదికి 15000, ప్రతి రైతుకు ఏటా 20 వేల ఆర్థిక సహాయం, ప్రతి ఇంటికి ఉ చితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు 1500,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే బృహత్తర కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి సూపర్ సిక్స్ పథకాల కిట్ ను బూత్ ఇంచార్జ్ లకు,క్లస్టర్ కన్వీనర్లకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల



అధ్యక్షులు మాటూరి వెంకట్రామయ్య,లింగపాలెం మండల అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు, నగర పంచాయతీ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు,చింతలపూడి టౌన్ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం, మండల ప్రధాన కార్యదర్శి కోంద్రు దేవా, ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఈనెల మూడవ తేదీ నుండి 5వ తేదీ వరకు పల్స్ పోలియో

లింగపాలెం ప్రభాతవార్త మార్చ్ 1: లింగపాలెం ప్రథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఈ నెల 3 వ తేదీ నుండి 5 వ తేదీ వరకు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని గురించి ప్రజలకు అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం పి హెచ్ ఓ అప్పారావు, మాట్లాడుతూ మన దేశంలో పోలియో నిర్మూలించినప్పటికి మరలా తిరిగి పోలియోవ్యాధి వ్యాపించకుండా ముందస్తుగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గరనుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని, అందుకు ప్రజలంతా తమ వంతు సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నయనీ, హెల్త్




అసిస్టెంట్ లు,ఆయా శాఖల వైద్య,ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడీ, అశా కార్యకర్తలు,వాలంటీర్ లు, పాల్గొన్నారు.

## వాలంటీర్ల పనితీరు భేష్



పెనుమంట్ర, మార్చి–01, ప్రభాతవార్త: ఆచంట నియోజకవర్గ వాలంటీర్ల కన్వీనర్ కర్రి అనురాధ జోగిరెడ్డి మార్టేరు,వెలగలేరు, నెగ్గిపూడి సచివాలయ వాలంటీర్లతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల వైసీపీ పాలనలో వాలంటీర్స్ వారియర్స్ పనిచేసారని కితాభిచ్చారు. వైకాపా ప్రభుత్వ పథకాలు అందచేస్తూ, ప్రజలకు మరింత చేరువయ్యారని చెప్పారు. వాలంటీర్ వ్యవస్థ వల్ల ప్రభుత్వ పాలన ప్రజలకు మరింత చేరువైందని అన్నారు. వాలంటీర్లు మరింత బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, స్థానిక వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న విలేకరి

జీలుగుమిల్లి, మార్చి–01, ప్రభాతవార్త: రహదారిపై దొరికిన చరవాణిని సంబంధిత వ్యక్తికి అందజేసి ఓ జర్నలిస్ట్ మానవత్వాన్ని చాటుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. జీలుగుమిల్లి కి చెందిన విలేకరి బొంతు రామకృష్ణ కి బుధవారం సాయంత్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం జగన్నాధపురం అటవీ ప్రాంతం లో ఉన్నా రహదారిపై రామకృష్ణకు చరవాణి దొరికింది. చరవాణిని పోగొట్టుకున్న దమ్మపేట మండలం చిన్న గొల్లగూడెం గ్రామానికి చెందిన చిన్ని వెంకటేశ్వర కు చెందినదిగా గుర్తించి చరవాణిని శుక్రవారం జీలుగుమిల్లికి వచ్చిన అతనికి



అందజేశారు. ఇందుకు చిన్ని వెంకటేశ్వరరావు రామకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి : కమిషనర్ కు వినతి

ప్రభాతవార్త–ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందం మేరకు కార్మిక సంఘాలకు ప్రభుత్వం ఇచ్చిన జీవోలను తక్షణం అమలు చేయాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం భజంత్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ డిసెంబర్, జనవరి మాసాలలో మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం చర్చలు జరిపి 2 జీవోలు విడుదల చేసిందన్నారు. 17 రోజుల సమ్మె కాలానికి జీతం ఇవ్వాలని, శానిటేషన్ వర్కర్లకు సంక్రాంతి పండుగకు ప్రభుత్వం ప్రకటించిన రూ.1000 చొప్పున ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అపరిష్కృతంగా ఉన్న హెల్త్ అలవెన్సులు, విలీనమైన 7 పంచాయతీ సిబ్బంది జీతాలు, శానిటేషన్ వర్కర్లకు మార్చిలో చెల్లిస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఏలూరు నగర పాలక సంస్థలో శానిటేషన్ సంస్థలో



పనిచేస్తున్న వర్కర్లకి రూ.15 వేల జీతం ఉన్న కారణంగా ప్రభుత్వ పథకాలు, వారి కుటుంబ పెన్షన్లు అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి శానిటేషన్ వర్కర్లకు కూడా ప్రభుత్వ పథకాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సిబ్బందికి పనిముట్లు అంద చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.శివకుమార్, దొడ్డి గర్ల నాగబాబు, కిలారి వెంకన్న బాబు, బట్టు కృష్ణ, పేడారి వంశి, సొలోమోన్ రాజు, డి రవీంద్ర, కారే మరియ దాస్, బట్టు మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం రాష్ట్ర కమిటీ. పిలుపుమేరకు. నిడమర్రు మండలం. భవన నిర్మాణ కార్మికులు. తాసిల్దార్ కార్యాలయం వద్ద. రిలే నిరాహార నిరసన దీక్షలు. చేపట్టారు. చిలిమిల్లి రాంబాబు అధ్యక్షతన దీక్షల్ని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి. నారపల్లి రమణారావు ప్రారంభించారు. రమణారావు మాట్లాడుతూ. రాష్ట్రంలో 20 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని కార్మికులు పోరాడి సాధించుకున్న కేంద్రసంక్షేమ బోర్డును. రాష్ట్ర వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన. ఐదేళ్ల కాలంలోనూ. భవన నిర్మాణ కార్మికులకు ఏ ఒక్క పథకం అమలు జరగకుండా. రాష్ట్ర ప్రభుత్వం. అధికారులకు ఇచ్చిన 12 14 మెమోను. రద్దు చేయాలని. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను. నిర్మాణ కార్మికులు కుటుంబాలకు మాత్రమే ఖర్చు పెట్టాలని. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికి. ఈ తీర్పున అమలు చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వం. అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వ చట్ట విరుద్ధంగా 1250 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారిన దారి మళ్లించిందని ఆ మళ్లించిన నిధులను సంక్షేమ బోర్డుకి జమ చేసి. ప్రభుత్వ ఆపేసిన సంక్షేమ బోర్డును పునర్ధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వం. చంద్రన్న బీమా పేరుతో నిధులు మళ్ళిస్తే కార్మికుల ఆగ్ర హానికి గురి అయి అధికారాన్ని. కోల్పోయిందని. మీ ప్రభుత్వానికి కూడా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. కార్మికుల నష్టం కలిగించే ఏ ప్రభుత్వాలు. నిలబడలేదని. ఈ ప్రభుత్వ దానం మార్చుకొని భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కరించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. దీక్షలో అనంతరం. డిప్యూటీ తాసిల్దార్. శేఖర్ బాబుకు. సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో.దూషణ పూడి పాండు. కంచవరప్రసాదు. కానూరు శ్రీను. రోకలిఎసురెడ్డి కమిలి నాని. పెరికిల శ్రీను.కోన శ్రీనివాసరావు. కానూరు రాజు. తదితరులు పాల్గొన్న. మాట్లాడారు

## గుమ్మంపాడు లో జగనన్న ఆరోగ్య సురక్ష

అత్తిలి – మార్చి1( ప్రభాత వార్త ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2 వ విడత ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుమ్మంపాడు సర్పంచ్ వేగేశ్న ధన సత్యనారాయణరాజు అన్నారు . గ్రామంలో నిర్వహించిన కార్యక్రమములో సర్పంచ్ వేగేశ్న శిబిరాన్నిప్రారంభించారు. .జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందచేశారు. కార్యక్రమములో అత్తిలి పిహెచ్సి వైద్యులు కె. నాగరాజు , డాక్టర్ రియాజ్ , ఎస్ . రామిరెడ్డి ,పి మురళి , పి . అమ్మాజీ , వెంకటరాజు, జేఎస్ గనిరాజు , సుభద్ర పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో సాధారణ పరీక్షలు 394, కంటి వైద్య సేవలు 18మంది కి అందిం

## సమస్యలపై పోరాటం తప్పదు

నర్సాపురం. ప్రభాతవార్త : నర్సాపురం తెలుగుదేశం పార్టీ నిరసనతో స్పందించిన అధికారులు ఈనెల 17వ తారీఖున నర్సాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పోతూరి రామరాజు ఆధ్వర్యంలో సమస్యలపై పోరాటంలో భాగంగా 17వ తారీఖున మొగల్తూరు మండలం నర్సాపురం మొగల్తూరు ప్రధాన పంట కాలువ తోట్ల సమస్యపై పోరాటం చేయగా ఈరోజుకి స్పందించిన అధికారులు ఇటువంటి సమస్యలు నరసాపురం నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ తరపున పోరాటం చేస్తూనే ఉ ంటాం నర్సాపురం నియోజకవర్గం లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉ ంది ఇలా ప్రతి సమస్యపై తెలుగుదేశం పార్టీ పోరాడుతూనే ఉంటుంది ఇకనైనా వైఎస్ఆర్సిపి పార్టీస్పందించకపోతే తగిన మూల్యం



చెల్లించాల్సి వస్తుంది అని నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పొత్తూరి రామరాజు అన్నారు

## జంగారెడ్డిగూడెంలో 3న హిందూ సంఘం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఏర్పడి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జంగారెడ్డిగూడెం ఆర్ఎస్ఎస్ ఖండ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేది సాయంత్రం 4.30 గంటలకు త్రివేణి ప్రసాద్ కాలేజీ వద్ద కార్యక్రమం నిర్వహించనున్నామని జిల్లా ఆర్ఎస్ఎస్ సంఘ్ చాలక్ గడ్డమణుగు సత్యనారాయణ (దత్తుడు) తెలిపారు. ముఖ్య అతిథిగా జంగారెడ్డిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు, ప్రధాన వక్తగా ఆర్ఎస్ఎస్ విభాగ కార్యవాహ రావూరి రామారావు (విజయవాడ) విచ్చేస్తారని ప్రచార ప్రముఖ్ వేదుల జనార్ధనరావు తెలిపారు. విస్తారక్ పాలంగి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పులను ఎత్తి చూపితే మీడియా పై దాడులా –మాధవనాయుడు

నర్సాపురం. ప్రభాతవార్త: తప్పులను ఎత్తి చూపితే మీడియా పై దాడులు చేస్తారా అని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో పాత్రికేయ మిత్రులపై, మీడియా కార్యాలయాలపై వైసిపి శ్రేణులు చేస్తున్న దాడిని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ మీడియా పై మూకలు చేస్తున్న దాడులు హేయమైన చర్య అని అన్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని నిర్భయంగా నిలదీస్తున్న పత్రికలను చూస్తుంటే జగన్ అండ్ కో కు వణుకు పుడుతోందని ఈ చర్యల బట్టే అర్థమవుతోందని ఆన్నారు. వైసిపి ప్రభుత్వం ఆరంభం నుండి మీడియా గొంతు నొక్కెందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆన్నారు. ప్రజాస్వామ్యం లో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని ఆన్నారు. ప్రజలకు అన్ని విషయాలను అందించే బాధ్యత మీడియాకు ఉందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే హక్కు ప్రధాన పాత్ర పాత్రికేయులదేనని అన్నారు. పత్రిక స్వేచ్ఛను హరించేందుకు వైసిపి శ్రేణులు కుట్ర పన్నుతున్నారని ఆన్నారు. రాష్ట్రంలో పాత్రికేయ మిత్రులపై, మీడియా కార్యాలయాలపై వైసిపి శ్రేణులు చేస్తున్న దాడిని ఖండిస్తూ ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెంపాటి సత్యనారాయణ రాజు, కొండేటి శ్రీను, చాగంటి సురేష్, చాగంటి నరేంద్ర, కాజ హేమ, మోసుగంటి శేఖర్ బాబు, చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ రజిత వస్త్రానికి వెండి వితరణ

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం శ్రీనూకాలమ్మ వారి రజిత వస్త్రానికి మంత్రపూడి ఈశ్వర్ – లక్ష్మీ దంపతులు 10 తులాల వెండి, కాసుబోయిన శ్రీనివాసరావు, మౌనిక (బెంగళూరు) దంపతులు పది తులాల వెండిని శుక్రవారం సమర్పించారని ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ తెలిపారు. ఆలయంలో అమ్మవారికి విశేష పూజలను ప్రధానార్చకులు మనోజ్ శర్మ నిర్వహించారు.

## వార్డెన్ సస్పెండ్ ఏపీడబ్ల్యూవో, హెచ్ఎం పై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలు

జీలుగుమిల్లి, మార్చి–01, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి గిరిజన ఆశ్రమ బాలుర వసతి గృహంలో ఫిబ్రవరి 12వ తేదీ 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన విధితమే, ఈ సంఘటనపై విచారణ చేసి వసతి గృహం డిప్యూటీ వార్డెన్ కే నవీన్ కుమార్ ను సస్పెండ్ చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూర్య తేజ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అంతే కాకుండా విధి నిర్వహణలో అలసత్వం వహించిన సహాయ గిరిజన సంక్షేమ అధికారి అధికారి కృష్ణమోహన్ పై చర్యలు నిమిత్తం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులకు విజయవాడ వారికి సిఫార్సు చేసినట్లు వెల్లడించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రాజు పై అభియోగాలు మోపుతూ షోకాజ్ నోటీసు అందించి విచారణకు ఓ అధికారిని నియమించడం జరిగిందని విచారణ అనంతరం చర్యలు తీసుకోన్నట్లు పేర్కొన్నారు. అలాగే వసతి గృహానికి కూరగాయలు నాణ్యత పై సరఫరా చేసే టెండర్ దారుడు కు నోటీసులు ఇచ్చినట్లు ఐటీడీఏ పీవో సూర్య తేజ తెలిపారు.

**తూర్పు తాళ్ళు లో జరిగిన అగ్ని ప్రమాద బాధితులు ను పరామ ర్శించిన మాధవ్ నాయుడు.**



## జట్లపాలెంలో వాలంటీర్లకు సత్కారం

తాడేపల్లిగూడెం, మార్చి 01: ప్రభాతవార్త : పెంటపాడు మండలం జట్లపాలెం గ్రామ సచివాలయంలో శుక్రవారం పెంటపాడు మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కట్టుబోయిన కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ వాలంటీర్లను సన్మానించారు. వాలంటీర్లు సేవలను గుర్తిస్తూ వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులతో సత్కరిస్తున్నారు. ఈ సందర్భంగా జట్లపాలెం గ్రామంలో పనిచేస్తున్న 18 మంది వాలంటీర్లు సేవా మిత్ర అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డు క్రింద ప్రభుత్వం నుంచి 15 వేల రూపాయలు నగదు ప్రోత్సాహకంతో పాటు సర్టిఫికెట్, మెడల్ అందుకున్నారు. ఈ అందర్నీ శుక్రవారం గ్రామ సచివాలయంలో కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వాలంటీర్లు వారధులు లాంటి వారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీరు, సచివాలయం వ్యవస్థలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అనేక రాష్ట్రాల్లో ఈ విధానాలు ప్రవేశపెట్టేందుకు ఆయా ప్రభుత్వాలు ప్రయత్నించడం మనందరికీ గర్వకారణమన్నారు. రాష్ట్రంలో మళ్లీ వైకాపా ప్రభుత్వం ఏర్పడితేనే వాలంటరీ వ్యవస్థ కొనసాగుతుందని, ఈ విషయాన్ని ప్రజలకు కూడా అవగాహన కలిగించాలని ఆయన కోరారు. వాలంటీర్ ఉంటేనే ఇంటింటికి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రతినెలా ఒకటో తేదీనే తెల్లవారకుండానే తలుపు తట్టి మరీ పెన్షన్లు అందజేస్తారని కృష్ణ ప్రసాద్ వివరించారు. వాలంటీరు, సచివాలయం వ్యవస్థల ద్వారా ప్రజల చెంతకే ప్రభుత్వం వెళ్ళింది అన్నారు. సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ వైకాపా ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. మంచి గురించి ఇంటింటికి వెళ్లి చెప్పవలసిన అవసరం ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఖండవల్లి మణిరాజు, ఉప సర్పంచ్ చెరుకు సూర్యనారాయణ, ఎంపీటీసీ కట్టుబోయిన వెంకటలక్ష్మి,



మాజీ ఎంపీటీసీ గుమ్మల్ల రత్నరాజు, గున్నూరి గంగరాజు, మీసాల మోషేన్, పోకినాటి గంగరాజు, రావి దుర్గారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎస్. రామకృష్ణ, బి.భుజంగరావు, వీఆర్వో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాన్ని సాధించాలి : బీఎస్పీ నాయకుల పిలుపు



ప్రభాతవార్త–ఏలూరు : బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి కృషి చేసే బహుజన సమాజ్ పార్టీని సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని బీఎస్పీ నేత నేతల రమేష్ బాబు పిలుపునిచ్చారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన చైతన్య ప్రచార రథాన్ని ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించన అనంతరం ఆర్అండ్ బి రిటైర్డ్ డిఈఈ గరికిముక్కు వెంకటేశ్వరరావు జెండా ఊపి బహుజన చైతన్య ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా ఐక్యంగా ఏనుగు గుర్తుకే ఓటేసి బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న నేతల రమేష్ బాబు, బీఎస్పీ దెందులూరు అధ్యక్షులు కర్రే అంబేద్కర్, ఏలూరు నియోజకవర్గ అధ్యక్షుడు కలపాల రవి బీఎస్పీ నాయకులు అందుగల రతన్ కాంత్, గుదే రాంబాబు, మేడిశెట్టి గిరిబాబు, పోలిమెట్ల మోజస్, గొల్ల నరేష్, భూపతి అప్పారావు, ఎల్ఐసి రాజా, పుట్టి ప్రసాదరావు, పుట్టి వెంకటేశ్వరరావు, బయ్యారపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజుకు ఆహ్వానం



పోడూరు మార్చి–01 ప్రభాతవార్త: పోడూరు మండలం తూర్పు పాలెం క్యాంపు కార్యాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆచంట శ్రీ రామేశ్వర స్వామి వారి నూతన దేవస్థాన ధర్మకర్త మండలి మొదటి ఆహ్వాన పత్రికను ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజుకు అందించి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా శ్రీ రంగనాథరాజు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించాలని అన్నారు.

## ప్రార్ధన కూడికల్లో పాల్గొన్న గూడాల



పోడూరు,(పాలకొల్లు ) మార్చి–01, ప్రభాతవార్త :పాలకొల్లు అడబాల గార్డెన్స్ లో ప్రార్థన కూడికలలో వైకాపా పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీ హరిరావు, నరసాపురం వైకాపా పార్లమెంటరీ ఇంచార్జ్ గూడూరి ఉమాబాల పాల్గొని యేసుప్రభు యొక్క ఆశీస్సులు తీసుకొన్నారు. ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషక విలువలతో కూడిన మధ్యాహ్నభోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎం డి ఎం -ఎస్ ఎస్. జిల్లాకో-ఆర్డినేటర్ కె . కృష్ణారావు



భీమవరం టౌన్ మార్చి 1 ప్రభాతవార్త : ప్రభుత్వం నాణ్యమైన విద్య, మౌళిక వసతులతో పాటు, మధ్యాహ్న భోజనం మరియు పాఠశాల పారిశుద్ధ్యానికి అత్యం మత ప్రాధాన్యత ఇస్తుందని ఎం డి ఎం -ఎస్ ఎస్ జిల్లాకో-ఆర్డినేటర్ కె . కృష్ణారావు అన్నారు. భీమవరం మండలంలోని చిన అమిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, గుడ్లు, చిక్కీలు ,రాగి జావ పంపిణీ పరిశీలించడమేకాకుండా, విద్యార్థులకు వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేసారు. అనంతరం టాయిలెట్స్ పరిశీలించారు, రోజుకు నాలుగు దఫాలుగా టాయిలెట్లు శుభ్రం చేస్తున్నందుకు ఆయాలను అభినందించారు. మధ్యాహ్న భోజన పథక రికార్డు, అనీమియా (రక్తహీనత) టాబ్లెట్ల పంపిణీ, చిక్కీల నిల్వలు, మరియు ఆడపిల్లలకిచ్చే శానిటరీ నాప్కిన్ల పంపిణీని పరిశీలించారు. భోజనం చేసే వారి సంఖ్య 45%నుండి 88 %, వరకు పెంచినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయుల ను అభినందించారు. అనంతరం పాఠశాల బాలికల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశములో రక్తహీనత నివారణకు తీసుకోవాల్సినచార్యలు, బాలికా విద్య ఆవశ్యకత, నేటి సమాజంలో బాలికలు ఎదుర్కొనే సమస్యల పట్ల అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి అనురాధ,పి కె డి రాజ్యలక్ష్మి సి .ప్రసాదరావు, పి. సునీత, రవిరాజు తదితర ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## - ఎండిఓ మంగా కుమారి



చాట్రాయి, మార్చి 1 , ప్రభాతవార్త: పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరం కంకణం కట్టుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి మంగా కుమారి చెప్పారు. మార్చి మూడవ తేదీన పోలియో చుక్కల కార్యక్రమం ఉన్నందున గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించగా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో ఇప్పటికే పోలియో మహమ్మారిని చాలావరకు తరిమి కొట్టామని ఆమె చెప్పారు. అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేందుకు చక్కని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. మండల వైద్యాధికారి ఎ.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో పోలియో నిర్మూలన జరిగిందని ఇతర దేశాల్లో ఇంకా పోలియోతో బాధపడుతున్నారని చెప్పారు.అందువల్ల అందరూ బాధ్యతతో పనిచేసి అందరికీ పోలియో మందు అదేవిధంగా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మండలంలో 32 కేంద్రాలను ఏర్పాటు చేసి అందరికీ పోలియో చుక్కలు అదే విధంగా చర్యలు తీసుకుంటున్నామని దీనిలో ప్రజలు స్వచ్ఛంద సంస్థల సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మచారి, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వ విముక్తి ఆంధ్రప్రదేశ్ లక్ష్యం



ఆకివీడు. మార్చి 1 .ప్రభాతవార్త . వైసిపి ప్రభుత్వం విముక్తి ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన పార్టీలు ముందుకు సాగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ జుత్తిగ నాగరాజు అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో రామరాజు, నాగరాజు సంయుక్త అధ్యక్షతన విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రామరాజు, మాట్లాడుతూ వైసిపి పార్టీని తుంగలో తొక్కాలన్నారు. వైసిపి విముక్తి ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్నాయన్నారు. ఉండి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేయటానికి ఒకరిని ఒకరు సహకరించుకొని ముందుకు సాగుతామన్నారు. ఉండి కంచుకోటలో 50వేల మెజార్టీతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెం పత్తిపాడు లో జరిగిన జండా సభను అడ్డుకోవటానికి ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన నాలుగు లక్షల నుండి ఐదు లక్షలు జనం తరలి వచ్చారన్నారు. సభ విజయవంతమైందని తెలిపారు. జనసేన ఇన్చార్జి నాగరాజు మాట్లాడుతూ రెండు పార్టీల కలయికతో రాష్ట్రంలో అధికారం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు రత్నం ఆకివీడు టిడిపి అధ్యక్షులు మోటిపల్లి వరప్రసాద్ జనసేన పార్టీ అధ్యక్షులు అల్లాడి బాలాజీ టౌన్ అధ్యక్షులు పిల్ల నరసింహ జిల్లా ప్రధాన కార్యదర్శి గవరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 6 నుంచి పొగాకు వేలం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఎన్ఎల్ఎస్లోని ఐదు కేంద్రాల్లో ఈ నెల 6వ తేది నుంచి పొగాకు వేలం ప్రారంభించనున్నట్లు రాజమహేంద్రవరం టుబాకో బోర్డు రీజనల్ మేనేజర్ ఆదిశేషయ్య శుక్రవారం తెలిపారు. బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్, ఈడీ శ్రీధర్బాబు తదితరులు ఐటీఏ, బోర్డు సభ్యులు, అధికారులు రైతులతో శుక్రవారం ఆన్లైన్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత ఈ నెల 14 నుంచి వేలం ప్రారంభమవుతుందని ప్రకటించారు. పరిపాలన కారానాలతో 6వ తేది నుంచే ఎన్ఎల్ఎస్లోని జంగారెడ్డిగూడెం 1, 2, కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి వేలం కేంద్రాల్లో పొగాకు వేలం ప్రారంభం కానుందని, రైతులు తమ పొగాకు బేళ్ళను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

## ఈ నెల 03వ తేదీన పోలియో మోతదు

పోడూరు మార్చి–01 ప్రభాతవార్త :ఈ నెల మూడో తేదీన పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్య ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఐదేళ్ల వయసు వరకు ప్రతి చిన్నారికి ప్రతిసారి పోలియో మోతాదు ఇవ్వాలని అధికారులు తెలిపారు.

## ఎంఎస్ఎంఈ సర్వేకు సహకరించాలి



భీమవరం మార్చి 1 ప్రభాతవార్త : ప్రపంచ బ్యాంక్ వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ర్యాంప్ స్కీమ్ ద్వారా రాష్ట్రంలోనూ ఎంఎస్ఎంఈ ఏకీకృత పోర్టల్ ప్రారంభించడం జరిగిందని, ర్యాంప్లోని ఒక అంశమైన ఎంఎస్ఎంఈ ఫార్మలైజేషన్లో భాగంగా ప్రభుత్వం పరిశ్రమల శాఖకు సర్వే నిర్వహిస్తోందని, ఎంఎస్ఎంఈ సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం భీమవరం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఏపీ ఎంఎస్ఎంఈ వన్ బ్యానర్ ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ సర్వే ద్వారా తయారీ, సేవ మరియు వాణిజ్యరంగంలోని అన్ని ఎంఎస్ఎంఈలను సర్వే చేసి వాటిని డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లోకి తీసుకువచ్చి ఏపీ ఎంఎస్ఎంఈ.వన్ పోర్టల్ కు అనుసంధించడం ద్వారా ఎంఎస్ఎంఈల డేటా బేస్ ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని అన్ని డేటా బేస్ లను అభివృద్ధి చేయడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి సులువుగా ఉంటుందన్నారు. రానున్న నాలుగేళ్లలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంఖ్యను రెట్టింపు చేయడంతోపాటు వ్యాపారాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైజింగ్ అండ్ యాక్సలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ (ర్యాంప్) పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఉన్న ఎంఎస్ఎంఈల వివరాలను సేకరించడానికి ప్రత్యేక సర్వేను నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యు.మంగపతి రావు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## మావుళ్ళమ్మకు 20గ్రాముల బంగారు నల్లపూసలు విరాళం



భీమవరం టౌన్ మార్చి 1 ప్రభాతవార్త : భీమవరం పట్టణ సర్వ శక్తి సిరి ప్రదాయని మావుళ్ళమ్మ అమ్మవారికి హైదరాబాద్ కి చెందిన ఇందుకూరి సోమరాజు విజయకుమారి దంపతులు 20 గ్రాముల బంగారు నల్లపూసల దండ. , అమ్మవారి అలంకరణకుపట్టుచీరఅందచేసారు.వీరికి ఆలయ అర్చకులు పూజలు నిర్వహించినారు. ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రంఅమ్మవారి ఫోటో ప్రసాదాలు అందచేసారు.

## 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



మండవల్లి మార్చి 1 (ప్రభాతవార్త) ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలమైన ఓటు హక్కును 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని మండవల్లి సర్పంచ్ మెండా ఝాన్సీ సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన మండవల్లి సచివాలయ పరిధిలో సర్పంచ్ మెండ ఝాన్సీ సురేష్ బాబు అధ్యక్షతన 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రసాద్, సెక్రటరీ శ్రీనివాస్, విఆర్ఓ కమల్, బిఎల్ఓ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరామర్శ

పోడూరు, మార్చి–01, ప్రభాతవార్త: పోడూరు మండలం చింతలగరువు గ్రామం నాయకులు కవురు మధు సతీమణి సుగుణ గురువారం రాత్రి అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబం సభ్యులను పరామర్శించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. గుడాల వెంట వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పిల్లల చదువు తల్లితండ్రులకు భారం కాకూడదనే విద్యా దీవెన

### :కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ



భీమవరం టౌన్ మార్చి1ప్రభాతవార్త :పిల్లల చదువులు తల్లిదండ్రులకు ఏ మాత్రం ఆర్థిక భారం కాకూడదనేదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు.శుక్రవారం కృష్ణాజిల్లా పామర్రు నియోజక వర్గం బహిరంగ సభ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా.. 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి.. "జగనన్న విద్యా దీవెన" పూర్తి రీ యింబర్స్ మెంట్ లబ్ది మొత్తాన్ని ల్యాప్ టాప్ బటన్ నొక్కి.. అర్హులయిన విద్యార్థుల తల్లుల ఖాతాలో జమచేయడం జరిగింది. ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వీక్షించారు.ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం 2023–24 విద్య సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని 33,400 మంది విద్యార్థులకు మంజూరయిన "జగనన్న విద్యా దీవెన" లబ్ది మొత్తం రూ.26,69,17,209/–ల మెగా చెక్కును విద్యార్థులు, వారి తల్లులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా తొలిసారిగా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్సుమెంటు పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం విద్యార్థులు తల్లిదండ్రులు అదృష్టం అన్నారు. నిరుపేద విద్యార్థులకు సైతం ఉన్నత స్థాయి చదువులను చదివే అవకాశం ప్రభుత్వం కల్పించినందుకు లబ్ది పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. "జగనన్న విద్యాదీవెన" అనే పథకం రాష్ట్రంలో ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, ఆపై స్థాయి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ముఖ్యమంత్రి అందిస్తున్న సువర్ణావకాశం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య దీవెన సాయం అందుకుని చదువుపై ఏకాగ్రతతో భవిష్యత్ లక్ష్యం పైపు అడుగులేయాని వారు ఆకాంక్షించారు. 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి "జగనన్న విద్యా దీవెన" పథకం ద్వారా పూర్తి స్థాయి రీయింబర్స్మెంట్ జిల్లాకు మంజూరైన లబ్ది మొత్తం వివరాలు.జిల్లాలో మొత్తం 33,400 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.26,69,17,209/–లు మంజూరైంది.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి గణపతి రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శోభా రాణి, జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి పుష్ప రాణి, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్, నర్సింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## జిల్లా కలెక్టర్ ప్రశాంతికి ఫిర్యాదు చేస్తున్న శ్యాం కుమార్

### మొగల్లు ఇంచార్జ్ కార్యదర్శిగా శ్యామ్ కుమార్

### - బదిలీపై వెళ్లిన వెంకటరాజు



పాలకోడేరు:ప్రభాత వార్త (మార్చి .1) : మొగల్లు పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా శ్యామ్ కుమార్ నియమితులయ్యారు. కోరుకొల్లు పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్యామ్ కుమార్ ఇక్కడ ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి గా నియమతులు కావడం జరిగింది. గతంలో మోగల్లు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి , పాలకోడేరు ఇంచార్జ్ కార్యదర్శిగా పనిచేసిన కనుమూరి వెంకటరాజు పై అనేక అభియోగాలు వచ్చాయి. మోగల్లు గ్రామానికి చెందిన నేతల శ్యామ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి వెంకట రాజు పై అనేక అభియోగాలు చేస్తూ అప్పటి జిల్లా కలెక్టర్ ప్రశాంతికి పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిలో భాగంగా అభియోగాలను ఎదుర్కొన్న వెంకటరాజు ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోడూరు మండలం పండితవిల్లూరు కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పాలకోడేరు ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి గా విస్సా కోడేరు పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న బొక్క జార్జ్ ప్రసాద్ ను నియమించినట్లు ఎంపీడీవో అనూహ్య తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావటం ఖాయం



చాట్రాయి, మార్చి 1, ప్రభాతవార్త : ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండోసారి ప్రమాణ స్వీకారం చేస్తారని దీనిలో ఎటువంటి సందేహం లేదని అదేవిధంగా నూజివీడు ఎమ్మెల్యేగా మాకా ప్రతాప్ అప్పారావు నాలుగో సారి ఎన్నిక కావడం నల్లేరు మీద నడకనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని చెప్పారు. ప్రతి ఇంటికి పార్టీలతో సంబంధం లేకుండా పారదర్శకంగా పథకాలను అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అని చెప్పారు. నవరత్నాలు పేరుతో పథకాలను ప్రవేశపెట్టి 99 శాతం అమలు చేశారని గతంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని చెప్పారు. ముఖ్యంగా డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని చెప్పి మోసం చేశారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తారనే భయంతో ఎన్నికల ముందు ప్రతి మహిళకు పదివేలు కొట్టారని దీనిపై మహిళలు చంద్రబాబుకు తగిన శాస్తి చేశారని చెప్పారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీ అని చెప్పి రెండు విడతలు ఇచ్చి తోక ముడిచారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు అనేక ఉచిత హామీలతో మేనిఫెస్టో తయారు చేసుకుని ఎన్నికలకు సమాయత్తమవుతున్నారని ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని ఆయన అన్నారు. వాలంటీర్ల ద్వారా పెన్షన్ తో పాటు టెన్షన్ గా పథకాలను అందిస్తున్నారని ఇటువంటి ముఖ్యమంత్రికి ప్రజలు అండదండలుగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలు వల్ల ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలకు పైగా మేలు జరిగిందని ఐదు సంవత్సరాలు పేదల పక్షాన నిలబడిన ముఖ్యమంత్రికి ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని చెప్పారు. బూరుగుగూడెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతున్నామని ప్రజలు పెద్ద ఎత్తున జేజేలు పలుకుతున్నారని అదేవిధంగా మండలంలో ప్రతి గ్రామంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తిరుగుతున్నారని మంచి స్పందన లభిస్తుందని ఆయన తెలిపారు. పేదల పక్షాన ఉన్న జగన్మోహన్ రెడ్డి విజయానికి డోకా లేదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల లో జగన్మోహన్ రెడ్డి పై పూర్తి విశ్వాసంతో ఉన్నారని చెప్పారు.అదేవిధంగా నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు నియోజకవర్గంలో పట్టు సాధించారని ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి ఒక్కరికి అంది విధంగా అధికారులకు సూచనలు ఇవ్వడం వల్ల అందరికీ ప్రభుత్వ ఫలాలు అందాయని చెప్పారు. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో అధికారుల వెంటపడి మరీ పనులు చేయించాలని అందువల్ల అందరికీ ఇళ్ల స్థలాలు దక్కాయని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లంకా నిర్మల, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ, చిన్నంపేట సహకార సంఘం అధ్యక్షులు పర్సా చెన్నారావు, వైస్ ఎంపీపీ పుచ్చకాయల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు భవనాల ప్రారంభోత్సవాలకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేసిన.

### ఎమ్మెల్యే తెల్లం బాలరాజు,,



పోలవరం ప్రభాతవార్త...01 పోలవరం మండలం లో పలు గ్రామాలలో నూతన భవనాల ప్రారంభోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మి. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ .మండలంలో పలుగ్రామాలైన కొండ్రుకోట గ్రామంలో నూతన సచివాలయ భవనం, హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం, షాపింగ్ కాంప్లెక్స్, పశువుల వైద్యశాల మరియు కమ్యూనిటీ హాల్,జిల్లేడుగూడెం గ్రామంలో సచివాలయం భవనం,ప్రగడపల్లి గ్రామంలో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్, పోలవరంలో ఏనుగుల వారి వీధిలో ఉన్న రజకుల భవనాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ పోలవరం మండలంలో ఎన్నడూ లేనివిధంగా సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు ప్రాథమిక వైద్యశాలలు లాంటివి మరెన్నో కార్యక్రమాలు వైసిపి ప్రభుత్వం చేసింది పేద, మధ్యతరగతి ప్రజలు మండల కార్యాలయం చుట్టూ తిరగకుండా తమ ఉన్న పరిధిలోనే సచివాలయాలు కట్టించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో తెల్లం రాజ్యలక్ష్మి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం రజకుల భవనం వద్ద ఉంగుటూరి సత్యనారాయణ, రాజేశ్వరుల దంపతుల కాళ్లకు నమస్కరించి భారీ మెజార్టీతో గెలిపించాలని నమస్కరించారు. రజకుల చల్లని దీవెనలు మాకు ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలవరం ఎంపీపీ సుంకర వెంకట్ రెడ్డి, కన్వీనర్ బుగ్గ మురళీకృష్ణ, ఎంపీడీవో జీ శ్రీను, ప్రగడపల్లి సర్పంచ్ కలుం బాపిరాజు, ఎంపీటీసీ దాపర్తి మోహన్ రావు, వైస్ ఎంపీపీ ఉప సర్పంచ్ లు ,ప్రజా ప్రతినిదులు, సొబ్బన మోహన్, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది నాయకులు, పాల్గొన్నారు.

## మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలి

## ఎమ్మెల్యే చెరుకువాడ



పెనుమంట్ర, మార్చి–01, ప్రభాతవార్త: నవరత్నాలు అమలు కావాలంటే మళ్ళీ జగనన్న ప్రభుత్వం రావాలని ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అన్నారు. మండలంలో నెలమూరు గ్రామంలో రూ.20.80 వేలు తో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గురువారం ఆయన ప్రారంభోత్సవం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఈ పథకాలన్నీ ప్రతి పేదవాడు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ కి వేలాది ఫీజులు చెల్లించే అవసరం లేకుండా ఈ–వెల్నెస్ సెంటర్ల ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతుందని తెలిపారు. నెలమూరు గ్రామాభివృద్ధికి కృషి చేసిన సర్పంచ్ కుచ్చర్లపాటి మంగ తాయారు వెంకటపతి రాజు, ఎంపిటిసి నాగరాజు లక్ష్మి లక్ష్మి వెంకట్రామరాజు, ఉప సర్పంచ్ కోయే మోహనరావు ను అభినందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే నెలమూరు కాలని సిమెంట్ రోడ్ ను శంకుస్థాపన చేశారు. ఈ రహదారి రూ.10.00 లక్షలు (జడ్పి నిధులు ) గ్రాంట్ అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రి వాసు రెడ్డి, జడ్పిటిసి కర్రి గౌరీ సుభాషిణీ వేణుబాబు, నెలమూరు వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షులు కుచ్చర్లపాటి వెంకటరామరాజు, పాతపాటి వర్మ, నేలపూడి రాజేశ్వరరావు, పాలపర్తి వెంకటరావు, అధికారుల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఓదెల2' లో తమన్నా జాయిన్

2022లో ఓటిటిలో విడుదలైన ఓదెల రైల్వేస్టేషన్ సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే.. క్రైమ్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈచిత్రానికి సంపత్‌నంది కథ అందించారు.. అశోక్ తేజ దర్శకత్వం వహించారు.. టీం దాని సీక్వెల్ ఓదెల2 టైటిల్‌తో రాబోతోంది.. ఇది కథ, స్పాన్, కాస్టింగ్, ప్రొడక్షన్, సాంకేతిక ప్రమాణాల పరంగా మ్యాసివ్‌గా ఉండబోతుంది..యూనివర్సల్ అప్పీల్ ఉన్న ఓదెల2లో తమన్నా భాటియా లీడ్‌రోల్‌లో నటిస్తున్నారు.. తమన్నా తన ఇటీవల ఓటిటిలో వరుస సూపర్‌హిట్స్‌తో దేశవ్యాప్తంగా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.. సంపత్‌నంది



క్రియేటర్‌గా ఉన్న ఈచిత్రాన్ని అశోక్‌తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్‌నది టీమ్‌వర్ క్స బ్యానర్లపై డి.మధు నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం కాశీలో జరిగింది.. రెగ్యులర్ షూటింగ్ కూడ ప్రారంభమైంది... ఓదెల 2 మరింత రూబెడ్‌గా థ్రిల్లింగ్‌గా ఉండబోతోంది.. సీక్వెల్ గ్రామం చుట్టూ కేంద్రీకృతమై , సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్టశక్తుల నుంచి ఎలా రక్షిస్తాడనే అంశాలు చాలా అద్భుతంగా ఉండబోతున్నాయి.. టైటిల్ పోస్టర్ చాలా క్రియేటివ్‌గా ఉంది. ఇది మల్లన్న స్వామిగా పూజింజబడే శివుఇన త్రిశూలాన్ని చూపిస్తుంది.. నెంబర్2 త్రిశూలం విభూతి, ఒక బిందీ శివలింగాన్ని చూడగలిగే విధంగా రూపొందించారు.. ఇది ఆధ్మాత్మికంగా కన్పిస్తుంది.. హెబ్బాపటేల్, వశిష్ట ఎన్‌సింహా ముఖ్యతారాగణం. మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

# రామోజీ ఫిల్మ్‌సిటీలో '1920 భీమునిపట్నం' పారంభం

కంచర్ల ఉపేంద్ర, అపర్ణాదేవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 1920 భీమునిపట్నం.. అవార్డు చిత్రాల దర్శకుడు నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్నారు.. ఎస్‌ఎస్‌ఎల్‌ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగింది. అప్పటి బ్రిటీష్ ప్రభుత్వ పోలీసు అధికారి పాత్రలో హీరో కంచర్ల



ఉపేంద్ర నటిస్తు న్నారు.. స్వాతంత్ర్య సమరయోధుడి కుమార్తె పాత్రలో హీరోయిన్ అపర్ణాదేవి నటిస్తోంది.. వీరిద్దరిపై కాంగ్రెస్ వలంటీర్ల నేపథ్యంలో తీసిన తొలి సన్నివేశానికి చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావు క్లాప్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు.. ఈ చిత్రంలోని సీతారాం, సుజాత పాత్రల మధ్య నడిచే ప్రేమకకథను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించనున్నారని అన్నారు.. ఆస్కార్ స్థాయికి తగ్గట్టుగా ఉంటుందన్నారు.. 1920 నేపథ్యం కావటంతో నాటి అంశాలను తెలిపేలా ఉండాలని ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా అయితే బాగుంటుందని అనుకున్నామని తెలిపారు.. ఆయనకు కథ చెప్పటంతో ఆయనకు నచ్చి ఒప్పుకున్నారని అన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు నరసింహ నంది, హీరో కంచర్ల ఉపేంద్ర, హీరోయిన్ అపర్ణాదేవి తదితరులు మాట్లాడారు.

# భార్యకు సర్‌ప్రైజ్ అందించిన విష్ణు మంచు



మంచు విష్ణు తన బార్య విరోనికాకు అద్భుతమైన సర్‌ప్రైజ్ అందించారు. ఓ వైపు షూటింగ్ లో బిజీగా ఉన్నా,శుక్రవారం వారి15వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా విష్ణు తన భార్యకు బిగ్‌సర్‌ప్రైజ్ అందించారు. హెలీకాప్టర్ విహారానికి ప్లాన్ చేసిన విష్ణు న్యూజిలాండ్‌లోని అద్భుతమైన ఎగ్జోటిక్ లొకేషన్లను చూపిస్తూ తన భార్యను ఉత్సాహపరిచారాయన.. చాపర్ నుంచి న్యూజిలాడ్ లోని అందమైన ల్యాండ స్కేప్ దృశ్యాలను వీక్షిస్తూ వెరోనికా ఎంతో మురిసిపోతున్న వీడియో ఇపుడు వైరల్ అయ్యింది..



న్యూ ఫొటో షూట్ రీతూ సింగ్

# 'శశివదనే' నుంచి లిరికల్ సాంగ్

రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న చిత్రం శశివదనే. కోమలి హీరోయిన్‌గా నటిస్తోంది.. హృదయాన్ని హత్తుకునే గ్రామీణ నేపథ్యంలో ప్రేమకథాంశంగా తెరకెక్కిన ఈచిత్రం ఏప్రిల్ 5న విడుదలకానుంది.. ఇప్పటికే విడుదలైన ఈ మూఈ పాటలు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. శుక్రవారం మేకర్ ఈసినిమా నుంచి ఏమిటో ఏమిటో.. అనే పాటను విడుదల చేశారు..



హీరోయిన్‌పై మనసుపడ్డ హీరో తన మనసులో చెలరేగే భావాలను పాట రూపంలో వ్యక్తం చేసే క్రమలో పాట వచ్చే సందర్భంగా అన్పిస్తోంది.. అదేంటో తెలియాలంటే రిలీజ్ అయ్యే దాకా వెయిట్ చేయాల్సిందే అని మేకర్స్ అన్నారు. గౌరీనాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్‌కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ ప్రై.లి బ్యానర్పఐ అహితేజ బెల్లంకొండ, అభిలాష్‌రెడ్డి గోదాల ఈ చిత్రాన్ని నిర్మించారు.. రైటర్, దర్శకుడు సాయిమోమన్ ఉబ్బన సినిమాను తెరకెక్కించారు.. ఇప్పటి వరకు వచ్చిన మూవీ కంటెంట్‌తో ఈప్రేమకథా చిత్రంలో గోదావరి జిల్లాల అందాలను ఎలా చూపించబోతున్నారు అనే దానిపైక్లారిటీ వచ్చింది.. రంగస్థలం మహేష్, శ్రీమాన్, జబర్దస్త్ బాబీ, ప్రవీణ్ యండమూరి, దీపక్ ప్రిన్స్ నటిస్తున్నారు.

# మహిళా శక్తిని తెలియజేస్తూ 'నారీశక్తి' పోస్టర్ లాంచ్

శ్రీ శ్రీ క్రియేషన్స్ శ్రీపద్మావతి ఫిలిమ్స్‌పై సతీష్ చంద్ర నిర్మాతగా హర్షిత విప్పర్ల, మోహిత్ రాథోడ్ దర్శకత్వంలో సమ్మెట గాంధీ, గీత, కీర్తి, నీరజ, లావణ్య, సౌజన్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న షార్ట్ ఫిలిం నారీశక్తి.. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఫిలిం ఛాంబర్‌లో రిలీజ్ చేశారు.. నేటి మహిళల్లో ఉండాల్సిన లక్షణాలను తెలియజేస్తూ కొత్త కాన్సెప్ట్‌తో నారీశక్తి షార్ట్‌ఫిలింను తీసుకొస్తున్నారు.. ఈ కార్యక్రమలో మూవీ టీం సమ్మెట గాంధీ, గీత, కీర్తి, నీరజ, లావణ్య దర్శకుడు హర్షిత , మోహిత్ రాథోడ్ నిర్మాత సతీష్ చంద్ర పాల్గొన్నారు.. ముఖ్యఅతిథిగా కృష్ణ తేజహాజరయ్యారు.. సమ్మెట గాంధీ మాట్లాడుతూ ఇందులో తనకు అవకాశం ఇచ్చిన దర్శకులు హర్షిత్‌గారికి, నిర్మాతకు ధన్యవాదాలు అని తెలిపారు. ప్రేక్షకులు ఆశీర్వదించి సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు.



# పాన్‌ఇండియా మూవీ 'రికార్డు బ్రేక్' సాంగ్ రిలీజ్

ప్రతి భారతీయుడు చూడాల్సిన చిత్రంగా చదలవాడ శ్రీనివాసరావు దర్శకత్వంలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలిమ్స్ బ్యానర్‌పై చదలవాడ పద్మావతి నిర్మాతగా వ్యవహరిస్తున్న చిత్రం రికార్డు బ్రేక్.. రీసెంట్‌గా ఈసినిమాకు సంబంధించిన గ్లింప్స్, టీజర్, ట్రైలర్ ఘనంగా విడుదల చేశారు. ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఇపుడు ఈసినిమాకు సంబంధించిన సెకండ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. మళ్లీ పుట్టి వచ్చినా.. అనే సాంగ్ ఆకట్టుకుంటోంది.. చదలవాడ శ్రీనివాస



రావు మాట్లాడుతూ, మా సినిమా కిరార్డు బ్రేక్ నుంచి సెకండ్ సాంగ్‌గా మళ్లీ పుట్టి వచ్చినవా.. సాంగ్‌ను విడుదల చేస్తున్నామన్నారు.. ఇప్పటి వరకు రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు.. మంచి లొకేషన్స్‌లో మా టీం ఎంతో శ్రమించిందన్నారు.. అతి త్వరలో గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహిస్తామని తెలిపారు. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

# 'గామి' చాలా అరుదైన చిత్రం: సందీప్‌రెడ్డి వంగా

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గామి .. షోరీల్ ట్రైలర్‌ను తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లోవిడుదల చేశారు. సినిమా గ్రాండ్‌స్కేల్, గ్రాండియర్‌ను ప్రజెంట్ చేయటానికి ఈ బిగ్‌స్క్రీన్‌ను ఎంచుకున్నారు. పిసిఎక్స్ ఫార్మాట్‌లో తొలిసారిగా విడుదల చేసిన ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా లాంచ్ చేశారు. అనంత ఆయన మాట్లాడారు. ట్రైలర్ చాలా




బాగుందన్నారు. చాలా అరుదైన చిత్రం అని అన్నారు. ఆరేళ్లపాటు ఒక సినిమాను అంకితభావంతో చేయటం మామూలు విషయం కాదన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. ఈసినిమా తప్పకుండా గొప్పగా ఆడాలని కోరుకుంటున్నానని అన్నారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఏడాది పూర్తికాకముందే మరోసినిమాతో రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. గామి మొదలుపెట్టినపుడు సరిగ్గా నా పేరు మీకు తెలీదు అని, దర్శకుడు విద్యాధర్ విజన్‌ను బలంగా నమ్మానని అన్నారు. అన్ని సినిమాలు వేరు ఈసినిమా ఇచ్చిన కిక్ వేరు అని అన్నారు. చిన్న టీంతో మొదలుపెట్టి ఇవాళ ఇంత పెద్ద స్క్రీన్‌లో ట్రైలర్ చూడటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విద్యాధర్, చాందినీ చౌదరి, కార్తీక్ శబరీష్ తదితరులు మాట్లాడారు.

# కొత్త పాయింట్‌తో 'కలియుగం పట్టణంలో'

నాని మూవీ వర్క్స, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయుషి, పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం కలియుగం పట్టణంలో... కందుల గ్రూప్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈ మూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే , దర్శక త్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్‌రెడ్డి చూసుకుం టున్నా రని అన్నారు.. రమా కాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి , జి.మహేశ్వర్‌రెడ్డి, కాటం రమేష్‌లు కలిసి సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారని తెలిపారు.. మార్చి 22న ఈచిత్రం రాబోతోందని తెలిపారు.. చిత్రా శుక్లా ప్రధాన పాత్రోలో నటిస్తున్నారని తెలిపారు. టీజర్ లాంచ్‌ను ఘనంగా నిర్వహించారు.. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఆ నలుగురు సినిమాలో విశ్వకార్తికేయ నటించాడని అన్నారు. కొత్త పాయింట్‌తో ఈచిత్రం రాబోతోందని అర్థమవు తోందని తెలిపారు.. కష్టపడి పనిచేస్తూ ఉంటే ఎపుడూ అవకాశాలు వస్తూనే ఉంటాయ న్నారు. మార్చి 22న ఈచిత్రం విడుదల కానుందని , అందరూ సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నానని




అన్నారు. కార్య క్రమంలో నిర్మాత కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, దర్శకుడు నీలకంఠరెడ్డి, దర్శకుడు త్రినాధరావు నక్కిన, దర్శకుడు రమాకాంత్‌రెడ్డి, విశ్వకార్తికేయ, ఆయుషి పటేల్, నిర్మాత శ్రీనివాసరావు, నిర్మా కెఎల్ దామోదర ప్రసాద్ తదితరులు

# వైభవంగా ఎస్ 99 ప్రీరిలీజ్ వేడుక

టెంపుల్ మీడియా-ఫైర్‌బాల ప్రొ సంయుక్త నిర్మాణంలో సి.జగన్‌మోహన్ ప్రధాన పాత్రలో నటిస్తూ, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం వహించిన చిత్రం ఎస్ 99. ఈచిత్రానికి యతీష్ నందిని నిర్మాతలు ఈచిత్రం టైటిల్‌ను ప్రసాద్ ల్యాబ్స్ అధినేత రమేష్ ప్రసాద్, ఫస్ట్ టీజర్‌ను కె.రాఘవేంద్రరావు, రెండో టీజర్‌ను ప్రముఖ నటుడు మురళీమోహన్, మూడో టీజర్‌ను డి.సురేష్‌బాబు లాంచ్ చేశారు .మార్చి1న ఈచిత్రం విడుదలైంది.. ఈసందర్భంగా దర్శకుడు జగన్



మోహన్ మాట్లాడారు.. రెగ్యులర్ సినిమాలు చూస్తున్నప్రేక్షకులకు కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యతోనే ఈ కథను ఎంచుకున్నామని తెలిపారు. మా డైరెక్షన్ టీం సజెషన్‌తోనేనే చేయాల్సి వచినచందన్నారు. ఇదొక విజువల్ అండ్ సౌండ్ బేస్డ్ కాన్సెప్ట్ మూవీ అన్నారు. నిర్మాత యతీష్ మాట్లాడుతూ, వరుసగా సినిమాల నిర్మానం చేయాలనే ఉద్దేశనయంతో ఈ ఫీల్డ్‌లోకి వచ్చినట్టు తెలిపారు. టీం స్పిరిట్‌తో చేయాలని ఈ విషయంలో మాకు మంచి టీం దొరికిందన్నారు. కార్యక్రమంలో దయానంద్‌రెడ్డి, నటి శ్వేత వర్మ మాట్లాడారు.

# పనిని ప్రేమించి.. ప్రధాని ప్రశంసలు పొంది !



చేసే పని ఏదైనా.. మనసు పెట్టి చేస్తే అందులో విజయం సాధించడం తేలిక. అందుకు ఉదాహరణ కోసం ఎక్కడో వెతకాల్సిన పనిలేదు. మన మధ్యే ఉంది. ఆమె పేరు లక్ష్మి అనే సామాన్య పారిశుద్ధ్య కార్మికురాలి గురించి ప్రధాని మోదీ అన్న మాటలివి. ఇంతకీ ఆమె గొప్పతనం ఏంటి? ఇంటింటికీ తిరిగి, చెత్త ఏరే పనే. కానీ అందులోనూ అద్భుతాలు చేయొచ్చని నిరూపించింది కంతి లక్ష్మి. తెలంగాణలోని వికారాబాద్ జిల్లాలో ఉన్న హస్నాబాద్ గ్రామం ఈమె స్వస్థలం. మూడేళ్ల నక్రితం వరకూ ఈ పనిని ఆమె భర్త సైదప్ప చేసేవాడు. అతనికి ఆరోగ్యం సహకరించకపోవడంతో ఆ బాధ్యత లక్ష్మి తీసుకుంది. ఇంటి నుంచి చెత్త సేకరించేటప్పుడే తడి, పొడి చెత్తని వేరు చేసేలా నగ్రామీణుల్లో అవగాహన తీసుకొచ్చింది. మొదట్లో ఎవరూ శ్రద్ధ పెట్టకపోయినా.. ఓపిగ్గా వాళ్లకి నచ్చచెప్పింది. కొన్ని రోజులకి ఆ పనిలో విజయం సాధించింది. ఇలా ఆ ఊరివాళ్లు చెత్తని వేరుచేసి ఇవ్వడం వల్ల ఆ ఊరు బాగుపడింది. అదెలా గంటారా? పంచాయతీ సిబ్బంది పొడి చెత్త నుంచి ఇనుము, గాజు వంటి వాటిని వేరుచేసి అమ్మి ఆదాయం పొందుతున్నారు. లక్ష్మి తడిచెత్తను కుల్లబెట్టి సేంద్రియ ఎరువు తయారు చేసేది. దీని ద్వారానూ పంచాయతీ వాళ్లు ఆదాయం పొందుతున్నారు. వచ్చిన మొత్తాన్ని ఆ ఊరి అభివృద్ధికి ఉపయోగించేవారు. ఈ కృషే ఆమెకి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చి. ప్రధాని మోదీని కలిసే అవకాశం ఇచ్చింది. ఢిల్లీ నుంచి వచ్చిన లక్ష్మిని హస్నాబాద్ గ్రామస్థులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారిప్పుడు. □

# స్ట్రాబెర్రీతో సాగు పాఠాలు !

**ఉద్యోగం కాదు.. వ్యాపారం మా లక్ష్యం అంటున్నారీ తరం అమ్మాయిలు, గుర్లీన్ కూడా అంతే! సొంతంగా ఏదైనా చేయాలని తపించింది. అయితే తను ప్రారంభించింది స్టార్టప్ కాదు.. వ్యవసాయం. సాధారణంగా మొదలుపెట్టి.. ఊరినే నడిపే స్థాయికి ఎలా చేరిందంటే..**

ఉద్యోగం, మంచి జీతం కాదు.. ఏదైనా సాధించాలి. తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలి ఇదీ గుర్లీన్ చావ్లా లక్ష్యం. తనది ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ. 'లా'లో డిగ్రీ చేసింది. పై చదువులా.. స్టార్టప్ ప్రారంభిద్దామా అని ఆలోచిస్తాన్న తన ఆలోచనలకు కొవిడ్ అడ్డుపడింది. పుణెలో చదువుతోన్న ఆమె కాస్తా ఇంటికి చేరింది. అనుకోకుండా దొరికిన ఖాళీ సమయం. ఏదైనా వ్యాపకంపై దృష్టిపెడదాం అనుకుంటున్న తనని మిద్దెతోట ఆకర్షించింది. నాన్న రైతు. మిద్దె మీద సేంద్రియ వ్యవసాయం చేసేవారు. అది నచ్చి తనూ మెలకువలు నేర్చుకుంది. అందరిలా కూరగాయలు, ఆకుకూరలను పండిస్తే తన ప్రత్యేకత ఏముందనుకున్న ఆమె తనకెంతో ఇష్టమైన స్ట్రాబెర్రీల్ని కుండీల్లో పెంచడం మొదలు పెట్టింది. అనుమానంగానే వేశా కానీ.. త్వరలోనే మొలకలొచ్చాయి. ఎంత సంతోషమేసిందో! ఆన్‌లైన్‌లో సంరక్షణ మెలకువలను తెలుసుకొని మరీ పాటించా. మొక్కలు బాగానే పెరిగాయి కానీ పండ్లే చిన్నగా వచ్చాయి. విఫలమయ్యా అనిపించింది. మనసు ఊరుకోక ఓ పండు రుచి చూస్తే. చాలా బాగుంది. మళ్లీ ఏదో ఆశ. ఈసారి పొరపాటెక్కడ జరిగిందో తెలుసుకోవడానికి నిపుణులను సంప్రదించా. అప్పుడు కుండీలో కోకోపీట్ నింపి పెంచడం వల్ల ఇలా జరిగిదని తెలిశాక మా పొలంలో పెంచుదామనుకున్నా. మా దగ్గర నీటి ఎద్దడి ఎక్కువ. ఈ వేడికి స్ట్రాబెర్రీ వేయడం వృథా ప్రయత్నం అన్నారంతా. నేను మాత్రం ప్రయత్నించాలనే అనుకున్నా. కాకపోతే మొత్తం పొలంలో కాకుండా ఒకటిన్నర ఎకరంలో వేశాననే పాతికేళ్ల గుర్లీన్ దీనికి పెద్ద కసరత్తే చేసింది. నిపుణుల సలహాతో మట్టిని తీర్చిదిద్దడం దగ్గర్నుంచి డ్రిప్ ఇరిగేషన్ వంటివెన్నో ప్రయత్నించింది. అందరూ పెట్టుబడి కూడా రాదనుకున్నారు.





తర్వాత సమస్య మార్కెటింగ్. దీనికోసం ప్రభుత్వ అనుమతితో మా ప్రాంతంలో మొదట స్ట్రాబెర్రీ ఫెస్ట్ నిర్వహించా. ఈ పండ్లను స్వీట్లు, ఐస్‌క్రీమ్‌లు, జూస్‌లు ఇలా ఎన్ని రకాలుగా ఉపయోగించొచ్చో చూపించా. అమ్మకాలు మొదలయ్యాయి. దీంతో ఝాన్సీ ఆర్గానిక్స్ పేరుతో వెబ్‌సైట్ ఏర్పాటు చేశా. ఇప్పుడు రోజుకి రూ.30 వేల అమ్మకాలు చేస్తున్నానని సంబరంగా చెబుతోంది గుర్లీన్. తన ప్రయత్నానికి ప్రధాని మోదీ ప్రశంసలూ అందుకుందీమె. స్ట్రాబెర్రీ గర్ల్‌గా పేరూ తెచ్చుకుంది. ఒకప్పుడు చదువుకున్న వాళ్లకేం తెలుసు సాగు పాఠాలు అన్నవారే. ఇప్పుడామెను అనుసరిస్తున్నారు. స్ట్రాబెర్రీ సాగులో సలహాలు కోరుతున్నారు. □







# బ్లౌజు ముడివేసేద్దాం..

ఎప్పటికప్పుడు ట్రెండింగ్ దుస్తుల్ని ఎంచుకోవడంలో మహిళలు ముందుంటారు. వారి అభిరుచులకు తగ్గట్టుగానే కొత్త కొత్త డిజైన్లు మార్కెట్లోకి వస్తున్నాయి. పైగా ఇటీవలి కాలంలో చీర ఏదైనా జాకెట్ మాత్రం ఆధునికంగా కనిపించాలి అన్నది ట్రెండ్‌గా మారింది. అందుకే రోజుకో బ్లౌజు ఫ్యాషన్ మార్కెట్లోకి వస్తోంది. అందులో భాగంగా నిన్నమొన్నటి వరకు హైనెక్, బోట్‌నెక్, డీప్‌నెక్ రకాలతో పాటు ఎంబ్రాయిడరీ, టాసెల్స్ హవా నడిచింది. ప్రస్తుతం ఈ బ్యాక్ నాట్ బ్లవుజులు తెగ నచ్చేస్తున్నాయి. వెనుకభాగం డీప్ వీ ఆకారంలో వచ్చి రిబ్బన్‌తో ముడి వేసిన ఈ బ్లవుజులు వేసుకుని మురిసిపోతున్నారు. పార్టీ, ఫంక్షన్, పెళ్లి వంటి సందర్భాల్లో స్టైలిష్ ట్రెండీ లుక్ కోసం ఈ నాట్ బ్లవుజ్ మంచి ఎంపిక. ఇంకంఎందుకు ఆలస్యం మీరూ ప్రయత్నిం చేయండి మరి. □







# తువ్వాలా? హెయిర్ డ్రయ్యరా?

**తలను సహజంగానే ఆరబెట్టుకోవాలి లేదంటే కురులు రాలిపోతా యంటారు కొందరు. లేదు లేదు తువ్వాలుతో తుడిస్తే జుట్టు గడ్డిలా కనిపిస్తుంది. పైగా ఆరడానికి చాలా సమయం తీసుకంఉటుంది కాబట్ట డ్రయ్యరే మేలంటారు మరికొందరు. ఇంతకీ రెండట్లో ఏది ఎంచుకవోడం మేలు?**

ఈ వాదన నాణేనికి మరోవైపు లాంటిదే. సరిగా వాడటం తెలియకపోతే రెండింటితోనూ సమస్యలొస్తాయి. కాబట్టి.. ఒక్కదానిపైనే ఆధారపడొద్దు. రెండింటి ప్రయోజనాలు అందుకోవడం మేలంటారు నిపుణులు.

✦ తువ్వాలుతో తుడుచుకోవడం మంచిదే! అయితే అది గరుకుగా ఉండేదైతే మూడుతోపాటు కురుల కుదుళ్లపైనా చెడు ప్రభావం చూపుతుంది. కాబట్టి, ఉపయోగించేది మెత్తని కాటన్ టవలేనా అన్నది చూసుకోవాలి. ఇదైతే త్వరగా నీటిని పీల్చుకుంటుంది. అయితే దీంతోనైనా గట్టిగా రుద్దడం, దులుపుతున్నట్లుగా చేయడం లాంటివి వద్దు.

✦. నీరు కారడం పూర్తిగా ఆగిపోయాక డ్రయ్యర్‌తో ఆరబెడితే సరి. జుట్టు కుచ్చులుగా కనిపిస్తుంది. అయితే డ్రయ్యర్‌ని మాడుకి మరీ దగ్గరగా ఉంచొద్దు. హీట్ కాకుండా కూల్ మోడ్‌లో పెట్టి వాడితే ఇంకా మంచిది.

✦. ఆరబెట్టడం సులువు అవుతుందనో, అలల్లా కనిపిస్తుందనో కొందరు దువ్వెనతో దువ్వుతూ డ్రయ్యర్‌తో అరబెడు తుంటారు. ఇదీ ప్రయాదమే. తడిగా ఉన్న కురులు త్వరగా ఊడేప్రమాదం ఉంది. చాలావరకూ ఆరాక మాత్రమే దువ్వెన తలలో పెట్టాలి. ✦ జలుబు వస్తుందనీ కొందరు డ్రయ్యర్లవైపు మొగ్గు చూపుతారు. ఇప్పుడెలాగూ వేసవే! వేగంగానే ఆరుతుంది కాబట్టి, సహజ పద్ధతికే ఓటేయడం మేలు. □



# పిల్లల్లో దురలవాట్లు..

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఏదైనా ఒక పనిని మళ్ళీ మళ్లీ చేస్తూ ఉండే అదుపు తప్పిన ప్రవర్తనే అలవాటు. ఇది మంచిగా లేదా చెడుగా ఉండవచ్చు. కొన్ని అలవాట్లు వారికి, ఇతరులకి చెడు చేస్తే, కొన్ని చేయవు. పిల్లల దురాలవాట్లు ఇంట్లో వాళ్లు భరించినా, బైట వాళ్ళు అంగీకరించక చికాకు, కోపాన్ని కల్గిస్తాయి. చెడు అలవాట్లు పెద్దెన తర్వాత ఆందోళన, ఒత్తిడి, ఇన్‌సెక్యురిటీ, డిప్రెషన్ సమస్యలకి కారణం అవుతాయి. పిల్లల్లో విసుగు, అసంతృప్తి, అలసట, నిరాశ, ఒంటరితనం, తెలియకుండా చేస్తారు. పిల్లలో ఒకటి లేదా అంతకన్న ఎక్కువగా చెడు అలవాట్లు ఉండవచ్చు. కాని పేరెంట్స్‌కి ఆందోళనగా నలుగురిలో ఇబ్బందిగా ఉంటుంది. పిల్లలు ఎక్కువగా ఇల్లు, పరిసరాలు, స్కూల్‌లోని ఇతర పిల్లల్ని, తల్లిదండ్రుల్ని అనుకరించే అవకాశముంది. పిల్లల్లో ఇది ప్రతికూలంగా భావించే ప్రవర్తన. వాటిని మొదట్లోనే మాన్పించకపోతే పెద్దన తర్వాత అవి దురాలవాట్లుగా మారి అనేక సమస్యల్ని కల్గిస్తాయి. కాబట్టి తల్లిదండ్రులు ఓపికతో వారికి నచ్చచెప్పిచెడు అలవాట్లుని మాన్పించే ప్రయత్నం చేయాలి. లేని పక్షంలో పిల్లల సైకాలజీని బట్టి, లక్షణాల్ని బట్టి చెడు అలవాట్లని బట్టి హోమియో మందుల్ని వైద్య పర్యవేక్షణలో వాడవచ్చు.

**కొన్ని ముఖ్యమైన దురాలవాట్లు : హోమియోచికిత్స :**

**నోట్లో బొటన వ్రేలు లేదా చేతి వ్రేళ్లని చప్పరించడం:** ఇది 6 నెలలనుండి 4 సంవత్సరాల పిల్లల్లో కన్పిస్తుంది. ఆకలి వేసినా, అలిసిపోయినా, నిద్ర వచ్చినా, భయం వేసినా చేస్తారు. పిల్లలకి సున్నితంగా చెప్పి మాన్పించాలి. గోళ్ళు పెరగకుండా కత్తిరించాలి దీని వల్ల వేలు నొప్పి ఇన్ఫెక్షన్స్, దంత సమస్యలు వస్తాయి. మరి కొందరు ఆట వస్తువుల్ని, పాల పీకల్ని, దుసుల్ని, నోట్లో పెట్టుకుంటుంటారు. వ్రేలికి వేపాకు రసం వంటి చేదు రాయడం, బొమ్మలతో ఆడుకోవడం ట్రెనింగ్ ఇవ్వాలి. ఇంట్లో వాతావరణం సంతోషదాయకంగా వుండేటట్లు చూడాలి.

**కాల్కేరియా కార్బ్ :** లావుగా, బొద్దుగా పోషణ లోపం ఉండే పిల్లల్లో ఇవ్వదగ్గ మందు నిద్రపోయేటప్పుడూ నోట్లో వ్రేలు వేసుకోవడం మాన్పించినా ఏదో చప్పరి స్తున్నట్లు దౌడలు ఆడిస్తుంటారు. కాల్కేరియా ఫాస్ 6 ఎక్స్, సైలీషియా 12 ఎక్స్, నేట్రంమూర్ 6 ఎక్స్ (2+2+2) మాత్రల్ని సమపాళ్ళలో కలిపి రోజుకి 3 సార్లు ఇవ్వాలి.

**ఫాస్ఫరస్ :** సన్నగా, పొడవుగా, నాజూకుగా ఉండి వంగి ఉండే పిల్లలు రాత్రిళ్ళు, ఒంటరిగా ఉండలేక నోట్లో వ్రేలు వేసుకొని చప్పరిస్తుండే వారికిది మంచిది.

**పల్సటిల్లా :** పిరికితనం, భయంగా ఉండే పిల్లలు కంగారుతో నోట్లో వ్రేలు వేసుకుంటారు.



**బైరేటాకార్డ్ :** శారీరక, మానసిక ఎదుగుదలలేని పిల్లలు, క్రొత్త వాళ్ళని చూసిన, బైటికెళ్ళి నప్పుడు నోట్లో వ్రేలు వేసుకొని, బొంగ కారు స్తుంటారు.

**గోళ్ళు కొరుక్కోవడం :** ఇది 30-60% మందిలో పిల్లల నుంచి పెద్దవారి వరకుంటుంది. 7-10 సంవత్సరాల పిల్లల్లో ఇన్‌సెక్యూరిటీ ఫీలింగ్‌న, వంశ పారంపర్యత, నర్వస్‌నెస్, ఆందోళనకు గురైనపుడు కుటుంబ సభ్యుల్ని అనుకరించడం ఏమి చేయలేక రిలీఫ్ పొందుతారు. దీని వల్ల గోళ్ళల్లో ఉండే మురికి నోట్లోకి పోయి ఇన్ఫెక్షన్స్ రావడం, దంతసమస్యలు వస్తాయి. వీరిలో ఒత్తిడి తగ్గించాలి. గోళ్ళకి నెయిల్ పాలిష్ పెట్టాలి. పిల్లల చేతుల్ని డ్రాయింగ్ వేయడం వ్రాయడంలో బిజీగా ఉంచాలి. □

# చర్మం పగలకుండా ఇవి తాగండి !

చలికాలం చర్మం పగలడం, పొడిబారడం సాధారణం కదూ ! ఇలాంటి ఇబ్బంది కలగకుండా.. మీ స్కిన్ మెరుస్తూ ఉండాలంటే.. ఈ డ్రింక్స్ తాగండి..

**నిమ్మకాయ నీళ్లు ...** ఉదయం లేవగానే గ్లాసుడు గోరువెచ్చటి నీళ్లలో నిమ్మరసం కలిపి తాగితే.. జీర్ణప్రక్రియ మెరుగుపడుతుంది. చర్మానికి మెరుపు వస్తుంది.

**ధనియా,**
**అల్లం ..**

అలసట పేరుతోనో, హుషారు కోసమో రోజులో అనేకసార్లు టీ, కాఫీలు



తాగుతుంటాం. వాటికి బదులు అల్లం, ధనియాల కషాయం తాగితే.. దద్దుర్లు రావు. చర్మం నిగారిస్తుంది.

**కీరదోస ...** కీరదోస జ్యూస్ తాగడం అలవాటు చేసుకుంటే.. ఇక మాయిశ్చరైజర్లతో పనే ఉండదు. చర్మానికి మెరుపు వస్తుంది.

**బంగాళాదుంప, పుదీనా, శొంఠి...** వీటిల్లో దేన్నయినా నీళ్లలో మరిగించి, చల్లారాక తాగితే.. ఉత్తేజం కలగడమే కాదు, చర్మం ఆరోగనయంగా ఉంటుంది.

**గ్రీన్ టీ :...** దీని వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం పొడిబారక, అందంగా ఉంటుంది.

**అలోవెరా జ్యూస్...** విటమిన్లు ఖనిజాలు ఉన్న అలోవెరా చర్మాన్ని నిగనిగలాడేలా చేస్తుంది.

**కొబ్బరి నీళ్లు ...** అన్ని కాలంలో కూడా మంచిది. రసాయనాల కూల్‌డ్రింక్స్‌కు బదులు కొబ్బరినీళ్లు తాగితే పోషకాలు, ఖనిజాలూ అంది చర్మం కాంతి మెరుస్తుంది. ఇక నీళ్ల గురించి చెప్పాల్సిందే ముంది. ఎంత ఎకునకవ తాగితే చర్మం అంత ఆరోగ్యంగా ఉం టుంది. □

# పరమ శివుడి అనుమతి ..

**సీతాపరహరణం తర్వాత** రామలక్ష్మణులు దండకారణ్యంలో సంచరిస్తుంటే.. వాళ్లకో మనోహరమైన ప్రాంతం కనిపించింది. సీతమ్మ వారి జాడ తెలిసేవరకూ అక్కడే నివసించాలనుకునానడు శ్రీరాముడు. అతడి సంకల్పాన్ని బలపరిచాడు లక్ష్మణుడు. సోదరా! నాతో ఏకీభవించినందుకు సంతోషం. అయితే ఇదెవరిదో తెలుసుకోవాలి. వారి అనుమతి లేకంఉడా ఉండటం భావ్యం కాదు కదా! కనుక చుట్టుపక్కల ఎవరైన ఉన్నారేమో చూడు, వారితో మాట్లాడుదాం అనానడు రాముడు. వెంటనే లక్ష్మణుడు పరిసరాలను పరిశీలిస్తూ కొంత దూరం వెళ్లగా.. ఉసిరి మారేడు చెట్ల మధ్యన శివాలయం కనిపించింది. కాని అక్కడెవరు లేదు. తిరిగొచ్చి సంగతి తెలియజేశాడు. అయితే ఈ ప్రాంతానికి పరమ శివెఉడే అధినతి అయ్యాంటూ. అనుమతి తీసుకో లక్షణా అన్నాడు రాముడు. లక్ష్మణుడు శివాలయం వద్దకు వెళ్లి, శివుడి ఆజ్ఞకై అర్థించాడు. వెంటనే శివలింగం నుంచి ఉజ్వలంగా ఉన్న మూర్తి వెలువడి, అద్భుతంగా నృత్యం చేసి అదృశ్యమైంది. అలా ఎందుకు జరిగిందో దాని భావం ఏమిటో లక్ష్మణుడికి అర్థం కాలేదు. సోదరుడి వద్ద వచ్చి విషయం చెప్పాడు. రాముడు చిన్నగా నవ్వి. సోదరా శివుడి ఆజ్ఞ లభించింది. కుటీరం నిర్మించు అన్నారు. ఆజ్ఞ ఎప్పుడు లభించింది ఆశ్చర్యంగా అడిగాడు లక్ష్మణుడు. లక్ష్మణా మితిమీరిన స్వార్థం, జివ్హా చాపల్యం, కామ వికారాలే కష్టాలకు మూలం. వీటిని గనుక నియంనరతించుకోగలిగితే.. ఇక్కడే కాదు ఎక్కడైనా సుఖంగా జీవించవచ్చు. ఈ మూడింటినీ మనం నిగ్రహించుకోగలమని పరమశివుడు గ్రహించాడు. కనుకనే నృత్యభంగిమలో దర్శనమిచ్చి తన అంగీకారాన్ని తెలియజేశాడు అంటూ వివరించాడు శ్రీరాముడు.

ఆధ్యాత్మికం

# ఉల్లి చేసే మేలు..

ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదు అంటారు. ఉల్లిలో అన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయి మరి. అవేంటో తెలుసుకుందామా..!

**చక్కెర స్థాయి నియంత్రణ..** మధుమేహం ఉన్నవారికి ఇది ఎంతో మంచిది. ఎందుకంటే రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించి, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచే రసాయనాలు ఇందులో ఉన్నాయి. దీనిలో తక్కువ కొవ్వులు, పీచు పదార్థాలు మెండుగా ఉండి బరువు పెరగకుండా చేస్తాయి.

**చర్మ ఆరోగ్యానికి ..** ఉల్లిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్యాన్ని త్వరగా రానివ్వవు. ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇందులో ఉండే సల్ఫర్ ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. నలభైల్లో వచ్చే ఎముకలు బోలువారడాన్ని తగ్గిస్తాయి. దీనిలోని ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది.

**ఒత్తిడిని తగ్గిస్తుంది..** ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు దీర్ఘకాలిక అనారోగ్యాలను అదుపులో ఉంచుతాయి. సల్ఫర్ రక్తపోటునూ, చెడుకొవ్వులనూ తగ్గిస్తుంది. గుండెజబ్బులను రాన్వికుండాకాపాడుతుంది. ఇందులో ఉండే విటమిన్-సి ఇన్‌ఫెక్షన్లతో పోరాడి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.



**క్యాన్సర్ నియంత్రణ :** దీనిలోని సల్ఫర్, యాంటీ ఆక్సిడెంట్లూ క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా సాయపడతాయి. ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్లు అలర్జీలను దూరం చేసి, ఆర్థరైటిస్ దరిచేరకుండా కాపాడతాయి. □

## రచనలకు ఆహ్వానం

మార్చినెల అనగానే **'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'** అని మనకందరికీ తెలిసిందే. మహిళలు అన్నిరంగాల్లో శరవేగంగా ముందుకు దూసుకెళ్తున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, శాస్త్ర, సాంకేతిక, సైన్యం తదితర రంగాల్లో స్త్రీలు సాధిస్తున్న విజయాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై రచనలు రాసి మాకు పంపండి. సొంతంగా రాసిన రచనలుగా ఉండాలి, కాపీ కొట్టినవిగా ఉండకూడదు. ఆసక్తిగల వారు వెంటనే పంపగలరు.

**మా చిరునామా:** 'చెలి', వార్త, ఎడిటర్, 396, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్, తెలంగాణ.
ఈ మెయిల్ : cheli@vaartha.com





# మార్పులు, చేర్పులతో చివరిటెస్ట్‌కు భారత్




**ధర్మశాల:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టుసిరీస్‌ను ఇప్పటికే గెలుచుకున్న భారత్ ధర్మశాల వేదికగా జరిగే చివరి టి20 టెస్ట్‌మ్యాచ్‌కోసం జట్టులో మార్పులుచేసింది. నాలుగో టెస్టులో ఆడకుండా విశ్రాంతి తీసుకున్న పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. పూర్తి ఫిట్‌నెస్‌ను సాధించకపోవడంతో తొలిటెస్టు తర్వాత జట్టుకు దూరం అయిన కెఎల్‌రాహుల్ చివరి టెస్టుకు సైతం దూరం కానున్నాడు. ఈ విషయాలను బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలిమూడు టెస్టుల్లో 13.64 సగటుతో 17 వికెట్లు తీసిన బుమ్రా అద్భుత ప్రదర్శనచేసాడు. రాంచీ టెస్టులో బుమ్రాకు విశ్రాంతినిచ్చిన యాజమాన్యం బెంగాల్‌పేసర్ ఆకాశ్‌దీప్‌ను తుదిజట్టులోకి తీసుకుంది. తొడకండరాల గాయంతో బాధపడుతున్న రాహుల్ పూర్తిఫిట్‌నెస్ సాధించకపోవడంతో ధర్మశాల టెస్టునుంచి అధికారికంగా వైదొలిగాడు. నిపుణుల అభిప్రాయం తెలుసుకోవడంకోసం రాహుల్‌ను బిసిసిఐ లండన్‌పంపించింది. గతంలోకూడా ఇదే సమస్యతో బాధపడిన రాహుల్ గత ఏడాదే సర్జరీచేయించుకున్నాడు. సర్జరీ జరిగినప్పటికీ తొడభాగంలో ఇప్పటికీ కొంత స్టిఫ్‌నెస్ ఉందని తెలుస్తోంది. రాహుల్ జట్టులో కీలక ఆటగాడు కావడంతో ఆతడి విషయంలో రిస్క్ తీసుకోవద్దని బిసిసిఐ భావిస్తోంది. మార్చి2న ముంబయి తమిళనాడు జట్లమధ్య ప్రారంభం అయ్యే రంజీట్రోఫీ సెమీఫైనల్‌లో ఆడేందుకు వీలుగా వాషింగ్టన్ సుందర్‌ను భారతజట్టునుంచి విడుదలచేసారు. మ్యాచ్‌ముగిసిన తర్వాత సుందర్ తిరిగి భారత జట్టులోచేరతాడు.

రాహుల్‌స్థానంలో గతమూడు మ్యాచ్‌ల్లో రజత్ పటిదార్ ఆడాడు. తొలి ఇన్నింగ్స్ మినహా ఇతరత్రా తీవ్రనిరాశపరిచాడు. ఇక ఆతని స్థానంలో దేవదత్ పడిక్కల్, ఆకాశ్‌దీప్ స్థానంలో బుమ్రాలు బరిలోకి దిగుతున్నారు. ఈ రెండు మార్పులు మినహా జట్టులో ఇతర ఆటగాళ్లను యధాతథంగా ఆడించే అవకాశం కనిపిస్తోంది. కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, వైస్‌కెప్టెన్‌గా జస్‌ప్రీత్ బుమ్రా, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, రజత్ పటిదార్, సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్‌జురేల్, కెఎస్ భరత్, దేవ్‌దత్‌పడిక్కల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్ సిరాజ్, ముకేష్‌కుమార్, ఆకాశ్ దీప్‌లుంటారు.



## మహిళలకూ రెడ్‌బాల్ టోర్నీలు!

**న్యూఢిల్లీ:** దేశవాళీ క్రికెట్‌పై ఫోకస్‌పెంచిన బిసిసిఐ మరో కీలకనిర్ణయం ప్రకటించింది. మహిళలకు కూడా రెడ్‌బాల్ క్రికెట్ టోర్నీలునిర్వహించాలని భావిస్తోంది.యపూణె వేదికగా మార్చి 28 నుంచి ఏప్రిల్ 11వరకూ సీనియర్ మహిళల ఇంటర్‌జోనల్‌టోర్నమెంట్‌ప్రారంభం కానుంది. ఒక్కోమ్యాచ్ మూడు రోజులపాటు జరుగుతుంది. చివరిసారిగా 2018లో రెండురోజుల మ్యాచ్‌ను బిసిసిఐ నిర్వహిం చింది. టీమిండియా ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌జట్లతో ఏకైక టెస్టుమ్యాచ్ ఆడింది. అంతకుముందు 201లోనూ ఆదేశాల పర్యటనకు వెళ్లినపుడు సుదీర్ఘఫార్మాట్‌లో తలపడింది. రాబోయే కాలంలోనూ మరిన్న టెస్టులు నిర్వహించాలని బిసిసిఐ భావిస్తోంది. అందువల్లనే డొమిస్టిక్‌క్రికెట్‌లో ప్రాక్టీస్‌కోసం రెడ్‌బాల్ మ్యాచ్‌లు నిర్వహిస్తోంది. ప్రస్తుతం మహిళా క్రికెటర్లు డబ్ల్యుపిఎల్‌లో బిజీగా ఉన్నారు.చ మార్చి 17తో ఈటోర్నీ ముగుస్తుంది.మరో పది రోజులతర్వాత ఇంటర్‌జోనల్‌టోర్నమెంట్ ప్రారంభం అవుతుంది. ఈ టోర్నీకిమహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈస్ట్‌జోఎన్ వర్సెస్ నార్త్‌జోన్, వెస్ట్‌జోన్ వెర్సెస్ సెంట్రల్‌జోన్‌లమధ్య లీగ్ స్టేజ్‌లో మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం 14 రోజులపాటు నిర్వహించే ఈ టోర్నీలో నార్త్‌జోన్, సౌత్‌జోన్‌లు నేరుగా సెమీస్‌లోనే ఆడతాయి. లీగ్‌స్టేజ్‌లో గెలిచిన రెండు జట్లతో అవి సెమీఫైనల్‌లో తలపడతాయి. సెమీస్ మ్యాచ్‌లు ఏప్రిల్3న జరుగుతాయి. ఏప్రిల్ 9న ఫైనల్ జరుగుతుంది.

### కోహ్లి, గవాస్కర్ రికార్డులపై

## కన్నేసిన జైస్వాల్



**ధర్మశాల:** భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య మార్చి ఏడునుంచి జరిగే ఐదు టెస్టులో యశస్విజైస్వాల్ కొత్తరికార్డులపై కన్నేశాడు. భారత్ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులుచేసిన ఆటగాడు యశస్విజైస్వాలే. నాలుగు టెస్టుల్లో 655 పరుగులుచేసాడు. అందులో రెండు డబుల్‌సెంచరీలున్నాయి. ధర్మశాల టెస్టులో మరో 45 పరుగులుచేస్తే ఆతడు అరుదైన రికార్డుసాధిస్తాడు. భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య టెస్టుసిరీస్‌లో 700 పరుగులుచేసిన తొలి బ్యాటర్‌గా నిలవనున్నాడు. ఒక టెస్టుసిరీస్‌లో అత్యధిక పరుగులుచేసిన భారత బ్యాటర్ల జాబితాలో జైస్వాల్ ఐదోస్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తొలిస్థానంలో ఉన్నాడు. 1970 వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో 774 పరుగులుచేసాడు. మళ్లీ 1978లో అదేజట్టుపై గవాస్కర్ 732 పరుగులుచేసాడు. టీమిండియా స్టార్‌బ్యాటర్ కోహ్లీకూడా 2014లో ఇంగ్లండ్‌పై 692 పరుగులుచేసాడు. 2016లో ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌లో 655 పరుగులుచేసాడు. ఇంగ్లండ్‌తో నాలుగు టెస్టుల్లో 655 పరుగులుచేసిన జైస్వాల్ మరో 119 పరుగులుచేస్తే సునీల్ గవాస్కర్ రికార్డునుబ్రేక్‌చేయనున్నాడు. ఇప్పటివరకూ ఎనిమిది టెస్టు మ్యాచ్‌లు ఆడిన జైస్వాల్ 971 పరుగులుచేసాడు. ఐదో టెస్టులో మరో 29 పరుగులుచేస్తే టెస్టుల్లో వెయ్యిపరుగులుపూర్తి చేసిన భారత బ్యాటర్‌గా రికార్డుసాధిస్తాడు. ఈరికార్డుప్రస్తుతం ఛతేశ్వర్‌పుజారా 11 టెస్టుల్లో సాధించాడు. ప్రపంచ వ్యాప్తంగా ఈ జాబితాలో డాన్‌బ్రాడ్‌మన్ తొలిస్థానంలో ఉన్నాడు. ఆతడు ఏడు టెస్టుల్లోనే వెయ్యిపరుగులుపూర్తి చేసాడు. బ్రాడ్‌మన్ తర్వాత హెర్బర్ట్ సట్‌క్లిఫే, ఎవర్టన్ వీక్స్, జార్జి హెడ్లీలు తొమ్మిది టెస్టుల్లో ఈఫీట్‌సాధించారు.

### ఎయిర్‌పోర్టు సెక్యూరిటీతో

## గిల్ ముచ్చట్లు!



**రాంచి:** జార్ఖండ్‌లోని రాంచి మైదానంలో ఓపిగ్గా బ్యాటింగ్‌చేసి భారత్‌కు విజయం తెచ్చిన శుభ్‌మన్‌గిల్‌పై ఫ్యాన్స్ ప్రశంసలు గుప్పిస్తున్నారు. ఆటతోనే కాకుండామైదానం బయట కూడా గిల్ తన ప్రవర్తనతో అందరినీ ఆకర్షిస్తున్నాడు. రాంచీ టెస్టుముగిసాక భారత క్రికెటర్లు అక్కడినుంచి బిర్సాముండా ఎయిర్ పోర్టుకు వచ్చారు. ఈ క్రమంలో శుభ్‌మన్‌గిల్ ఎయిర్‌పోర్టులోని ఒక సెక్యూరిటీ గార్డు గుర్తించి పలకరించాడు. గిల్ ఆయనతో చాలాసేపు ఆప్యాయంగా మాట్లాడాడు. స్టార్‌క్రికెటర్ ఒక సెక్యూరిటీ గార్డ్‌తో ఇంతచనువుగా మాట్లాడడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఆసెక్యూరిటీ గార్డుపేరు ఫ్రాన్సిస్ జేవియర్ మింజ్. జార్ఖండ్‌లోని గిరిజన తెగ యువ క్రికెటర్ రాబిన్ మింజ్ తండ్రే ఈ జేవియర్‌మింజ్. ఐపిఎల్ 2024కు ముందు జరిగిన మినీ వేలంలో మింజ్‌కొనుగోలుకు ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి. 20 లక్షల కనీసధరతో వేలంకు వచ్చిన భారత ధరతో చివరకు 3.6 కోట్లు వెచ్చించి గుజరాత్ టైటాన్ సొంతంచేసుకుంది. తండ్రి జేవియర్‌మింజ్ గతంలో ఆర్మీలో పనిచేసాడు. బిర్సాముండా ఎయిర్‌పోర్టులో సెక్యూరిటీ విభాగంలోపనిచేస్తున్నారు. తమ జట్టులోని ఆటగాడి తండ్రిని గుర్తించిన గిల్‌ఫ్రాన్సిస్ జేవియర్‌మింజ్‌ను పలకరించాడు.

## సెంట్రల్ కాంట్రాక్టు లిస్టులో చాహల్ ఏడీ?

### మాజీ ఓపెనర్ ఆకాశ్‌చోప్రా ఆశ్చర్యం

**ముంబయి:** బిసిసిఐ తాజాగా 2024-25 యేడాదికి గాను వార్షిక ఆటగాళ్లకాంట్రాక్టులను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈలిస్టులో స్టార్ లెగ్‌స్పిన్నర్ యుజువేంద్రచాహల్ పేరు లేదు. ఈక్రమంలోనే మాజీ ఓపెనర్ ఆకాష్‌చోప్రా ఆసక్తికరంగా మాట్లాడాడు. సెంట్రల్ కాంట్రాక్టు నుంచి చాహల్‌ను తప్పించడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నాడు. సెంట్రల్ కాంట్రాక్టు జాబితాలో యూజీ చాహల్‌పేరులేకపోవడంచూసి ఆశ్చర్యపోయా. ఛతేశ్వర్‌పుజారా, అజింక్యా, రహానే, శిఖర్‌ధావన్, దీపక్ హుడాలను తప్పించడంలో ఒక అర్థంఉంది. కానీ చాహల్ కు కాంట్రాక్టు దక్కకపోవడం దురదృష్టకరం అన్నాడు.

## తొలిరికార్డు సాధించిన ఐర్లాండ్!



**దుబాయి:** ఐర్లాండ్‌క్రికెట్‌జట్టు కొత్తచరిత్ర లిఖించింది. రెండ్‌బాల్ క్రికెట్‌లో తమ తొలివిజయం నమోదుచేసింది. దుబాయ్‌వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్టులో ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. దీనితో తమ ఆరేళ్ల నిరీక్షణకు తెరదించింది. 2018లో టెస్టుహోదా పొందిన ఐర్లాండ్ అప్పటినుంచి తొలి గెలుపు కోసం ఆరేళ్లుగా ఎదురుచూస్తోంది. ఇక ఈ మ్యాచ్‌లో 111 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఐర్లాండ్ బ్యాటర్లలో కెప్టెన్ ఆండి బల్బిర్నీ 58 పరుగులతో నాటౌట్‌గా నిలిచి తమ జట్టుకు చారిత్రక విజయాన్ని అందించాడు. ఆతడితోపాటు లారెన్ టక్కర్27 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆఫ్ఘన్ బౌలర్లలో నవీద్‌జద్రాన్ రెండు వికెట్లు మసూద్ రెహ్మాన్ తలా వికెట్‌సాధించారు. కాగా ఈమ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ ఐర్లాండ్ బౌలర్ల ధాటికి 155 పరుగులకే కుప్పకూలింది. తర్వాత ఐర్లాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో ఐర్లాండ్‌కు 108 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో 218 పరుగులకే ఆలౌట్ అయిన ఆఫ్ఘనిస్థాన్ ఐర్లాండ్‌ముందు 111 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఇక ఈ మ్యాచ్‌లో ఎనిమిది వికెట్లతో సత్తాచాటిన ఐరిష్ పేసర్ మార్క్ అడైర్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు వరించింది.


# ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీలు

**ముంబై, మార్చి 1:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాలు నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి పాజిటివ్ సంకేతాలు, దేశీయంగా ఆర్థిక వ్యవస్థలో సానుకూల వాతావరణం సూచీల పరుగుకు కారణమయ్యాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ రెండు సూచీలు సరికొత్త జీవన కాల గరిష్టాలకు చేరాయి. చివరికి సెన్సెక్స్ 1245 పాయింట్లు పెరిగి 73,745.35 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 355.95 పాయింట్లు పెరిగి 22,338.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.90గా ఉంది. సెన్సెక్స్‌లో టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎల్‌అండ్‌టి, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 83.03 వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు ధర 2055.60 వద్ద ట్రేడవుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ అంచనాలకుమించి రాణించింది. వ్యవసాయరంగం నెమ్మదించినా, తయారీ రంగంలో రెండంకెలవృద్ధి నమోదవడం, గనుల తవ్వకం, నిర్మాణరంగాలు మెరుగైన పనితీరును ప్రదర్శించడంతో మూడో త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి 8.4శాతం వృద్ధి చెందింది. మరోవైపు 2023-24 మొత్తం మీద వృద్ధి రేటు 7.3శాతంగా నమోదు కావొచ్చని ఎన్ఎస్ఒ అంచనా వేసింది. ఈగణాంకాలు సూచీల్లో ఉత్సాహం నింపాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలూ దేశీయ సూచీలకు అండగా నిలుస్తున్నాయి. త్వరలో అమెరికాలోవడ్డీరేట్ల కోతపై ఫెడరల్ రిజర్వ్ స్పష్టత నిచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. అలాగే ద్రవ్యోల్బణం సైతం దిగొచ్చే సూచనలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రముఖ స్టాక్ ఎక్ఛేంజీలైన బిఎస్ఇ, ఎన్ఎస్ఇ శనివారం ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహించనున్నాయి. ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్స్ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ జరగనుంది. ప్రైమరీ సైట్‌లో ఏదైనా అవరోధం లేదా వైఫల్యం ఎదురైనప్పుడు సన్నద్ధతను తెలుసుకోవడానికిగానూ ఈ సెషన్ నిర్వహించనున్నట్లు రెండు స్టాక్ ఎక్ఛేంజీలు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నాయి. ఉదయం 9.15 గంటలనుంచి 10గంటల వరకు ప్రైమరీ సైట్‌లో, 11.30 గంటల నుంచి 12.30 గంటల మధ్య డిజాస్టర్ రికవరీ సైట్‌లో ఇంట్రాడే ట్రేడింగ్ నిర్వహించనున్నారు. స్పెషల్ సెషన్‌లో అన్ని సెక్యూరిటీ, డెరివేటివ్ ప్రొడక్ట్‌లు అందుబాటులో ఉంటాయని ఎక్ఛేంజీలు తెలిపాయి.



## 10 భారత్ కంపెనీలకు గూగుల్ వార్నింగ్

**న్యూఢిల్లీ, మార్చి 1:** సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్, భారత్‌లోని యాప్ డెవలపర్ల మధ్య కొంతకాలంగా ప్లే స్టోర్ ఛార్జీల వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలోనే గూగుల్ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. కొన్ని కంపెనీలు సర్వీసు ఛార్జీలు చెల్లించకుండా తమ బిల్లింగ్ నిబంధనలను పదే పదే ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. అలాంటి వాటిపై విధానపరమైన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే తమ ప్లేస్టోర్ నుంచి వాటిని తొలగిస్తామని హెచ్చరించింది. ఈ మేరకు తమ బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. 'భారత్‌లో 2 లక్షలకుపైగా డెవలపర్లు మా 'గూగుల్ ప్లే'ను వినియోగిస్తున్నారు. వీరంతా మా పాలసీలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు. 10 కంపెనీలు మాత్రం కొంతకాలంగా గూగుల్ ప్లేలో మేం అందిస్తున్న సర్వీసులకు ఛార్జీలు చెల్లించడం లేదు. ఇందులో ప్రముఖ స్టార్టప్‌లు కూడా ఉన్నాయి. కోర్టు నుంచి మధ్యంతర రక్షణ పొందుతూ ఈ కంపెనీలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయి' అని గూగుల్ ఆరోపించింది. 'స్థానిక చట్టాలను మేం గౌరవిస్తాం. గూగుల్ ప్లేలో మేం అందించే సేవలకు ఛార్జీలు వసూలు చేయడం మా హక్కు. దాన్ని ఇన్నేళ్లలో ఏ కోర్టూ, రెగ్యులేటర్ తిరస్కరించలేదు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఇందులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. ఈ 10 కంపెనీలు మాత్రం సర్వీసు ఛార్జీలను చెల్లించడం లేదు. మిగతా ప్లే స్టోర్లకు మాత్రం యథావిధిగా ఛార్జీలు కడుతున్నాయి. మా పాలసీ నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై చర్యలు తీసుకుంటాం. అవసరమైతే వాటి యాప్‌లను స్టోర్ నుంచి తొలగిస్తాం' అని గూగుల్ హెచ్చరించింది. దేశంలో గూగుల్‌కు పోటీగా 'ఇండస్ యాప్‌స్టోర్'ను ఇటీవల ప్రారంభించిన విషయం విదితమే. వాల్‌మార్ట్‌కు చెందిన డిజిటల్ పేమెంట్ సంస్థ ఫోన్‌పే దీన్ని రూపొందించింది.




## ఖనిజవనరుల రెండోవిడత వేలంతో రూ.30లక్షల కోట్ల రాబడి

**న్యూఢిల్లీ, మార్చి 1:** ప్రభుత్వం రెండో విడత ఖనిజవనరుల వేలం ప్రకటించింది. ఈసారి వేలం ద్వారా 30 లక్షలకోట్లు రాగలవని మంత్రి ప్రహ్లాద్ జోషీ పేర్కొంటున్నారు. మొత్తం 18 బ్లాకులు ఈ వేలంలోకి వస్తున్నాయి. వాటిలో గ్రాఫైట్, టంగ్‌స్టెన్, కోబాల్ట్, నికెల్ వంటి ఇతర విలువైన ఖనిజాల గనులు కూడా ఉన్నాయి. మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లో ఈ గనులు విస్తరించి ఉన్నాయి. గనులు, ఖనిజవనరుల అభివృద్ధి క్రమబద్ధీకరణ చట్టం 1957కి ప్రభుత్వం సవరణలు ఆమోదించింది. దీనివల్ల మొత్తం 12 కీలకమైన ఖనిజ వనరులు కూడా ఈసారి వేలంలోకి వస్తున్నాయి. కాడ్మియం, కోబాల్ట్, గాల్లియం, బెరిల్లియమ్, టైటానియమ్, టంగ్‌స్టెన్, వనడియం వంటి మొత్తం 24 కీలక ఖనిజ వనరుల గనులు వేలం పరిధిలోకి వచ్చి చేరాయి. ఇపుడు వీటి వేలం ద్వారా ప్రభుత్వానికి 30లక్షల కోట్లు నిధులు రాగలవని కూడా కేంద్రం భావిస్తోంది. వీటికి 2022, 2023 సంవత్సరాల్లోనే ధరలను నిర్ణయించారు. ఈ గనులు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్,కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర,రాజస్థాన్, తమిళనాడురాష్ట్రాల్లో ఉన్నాయి.



# వాణిజ్యం

## వన్ 97తో పేటిఎం ఒప్పందం రద్దు

**న్యూఢిల్లీ, మార్చి 1:** సమస్యాత్మకమైన ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్ మాతృ సంస్థ అయిన వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ అధికారిక రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ తన అనుబంధ సంస్థ అయిన పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ (పిపిబిఎల్)తో వివిధ ఇంటర్-కంపెనీ ఒప్పందాలను నిలిపివేసింది. వన్ 97 కమ్యూనికేషన్ లిమిటెడ్ బోర్డు మార్చి 1న ఒప్పందాల రద్దును ఆమోదించింది. పేటిఎం ఇతర బ్యాంకులతో కొత్త భాగస్వామ్యాలను ఏర్పరచుకుంటుందని బోర్డు పేర్కొంది. స్టాక్ ఎక్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో ఈ విషయాన్ని పేర్కొంది. 'మార్చి 1, 2024న కంపెనీ డైరెక్టర్ల బోర్డు, సర్క్యులేషన్ ద్వారా, దాని అనుబంధ సంస్థ పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్‌తో వివిధ ఇంటర్- కంపెనీ ఒప్పందాలను నిలిపివేయడాన్ని ఆమోదించింది' అని వన్ 97కమ్యూనికేషన్ వివరించింది. డిపెండెన్సీలను తగ్గించడానికి పేటిఎం, పిపిబిఎల్ వివిధ ఇంటర్-కంపెనీ ఒప్పందాలను ముగించాలని నిర్ణయించుకున్నాయి. పేటిఎం యాప్, పేటిఎం క్యూఆర్, పేటిఎం సౌండ్‌బాక్స్, పేటిఎం కార్డ్ మెషీన్‌లతో సహా వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్, దాని సేవలు నిరంతరాయంగా పని చేస్తూనే ఉంటాయని పేటిఎం స్పష్టం చేసింది. పేటిఎం తన కస్టమర్ల కోసం మార్కెట్ లీడింగ్ ఇన్నోవేషన్, టెక్నాలజీ-ఎనేబుల్డ్ సొల్యూషన్స్, అత్యున్నత ప్రమాణాలను నిలబెట్టడానికి కట్టుబడి ఉందని పేర్కొంది. అంతకుముందు ఫిబ్రవరి 26న వన్ 97 కమ్యూనికేషన్ లిమిటెడ్ తన అసోసియేట్ బ్యాంకు, పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్, దాని డైరెక్టర్ల బోర్డును పునర్నిర్మించినట్లు ప్రకటించింది. కొత్త నియామకాల్లో మాజీ సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీనివాసన్ శ్రీధర్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దేబేంద్రనాథ్ సారంగి, బ్యాంకు ఆఫ్ బరోడా మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశోక్ కుమార్ గార్గ్, రిటైర్డ్ ఉన్నారు. శుక్రవారం పేటిఎం స్టాక్ 4 శాతం పెరిగింది.





## ఐదురెట్లు బిడ్లు దాఖలైన ముక్కా ఐపిఒ!

**ముంబై, మార్చి1:** ముక్కా ప్రొటీన్స్ ఐపిఒ ఐదురెట్లు కొనుగోళ్లు నమోదుచేసింది. ముందురోజు ప్రారంభించిన ఈ షేర్లు మొత్తం 2.47 రెట్లు అధికంగా ఒక్కరోజులోనే అమ్ముడుపోయాయి. మంగలూరు కేంద్రంగా ఉన్న ముక్కా ప్రొటీన్స్ ఒక్కొక్క షేరు 26 నుంచి 28 వరకూ షేర్లధరలను నమోదుచేసింది. కనీసం 535 షేర్లు ఆ తర్వాత గుణికాల్లో కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఐపిఒ ద్వారా 224 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కొత్తగా ఎనిమిదికోట్ల ఈక్విటీషేర్లను కూడా విడుదల చేసింది. మార్కెట్ల నుంచి లభిస్తున్న గణాంకాలను అనుసరించి ఇన్వెస్టర్లు 28,89,95,765 షేర్లకు బిడ్లు దాఖలుచేసారు. అంటే 5.16 రెట్లు అధికంగా కోట్‌చేసారు. వాస్తవానికి ఐపిఒకు 5,60,00,435 ఈక్విటీ వాటాలను మాత్రమే స్థిరీకరించింది. మూడురోజుల బిడ్డింగ్ ప్రకారంచూస్తే సోమవారం అంటే మార్చి 4వ తేదీతో ఈ బిడ్డింగ్ ముగుస్తుంది. ఈ నిధులతో కంపెనీ విస్తరణ ప్రణాళికలు అమలు చేస్తుంది. కంపెనీకి దేశవ్యాప్తంగా 25 నుంచి 30శాతం మార్కెట్ వాటా ఉంది. అంతేకాకుండా కోస్తాలో మూడొంతుల భూములున్నాయి. కంపెనీ మార్కెట్ విలువలు 840 కోట్లుగా ఉన్నట్లు తేలింది. అందువల్ల ఐపిఒలో షేర్లు కొనుగోలు చేసుకోవచ్చని రేటింగ్ సంస్థలు అంచనా వేసాయి. ముక్కా ప్రొటీన్స్ 67.2 కోట్ల నిధులు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి సేకరించింది. 2.39 కోట్ల వాటాలను 28 రూపాయలు చొప్పున కేటాయించింది. సంస్థాగతం కాని ఇన్వెస్టర్లు 15శాతం బిడ్లు దాఖలు చేస్తే మిగిలిన 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయించింది.




## ఐపిఒకు గోపాల్ స్నాక్స్..

**ముంబై, మార్చి 1:** గోపాల్ స్నాక్స్ లిమిటెడ్ ఐపిఒ మార్చి 6నుంచి 11 మధ్య జరగనుంది. షేరు ధరల శ్రేణిని రూ.381-401గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ.650 కోట్లు సమీకరించనున్నారు. ఈ పబ్లిక్ ఇష్యూలో ఎలాంటి కొత్త షేర్లను జారీచేయడం లేదు. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ప్రాతిపదికన జరగనుంది. దీంతో ఈ ఐపిఒలో సమకూరిన నిధులు కంపెనీకి చెందబోవు. 1999లో రాజ్‌కోట్ కేంద్రంగా గోపాల్ స్నాక్స్‌ను స్థాపించారు. భారత్ సహా అంతర్జాతీయంగా నమ్‌కీన్, వెస్టర్న్ స్నాక్స్ వంటి ఉత్పత్తులను తయారుచేస్తోంది. 2023 సెప్టెంబర్ నాటికి 10 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడు డిపోలు, 617పంపిణీ కేంద్రాలున్నాయి. గుజరాత్‌లోని రాజ్‌కోట్, మోడాసాలో, మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో తయారీ కేంద్రాలున్నాయి. అను బంధంగా మరో మూడు కేంద్రాలు పని చేస్తున్నాయి. 2021 ఆర్థికసంవత్సరంలో రూ.1,128.86కోట్లుగా ఉన్న కంపెనీ కార్యకలాపాల ఆదాయం 2023 నాటికి రూ.1,394.65 కోట్లకు చేరింది. లాభం రూ.21.12 కోట్ల నుంచి రూ.112.37 కోట్లకు పెరిగింది. ఐపిఒలో అందుబాటులో ఉన్న మొత్తం షేర్లలో దాదాపు సగం అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులకు, 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు కేటాయించారు. కనీసం రూ.14,837 తో 37 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా యాక్సిస్ కేపిటల్, జెంఎ ఫైనాన్షియల్ వ్యవహరిస్తున్నాయి. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో షేర్లు లిస్ట్ కానున్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.